RNI : APTEL 2013/54721
https://prajapratibha.com
# ప్రజా ప్రతిభ
ప్రతి అక్షరం ప్రజా పక్షం
తెలుగు దినపత్రిక
సంపుటి 13 | సంచిక 218 | prajapratibha.2013@gmail.com | ఎడిటర్ : దానూరి శ్రీనివాస్ | 9441500341 | వెల రూ. 5.00 | పేజీలు 16
ఆంధ్రప్రదేశ్ Published from Telangana & Andhra Pradesh బుధవారం 15, ఏప్రిల్ 2026

## అంబేడ్కర్‌కు మోడీ నివాళులు

దేశ నిర్మాణంలో అంబేడ్కర్ కృషి అపూర్వమని వెల్లడి

2 లో..



## బీహార్ సీఎంగా సమ్రాట్ చౌదరి

- నేడు ప్రమాణ స్వీకారం



**పాట్నా, ఏప్రిల్ 14 (ప్రజా ప్రతిభ):** బీహార్ కొత్త ముఖ్యమంత్రిగా సమ్రాట్ చౌధరీ ఎంపికయ్యారు. దాదాపు రెండు దశాబ్దాలు పాటు బిహార్ ముఖ్యమంత్రి పీఠంపై కూర్చున్న నితీష్ కుమార్ మంగళవారం రాజీనామా చేశారు. దీంతో బిహార్‌లో అత్యున్నత పదవిని అధిరోహించనున్న

మిగతా 2లో..

## వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో మహిళా రిజర్వేషన్లు

- చట్టసభల్లో వారి ఉనికి ? చాటేందుకు అవకాశం
- దేశ మహిళలకు లేఖలో ప్రధాని మోడీ వెల్లడి



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 14 (ప్రజా ప్రతిభ):** రానున్న సార్వత్రిక ఎన్నికల నాటికి మహిళల రిజర్వేషన్లు అమలవుతాయని, దీంతో మన రాజ్యాంగం మరింత బలోపేతం అవుతుందని ప్రధాని నరేంద్ర మోదీ వెల్లడించారు. ఈ మేరకు ఆయన

మిగతా 2లో..

# క్వాంటమ్ టెక్నాలజీ కేంద్రంగా అమరావతి




### తొలి క్వాంటం రిఫరెన్స్ ఫెసిలిటీ సెంటర్‌కు శ్రీకారం

### భవిష్యత్‌లో కీలక శక్తిగా మారనుందన్న చంద్రబాబు

**అమరావతి, ఏప్రిల్ 14 (ప్రజా ప్రతిభ):** రేపటి ప్రపంచాన్ని శాసించే టెక్నాలజీకి కేంద్రంగా అమరావతి సాంకేతిక రంగం సంబంధించి మరో చారిత్రాత్మక ఘట్టం నమోదైంది. ప్రపంచ క్వాంటం దినోత్సవాన్ని పురస్కరించుకుని భారతదేశంలో మొట్టమొదటి క్వాంటం రిఫరెన్స్ ఫెసిలిటీని సీఎం చంద్రబాబు నాయుడు ప్రారంభించారు. దేశంలోనే తొలి క్వాంటం ఫెసిలిటీ సెంటర్‌ను సిఎం చంద్రబాబు ఆవిష్కరించారు. మంగళవారం అమరావతిలోని ఎస్ఆర్ఎం వర్సిటీ, గన్నవరం మేధాటవర్స్‌లో ఏర్పాటు చేసిన క్వాంటం టెస్ట్‌బెడ్స్‌ను ఎస్ఆర్ఎం వర్సిటీ నుంచి ముఖ్యమంత్రి ప్రారంభించారు. 1ఎస్, 1క్యూ క్వాంటం టెస్ట్‌బెడ్స్‌ను సీఎం జాతికి అంకితం

మిగతా 2లో..




## ఏపీ ఇంటర్ ఫలితాలు నేడు విడుదల

- వాట్సాప్‌లోనూ చెక్ చేసుకోవచ్చన్న మంత్రి నారా లోకేశ్
- ఏపీ ఇంటర్మీడియట్ ఫలితాలు నేడు విడుదల
- ఉదయం 10:31 గంటలకు ఫలితాలను ప్రకటించనున్న మంత్రి లోకేశ్
- అధికారిక వెబ్‌సైట్‌తో పాటు వాట్సాప్‌లోనూ ఫలితాలు
- మన మిత్రః వాట్సాప్ నంబర్‌కు 'Hi' పంపి ఫలితాలు పొందవచ్చు
- ఈ మేరకు సోషల్ మీడియాలో ప్రకటన చేసిన మంత్రి లోకేశ్

**అమరావతి, ఏప్రిల్ 14 (ప్రజా ప్రతిభ):** ఆంధ్రప్రదేశ్‌లో ఇంటర్మీడియట్ విద్యార్థుల నిరీక్షణకు తెరపడనుంది. ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సర పరీక్షల ఫలితాలు నేడు (ఏప్రిల్ 15) విడుదల కానున్నాయి. ఉదయం 10:31 గంటలకు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ఈ ఫలితాలను అధికారికంగా విడుదల చేయను న్నారు. ఈ విషయాన్ని మంత్రి స్వయంగా సోషల్ మీడియా వేదికగా వెల్లడించారు. ఫలితాలను సులభంగా, వేగంగా తెలుసుకునేందుకు ప్రభుత్వం

మిగతా 2లో..

## గురుకులాల్లో మరణ మృదంగం మోగుతోంది

- అతిపెద్ద అంబేడ్కర్ విగ్రహం ఘనత కెసిఆర్‌దే
- అంబేడ్కర్ జయంతి వేడుకల్లో బిఆర్ఎస్ నేత కెటిఆర్



**హైదరాబాద్,ఏప్రిల్ 14 (ప్రజా ప్రతిభ):** బీఆర్ఎస్ కార్యాలయంలో అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాట్లాడుతూ.. పోరాడితే పోయేదే లేదన్న శ్రీశ్రీ చెప్పిన మాట నిజం అయిందని.. ప్రపంచంలోనే అతిపెద్ద అంబేద్కర్ విగ్రహాన్ని కేసీఆర్ ఏర్పాటు చేశారని తెలిపారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం 125 అడుగుల అంబేద్కర్ విగ్రహానికి సంకెళ్లు వేసి బందీ చేసిందని ఆరోపించారు. ఈసారి బందీ చేస్తే సంకెళ్లు బద్దలు కొడతామని పిలుపు ఇచ్చిన వెంటనే విగ్రహాన్ని ఓపెన్ చేశారని వ్యాఖ్యానించారు. అంబేద్కర్ తత్వం 'బోధించు, సకరించు, పోరాడు'తోనే కేసీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారని కేటీఆర్ పేర్కొన్నారు. గురుకులాలను రేవంత్ రెడ్డి ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు. గురుకులాల్లో మరణ మృదంగం మోగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ అంబేడ్కర్‌ను రాజకీయ

మిగతా 2లో..




## ఏపీ పోలీసులకు తీపికబురు..

**ఇకపై పుట్టినరోజు, పెళ్లిరోజున ప్రత్యేక సెలవు**

- అన్ని ర్యాంకుల సిబ్బందికి ఈ సెలవులు వర్తింపజేయాలని డీజీపీ ఆదేశం
- పదవీ విరమణ చేసిన ఉద్యోగుల పెన్షన్ ప్రతిపాదనల ప్రక్రియలో మార్పులు
- మే 1 నుంచి పెన్షన్ దరఖాస్తులు ఆన్‌లైన్‌లోనే సమర్పించాలని ఉత్తర్వులు

**ఏపీ స్టేట్ బ్యూరో, ఏప్రిల్ 14 (ప్రజా ప్రతిభ):** విధి నిర్వహణలో నిరంతరం తలమునకలై ఉండే ఏపీ పోలీసులకు రాష్ట్ర ప్రభుత్వం ఒక తీపికబురు అందించింది. పండగలు, పబ్బాలకు దూరంగా,

మిగతా 2లో..

## ఆ సోషల్ మీడియా ట్రోలింగ్ అంతా ఒక ఆర్గనైజ్డ్ క్రైమ్: మార్గాని భరత్

- రెడ్ బుక్ పేరుతో లోకేశ్ అల్లకల్లోలం సృష్టిస్తున్నారన్న భరత్
- అమరావతి కోసం రూ. 2 లక్షల కోట్లు అప్పులు చేయడం అసాధ్యమని వ్యాఖ్య
- జగన్ కుటుంబ సభ్యులపై సోషల్ మీడియాలో ట్రోల్స్ చేయిస్తున్నారని మండిపాటు




**ఏపీ స్టేట్ బ్యూరో, ఏప్రిల్ 14 (ప్రజా ప్రతిభ):** ఏపీలో కూటమి ప్రభుత్వంపై వైసీపీ నేత, మాజీ ఎంపీ మార్గాని భరత్ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. జయంతికి, వర్ధంతికి తేడా తెలియని నారా లోకేశ్... 'రెడ్ బుక్' పేరుతో రాష్ట్రంలో అల్లకల్లోలం సృష్టిస్తున్నారని మండిపడ్డారు. జగన్ కుటుంబ సభ్యులపై సోషల్ మీడియాలో ఉన్మాదం అనదగ్గ రీతిలో ట్రోలింగ్ జరుగుతోందని అన్నారు. ఫేక్ ఛానల్స్‌తో జగన్ కుటుంబాన్ని టార్గెట్ చేశారని మండిపడ్డారు. సోషల్ మీడియాలో 'ఆర్గనైజ్డ్ క్రైమ్' జరుగుతోందంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. నారా లోకేశ్ కు ఒకటే చెబుతున్నా... అధికారం ఎప్పుడూ శాశ్వతం కాదు... చట్టం ఎవరికీ చుట్టం కాదు... భవిష్యత్తులో ఆ చట్టం మీ మెడకే చుట్టుకుంటుంది అని హెచ్చరించారు.

అమరావతి నిర్మాణం కోసం రూ. 2 లక్షల కోట్లు అప్పులు చేయడం అసాధ్యమని, అందుకే వైఎస్ జగన్ 'మావిగన్' ప్రతిపాదన తెచ్చారని భరత్ స్పష్టం చేశారు. నీళ్లు ఎత్తిపోసే రాజధాని ప్రపంచంలో అమరావతి ఒక్కటేనని ఎద్దేవా చేశారు. జనం లేని అమరావతి కంటే, అన్ని వసతులు ఉన్న మావిగన్‌లో రాజధాని నిర్మించడమే ఉత్తమమని ప్రజల్లో చర్చ జరుగుతోందని పేర్కొన్నారు. అమరావతిలో రాజధాని కడితే అది నయా రాయపూర్, గాంధీనగర్ లాగా మారుతుందని, సాయంత్రం అయితే

మిగతా 2లో..

# 'యాక్సెస్' పేరిట లూటీ.. రాయల్టీ ఎగవేత భారీ స్కాం!

- పెద్ద ఎత్తున 'రాయల్టీ' ఎగవేత..
- ప్రభుత్వ 'ఖజానా'కు పంగనామం
- నిబంధనలకు విరుద్ధంగా 'అసైన్డ్' భూముల్లో"క్రషర్"ఏర్పాటు.
- ఆ 'క్రషర్' అనుమతులపై అనుమానాలేన్నో..
- పట్టించుకోని 'రెవెన్యూ' అధికారులు..
- 'మౌనం' వహిస్తున్న పీసీబీ, మైనింగ్ శాఖ అధికారులు..
- 'క్రషర్ల'లో స్థానిక టిప్పర్ లారీల కు ప్రథమ ప్రాధాన్యతనివ్వాలి
- 'లక్డారం' గ్రామస్తులు డిమాండ్.

మడపతి రాజశేఖర్ "ప్రజా ప్రతిభ" దినపత్రిక పటాన్చెరు రిపోర్టర్





**పటాన్చెరు ప్రతినిధి, ఏప్రిల్ 14 (ప్రజా ప్రతిభ):** మైనింగ్ వ్యాపారులు రాయల్టీ సక్రమంగా చెల్లించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తుంటే కొందరు మైనింగ్ వ్యాపారులు కొందరు అవినీతి జలగలకు ముడుపుల మూటలు ముట్ట చెప్పుతూ యదేచ్ఛగా రాయల్టీ చెల్లించకుండా మైనింగ్ వ్యాపారం నిర్వహిస్తూ పెద్ద ఎత్తున ప్రభుత్వ ఖజానాకు పంగనామం పెడుతుంటే నిరోధించాల్సిన సంబంధిత శాఖ అధికారులు మౌనం వహించడం వెనక మర్మమేమిటి..? అన్న ప్రశ్న ఉత్పన్నమౌతుంది.

సంగారెడ్డి జిల్లా ఇస్నాపూర్ మున్సిపాలిటీ పరిధి లక్డారం వార్డులో గల క్రషర్ల యజమాన్యాలు గత కొంతకాలంగా నిబంధనల ప్రకారమే రాయల్టీ చెల్లిస్తూ అధికలోడు తరలించకుండా వ్యాపారం నిర్వహిస్తున్నారు.

కాగా రుద్రారం వార్డు పరిధిలో నిర్వహిస్తున్న ఓ క్రషర్ యాజమాన్యం నిబంధనలకు విరుద్ధంగా క్వారీ, క్రషర్ నిర్వహిస్తున్నారన్న సమాచారంతో మైనింగ్ అధికారులు గత కొంత కాలం క్రితం పెనాల్టీలు విధించగా సదరు మైనింగ్ సంస్థ ఆ పెనాల్టీలను ఈమధ్యే కట్టేసి మళ్లీ మైనింగ్ వ్యాపారం ప్రారంభమైన ఆ క్రషర్ యాజమాన్యం గత కొన్ని రోజులుగా మళ్లీ రాయల్టీ చెల్లించకుండానే రోజు రాత్రి, పగలు వందల ట్రిప్పుల కంకర, డస్ట్ దర్జాగా అధికలోడుతో టిప్పర్ లారీలు నడుపుతున్నారు.

కాగా లక్డారం వార్డు మోటర్ ట్రాన్స్పోర్ట్ వాహన యజమానులు కొందరు ఈ మధ్య సదరు క్రషర్ కు చెందిన టిప్పర్ లారీలను ఆపి వే బిల్లులను పరిశీలిస్తే అసలు బాగోతం బహిర్గతం అయ్యింది. అయితే సదరు మైనింగ్ సంస్థ తమ టిప్పర్ లారీలను లక్డారం వార్డు పరిధికి చెందిన టిప్పర్ లారీ ట్రాన్స్పోర్ట్ యజమాని ఒకరు అక్రమంగా ఆపేస్తున్నారని స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు సమాచారం. చేస్తుందే తప్పు, మళ్లీ ఫిర్యాదులు ఇది ఆ క్రషర్

మిగతా 2లో..

# ఏపీ ఇంటర్ ఫలితాలు : నేడు విడుదల

(మొదటి పేజీ తరువాయి)

రెండు మార్గాలను అందుబాటులోకి తెచ్చింది. విద్యార్థులు తమ ఫలితాలను అధికారిక వెబ్‌సైట్ resultsbie.ap.gov.inలో చూసుకోవచ్చు. దీనితో పాటు, సాంకేతికతను ఉపయోగించుకుంటూ తొలిసారిగా వాట్సాప్ ద్వారా కూడా ఫలితాలను పొందే సరికొత్త సదుపాయాన్ని కల్పించారు.

ఃమన మిత్రః పేరుతో ఏర్పాటు చేసిన వాట్సాప్ సేవలను పొందడానికి, విద్యార్థులు 9552300009 అనే నంబర్‌కు ఃఊః అని మెసేజ్ పంపితే చాలు. సెకన్ల వ్యవధిలోనే వారి ఫలితాలు వాట్సాప్‌కు వస్తాయి. ఈ విధానం ద్వారా విద్యార్థులు ఎలాంటి క్యూలలో నిలబడకుండా, సర్వర్ సమస్యలు లేకుండా సులువుగా ఫలితాలు తెలుసుకోవచ్చని మంత్రి నారా లోకేశ్ తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులందరికీ శుభాకాంక్షలు తెలుపుతూ, ϲఇది మీ క్షణం.. ముందుకు సాగి ప్రకాశించండిϲ అని లోకేశ్ తన పోస్టులో పేర్కొన్నారు.

# ఏపీ పోలీసులకు తీపికబురు..

(మొదటి పేజీ తరువాయి)

కుటుంబ వేడుకలకు హాజరుకాలేక తీవ్రమైన ఒత్తిడితో పనిచేసే సిబ్బందికి ఊరటనిచ్చేలా కీలక నిర్ణయం తీసుకుంది. పోలీసులు తమ వ్యక్తిగత జీవితానికి ప్రాధాన్యత ఇచ్చేలా, వారి పుట్టినరోజు, వివాహ వార్షికోత్సవం రోజున ప్రత్యేక సెలవు మంజూరు చేయాలని డీజీపీ కార్యాలయం ఉత్తర్వులు జారీ చేసింది. కానిస్టేబుల్ స్థాయి నుంచి ఉన్నతాధికారుల వరకు అన్ని ర్యాంకుల వారికి ఈ నిబంధన వర్తిస్తుందని స్పష్టం చేశారు.

ఈ మేరకు రాష్ట్ర డీజీపీ హరీష్ కుమార్ గుప్తా అన్ని జిల్లాల ఎస్పీలకు, పోలీస్ విభాగాల అధిపతులకు ఆదేశాలు పంపారు. అత్యవసర పరిస్థితులు తలెత్తితే తప్ప, సిబ్బంది కోరిన వెంటనే ఈ ప్రత్యేక సెలవును మంజూరు చేయాలని ఆయన స్పష్టంగా సూచించారు. ఈ విషయంలో ఎలాంటి జాప్యం జరగకూడదని, సెలవు మంజూరు చేయడం తప్పనిసరి అని ఆదేశాల్లో పేర్కొన్నారు. శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా పోలీసులు తమ కుటుంబ సభ్యులతో గడిపే సమయం చాలా తక్కువగా ఉంటుంది. ఈ నేపథ్యంలో వారి జీవితంలో ముఖ్యమైన ఈ రెండు రోజుల్లోనైనా కుటుంబంతో సంతోషంగా గడిపేందుకు ఈ నిర్ణయం దోహదపడుతుందని ప్రభుత్వం భావిస్తోంది. ఈ ప్రత్యేక సెలవుల ద్వారా సిబ్బంది మానసికంగా ఉల్లాసం పొంది, విధుల్లో మరింత ఉత్సాహంగా పాల్గొంటారని ఉన్నతాధికారులు ఆశిస్తున్నారు. ప్రభుత్వ నిర్ణయంపై పోలీస్ సిబ్బంది, వారి కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

### పెన్షనర్లకు కొత్త నిబంధన

మరోవైపు పదవీ విరమణ చేసిన ప్రభుత్వ ఉద్యోగుల పెన్షన్ ప్రతిపాదనలకు సంబంధించి ప్రభుత్వం కీలక మార్పులు చేసింది. ఇప్పటివరకు కొనసాగుతున్న ఫిజికల్ (మాన్యువల్) పద్ధతిలో పెన్షన్ ప్రతిపాదనలను సమర్పించేందుకు ఈ నెల 30వ తేదీ వరకు మాత్రమే అవకాశం కల్పించారు. మే 1వ తేదీ నుంచి రిటైర్డ్ ఉద్యోగులు తప్పనిసరిగా 'నిధి' పోర్టల్ ద్వారా ఆన్‌లైన్‌లో మాత్రమే తమ దరఖాస్తులను సమర్పించాలని ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి పీయూశ్ కుమార్ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

## ఆ సోషల్ మీడియా ట్రోలింగ్ అంతా

# ఒక ఆర్గనైజ్డ్ క్రైమ్: మార్గాని భరత్

(మొదటి పేజీ తరువాయి)

అధికారులు విజయవాడకు వెళ్లిపోతారని, అక్కడ ఎవరూ ఉండరని భరత్ వ్యాఖ్యానించారు.

మంత్రులకు సింగపూర్‌లో శిక్షణా తరగతులు నిర్వహించాలనుకోవడంపై ఆయన అభ్యంతరం వ్యక్తం చేశారు. అవినీతి కేసులో జైలుకు వెళ్లిన సింగపూర్ మంత్రి ఈశ్వరన్‌తో శిక్షణ ఇప్పిస్తారా? అని ప్రశ్నించారు. గతంలో అమరావతి రైతులను సింగపూర్ తీసుకెళ్లి, చివరికి గ్రాఫిక్స్ చూపించి నట్టేట ముంచారని ఆరోపించారు.

# బీహార్ సీఎంగా సమ్రాట్ చౌదరి

(మొదటి పేజీ తరువాయి)

తొలి బీజేపీ నేతగా సమ్రాట్ చౌదరీ నిలిచారు. బిహార్ కొత్త ముఖ్యమంత్రిగా సమ్రాట్ చౌదరీ బుధవారం ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఇప్పటివరకు బిహార్ ఉప ముఖ్యమంత్రిగా ఉన్న 57 ఏళ్ల సమ్రాట్ ఓబీసీ వర్గమైన కుష్వాహా కులానికి చెందినవారు. బిహార్‌లోని ఓబీసీ కులాలలో యాదవుల తర్వాత కుష్వాహా వర్గమే అతి పెద్దది ముఖ్యమంత్రి పదవి నుంచి వైదొలిగిన నితీష్.. కుష్వాహా కులానికి చెందిన వ్యక్తినే తదుపరి సీఎంగా ప్రకటించాలని షరతు విధించినట్టు సమాచారం. నితీష్ సలహా మేరకే బీజేపీ.. సమ్రాట్‌కు సీఎం పీఠం అప్పగించినట్టు తెలుస్తోంది. మధ్యలో కొన్ని సంవత్సరాలు మినహా 2005 నుంచి బీజేపీ, బిహార్ ప్రభుత్వంలో మైనర్ భాగస్వామిగా ఉంటూ వచ్చింది. 20 సంవత్సరాల తర్వాత బీజేపీకి చెందిన నేత బిహార్ సీఎం అయ్యారు. 243 మంది సభ్యులున్న బిహార్ అసెంబ్లీలో నితీష్ కుమార్ పార్టీకి 85 మంది ఎమ్మెల్యేలు ఉండగా, బీజేపీకి 89 మంది ఉన్నారు. కాగా, బిహార్ కొత్త సీఎం అయిన సమ్రాట్ చౌధరీ రాజకీయ నేపథ్యం ఉన్న కుటుంబం నుంచి వచ్చిన వ్యక్తి . ఆయన మొదట ఆర్జేడీ ద్వారా రాజకీయాల్లోకి ప్రవేశించారు. ఆ తర్వాత జేడీ (యు)లో చేరారు. ఆ తర్వాత బీజేపీలో చేరి కీలక నాయకుడిగా ఎదిగారు. ఈ రకంగా ఆయనకు బిహార్‌లోని మూడు ప్రధాన పార్టీల్లో పని చేసిన అనుభవం ఉంది. దాదాపు రెండు దశాబ్దాల పాటు బిహార్ ముఖ్యమంత్రిగా కొనసాగిన నితీష్ కుమార్ రాజీనామా చేశారు. పట్నాలో తన చివరి కేబినెట్ సమావేశానికి అధ్యక్షత వహించిన అనంతరం ముఖ్యమంత్రి పదవి నుంచి నితీష్ వైదొలిగారు. దీంతో తమ నాయకుడిని ఎన్నుకోవడానికి ఎన్డీయే శాసనసభ పక్షం సమావేశం అయ్యింది. కేంద్ర పరిశీలకుడిగా నియమితుడైన మధ్యప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ఈ సమావేశానికి హాజరు అయినట్లు సమాచారం.

# అంబేడ్కర్‌కు మోడీ నివాళులు

### దేశ నిర్మాణంలో అంబేడ్కర్ కృషి అపూర్వమని వెల్లడి

న్యూఢిల్లీ,ఏప్రిల్ 14 (ప్రజా ప్రతిభ):

డాక్టర్ భీమ్ రావ్ రాంజీ అంబేడ్కర్ 135వ జయంతి సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ నివాళులు అర్పించారు. దేశ నిర్మాణంలో అంబేడ్కర్ కృషి స్ఫూర్తిదాయకమని కొనియాడారు. న్యాయబద్ధమైన, ప్రగతిశీల సమాజాన్ని నిర్మించేందుకు బాబాసాహెబ్ జీవితం, కృషి తరతరాలకు స్ఫూర్తినిస్తున్నాయని



ప్రశంసించారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ప్రధాని నరేంద్ర మోదీ స్పందించారు. 'డాక్టర్ బాబాసాహెబ్ అంబేడ్కర్ జయంతి సందర్భంగా ఆయనకు ఘన నివాళులు. దేశ నిర్మాణ దిశగా ఆయన చేసిన కృషి ఎంతో స్ఫూర్తిదాయకం. ఒక న్యాయబద్ధమైన, ప్రగతిశీల సమాజాన్ని నిర్మించేందుకు ఆయన జీవితం, కృషి తరతరాలకు స్ఫూర్తినిస్తూనే ఉన్నాయి' అని ట్వీట్ చేశారు.మరోవైపు అంబేడ్కర్ జయంతి సందర్భంగా దేశవ్యాప్తంగా పలువురు ప్రముఖులు నివాళులు అర్పించారు. ఏపీ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్, తెలంగాణ సిఎం రేవంత్,మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సహా వివిధ రాష్టా ప్రముఖ నేతలు నివాళులు అర్పించారు. దేశం కోసం ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు. అలాగే అంబేడ్కర్ వాదులు వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తూ ఆయణ్ని గుర్తు చేసుకుంటున్నారు.

## 'యాక్సెస్' పేరిట లూటీ..


# రాయల్టీ ఎగవేత భారీ స్కాం!

(మొదటి పేజీ తరువాయి)

యాజమాన్య భాగోతం.

### నిబంధనలకు విరుద్ధంగా"అసైన్డ్"భూమిలో క్రషర్ ఏర్పాటు.

మైనింగ్ వ్యాపారులకు మైనింగ్ నిమిత్తం నిర్దేశిత స్థలంలో క్వారీ ఎక్కడ ఏర్పాటు చేసుకోవాలో మైనింగ్ శాఖ ఆ స్థలాన్ని కేటాయిస్తుంది. అయితే ఆ మైనింగ్ వ్యాపార సంస్థ ఆ క్వారీ చుట్టుపక్కల ప్రాంతంలో క్రషర్ ఏర్పాటు చేసుకోవాల్సి



ఉంటుంది. అయితే నిబంధనల ప్రకారం క్రషర్ అసైన్డ్ భూముల్లో ఏర్పాటు చేయొద్దు అన్న నిబంధన ఉంది. కాగా రాయల్టీ చెల్లించకుండా గత కొంతకాలంగా అధికలోడుతో వాహనాలను నడుపుతున్న సదరు సంస్థ క్వారీపై పెద్ద ఎత్తున పెనాల్టీ ఉంటే ఆ పెనాల్టీ ని సదరు మైనింగ్ సంస్థ చెల్లించింది. కాగా సదరు మైనింగ్ సంస్థ క్రషర్ రుద్రారం వార్డు పరిధి అసైన్డ్ భూమిలో ఏర్పాటు చేయడం గమనార్హం. అయితే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. మైనింగ్, పిసిబి, విద్యుత్తు శాఖలోని కొందరు అవినీతి అధికారుల చేతివాటం వల్లా చూసి చూడనట్లు వ్యవహరిస్తుండడంతో సదరు సంస్థ ఇష్టరీతిగా

### "క్రషర్ల"లో స్థానిక టిప్పర్, లారీలకు ప్రథమ ప్రాధాన్యతనివ్వాలి.

కాగా లక్డారం వార్డులో నిర్వహిస్తున్న క్రషర్, క్వారీల యాజమాన్యాలు లక్డారం టిప్పర్ లారీ ట్రాన్స్పోర్ట్ యజమానులకు ప్రథమ స్థానం ఇవ్వాలని వారు డిమాండ్ చేస్తున్నారు. అయితే లక్డారం ప్రాంతంలో వ్యాపారం నిర్వహిస్తూ పెద్ద ఎత్తున సంపాదించడమే కాకుండా రాష్ట్ర ప్రభుత్వానికి ఆదాయం కలిగేలా చూస్తున్నారు. అయితే లక్డారం ప్రజలు మాత్రం దుమ్ము, ధూళి భారీ పేలుళ్ల బాధితులుగా మిగిలిపోవడమే కాకుండా గ్రామానికి వెళ్లే రోడ్డు పూర్తిగా ధ్వంసమైన స్పందించకుండా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. అంతేకాకుండా లక్డారం రోడ్డులో నిత్యం వాటర్ స్ప్రింకింగ్ చేయాల్సిన నిబంధన ఉంటే, కనీసం పట్టించుకోకుండా నీటిని సైతం చల్లడం లేదని ఆరోపించారు. ఇకనైనా లక్డారం ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని తమ వ్యాపారాలు నిర్వహించుకోవాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా సుమారు ఇరవై పై చీలుకు క్రషర్లు లక్డారం వార్డులో ఉంటే అందులో ఒకటి, రెండు మినహా క్రషర్ల యాజమాన్యాలు స్థానిక టిప్పర్, లారీలకు అనుమతించడం లేదని అన్నారు. తాము నిర్ణీత లోడుతో, రాయాల్టీ చెల్లిస్తూ వాహనాలు నడపాలని సూచిస్తూ కొందరు కంకర, క్రషర్ యాజమాన్య సంస్థలు మాత్రం నిబంధనలకు విరుద్ధంగా అధికలోడు వాహనాలతో రాయల్టీ చెల్లించకుండా నడుపుతున్నట్లు ఆరోపించారు. అయితే తమ గ్రామస్తుల టిప్పర్, లారీలకు అవకాశం కల్పిస్తే నిరుద్యోగ సమస్య సైతం తగ్గి తమకు జీవనోపాధి దొరుకుతుందని వారు తెలుపుతున్నారు. ఇకనైనా క్రషర్లు, క్వారీల యాజమాన్యాలు స్పందించి స్థానిక మోటార్ వాహన వ్యాపారులకు అవకాశం కల్పించాలని కోరారు.

**- లక్డారం వార్డు ప్రజల డిమాండ్.**

సదరు సంస్థ అక్రమంగా అసైన్డ్ భూమిలో క్రషర్ ఏర్పాటు చేసినా పటాన్చెరు రెవెన్యూ శాఖ అధికారులు మౌనంగా ఉండడం పలు అనుమానాలకు తావిస్తుంది. అంతేకాకుండా సదరు మైనింగ్ సంస్థ నిర్వహణ, అనుమతులపై ఎన్నో వ్యవహరిస్తున్నట్లు తెలుస్తుంది. ఇకనైనా సంబంధిత శాఖల అధికారులు కఠినంగా వ్యవహరించి పూర్తి స్థాయి విచారణ జరిగితే సదరు మైనింగ్ సంస్థ బండారం బయటపడే అవకాశాలు ఉన్నాయి.

# గురుకులాల్లో మరణ మృదంగం మోగుతోంది

(మొదటి పేజీ తరువాయి)

అవసరాలకు మాత్రమే వాడుకుంటోంది తప్ప.. ఎన్నడూ నిజమైన గౌరవం ఇవ్వలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నంత కాలం అంబేద్కర్‌కు భారతరత్న ఇవ్వలేదన్నారు.

అంబేద్కర్ అభయ హస్తం పథకాన్ని అమలు చేయకుండా ఆయనను అగౌరవపరుస్తున్నారని ఆరోపించారు. దళిత బంధు లాంటి పథకాలను తీసుకొచ్చిన కలేజా ఉన్న నాయకుడు కేసీఆర్ అని కేటీఆర్ కొనియాడారు. ఎస్సీ, ఎస్టీ, బీసీలకు ప్రభుత్వ కాంట్రాక్టుల్లో అవకాశాలు ఇస్తామని కాంగ్రెస్ మోసం చేసిందని మాజీ మంత్రి విమర్శించారు. లక్షన్నర కోట్ల కాంట్రాక్టుల్లో 72 శాతం ఎస్సీ, ఎస్టీ, బీసీలకు ఇచ్చారా అని ప్రశ్నించారు. మూసి కాంట్రాక్టు ఎస్సీ, ఎస్టీ, బీసీలకు ఇస్తారా



అని నిలదీశారు. కాంగ్రెస్ మోసాలను రాష్ట్రంలోని ప్రతి దళిత, బీసీ, మైనార్టీ కుటుంబాలకు చేర్చి పోరాడాలని కేటీఆర్ పిలుపునిచ్చారు. ఏప్రిల్ 20న జగిత్యాలలో జరిగే బహిరంగ సభకు కేసీఆర్ హాజరవుతాని ప్రకటించారు. కాంగ్రెస్ డిక్లరేషన్‌పై బహిరంగ సభలు నిర్వహించేలా ప్లాన్ చేసుకోవాలని సూచించారు. పార్లమెంట్ భవనానికి అంబేద్కర్ పేరు పెట్టాలని బీజేపీని డిమాండ్ చేశామని.. అసెంబ్లీలో తీర్మానం కూడా చేశామని కేటీఆర్ తెలిపారు. బీజేపీ, కాంగ్రెస్ వాళ్లకు ఏ మాత్రం గౌరవం ఉన్నా స్పందించే వారన్నారు. కాంగ్రెస్, బీజేపీ దొందూ దొందే అని.. అంబేద్కర్ అంటే గిట్టని వారే అని విమర్శించారు. అంబేద్కర్‌ను కొందరి వాడుగా చిత్రీకరించే ప్రయత్నాలు జరుగుతున్నాయని.. మహాత్మా గాంధీ లాగే అంబేద్కర్ అందరి వాడని స్పష్టం చేశారు. 'జై భీమ్, జై కేసీఆర్, జై తెలంగాణ' నినాదాలతో ముందుకు సాగుతామని కేటీఆర్ స్పష్టం చేశారు.

# వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో మహిళా రిజర్వేషన్లు

(మొదటి పేజీ తరువాయి)

దేశ మహిళలకు ఓ లేఖ రాసి దాన్ని 'ఎక్స్' వేదికగా పంచుకున్నారు. ప్రస్తుతం పలు రంగాల్లో మహిళలు ముందంజలో ఉన్నారు. అదేవిధంగా చట్ట సభల్లోనూ వారి ఉనికిని చాటేందుకే ఈ రిజర్వేషన్ల ప్రక్రియ మొదలుపెట్టాం. పార్లమెంట్‌లో ఏప్రిల్ 16 నుంచి జరగనున్న మూడు రోజుల సమావేశాల్లో 'నారీ శక్తి వందనం అధినియమ్' బిల్లులో సవరణలు ప్రవేశపెడతాం. దీనిపై ఏమాత్రం ఆలస్యం జరిగినా అది భారతదేశ మహిళలకు అన్యాయం చేసినట్టే. 2029 లోక్‌సభ ఎన్నికల సమయానికి మహిళల రిజర్వేషన్లు అమల్లోకి వస్తాయని అంటూ దేశ మహిళలకు రాసిన లేఖలో మోదీ పేర్కొన్నారు. భారతదేశ కుమార్తెలు వారి హక్కుల కోసం జీవితాంతం వేచి చూడటం సబబు కాదు. చట్టసభల్లో వారి గొంతుకను గట్టిగా వినిపించే సమయం వచ్చింది. దీంతో ప్రజాస్వామ్యం కూడా దృఢంగా మారనుంది. జరగబోయే పార్లమెంట్ సమావేశానికి, రాజ్యాంగ సవరణ ఆమోదం కోసం, దేశం నలుమూలలా ఉన్న కోట్లాది మంది మహిళల ఆశీస్సులు కోరుకుంటున్నాను. రంతా స్థానిక ఎంపీలకు లేఖ రాసి పార్లమెంట్ సభల్లో పాల్గొనాలని వారిని కోరండి' అని మోదీ ఆ లేఖలో రాసుకొచ్చారు. 2023 పార్లమెంటు సమావేశాల్లో నారీ శక్తి వందనం అధినియమ్' రిజర్వేషన్ బిల్లును ప్రవేశపెట్టారు. చట్ట సభల్లో మహిళల రిజర్వేషన్లకు సంబంధించిన ఈ బిల్లులో సవరణలు జరుగుతున్నాయి. లోక్‌సభలో 1/3 వంతు సీట్లను మహిళలకు కేటాయించాలని నిర్ణయించారు. అంటే మొత్తం 816 లోక్‌సభ స్థానాల్లో మహిళలకు దాదాపు 273 సీట్లను కేటాయించేలా చట్టంలో సవరణలు చేయనున్నారు.

# క్వాంటమ్ టెక్నాలజీ కేంద్రంగా అమరావతి

(మొదటి పేజీ తరువాయి)

చేశారు. దీంతో దేశంలోనే క్వాంటం టెస్ట్ రిఫరెన్స్ ఫెసిలిటీ కలిగిన తొలి రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ నిలిచింది. దీనికి టాటా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫండమెంటల్ రీసెర్చ్ సహకారం అందించింది. ఈ కార్యక్రమానికి నేషనల్ క్వాంటం మిషన్ సభ్యులు సహా ఐఐటీ ప్రొఫెసర్లు, క్వాంటం రంగ శాస్త్రవేత్తలు, క్వాంటం ఇన్నోవేషన్ స్టార్టప్‌ల ప్రతినిధులు, రీసెర్చ్ స్కాలర్లు, నిపుణులు హాజరయ్యారు. ఏపిలోని వివిధ వర్సిటీలు, కాలేజీల నుంచి వర్చువల్‌గా వీక్షించేలా ఏర్పాట్లు చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా 1.5 లక్షల మంది విద్యార్థులు ఈ కార్యక్రమాన్ని వీక్షించారు. టెక్నాలజీని అర్థం చేసుకుని ప్రోత్సహించే నాయకత్వం దేశానికి అవసరమని, ఆ దిశగా ప్రధాని నరేంద్ర మోడీ సమర్థవంతంగా ముందుకు తీసుకెళ్తున్నారని సీఎం చంద్రబాబు ప్రశంసించారు. సరైన సమయంలో సరైన వ్యక్తి ప్రధానిగా ఉండటం దేశానికి అదృష్టమని వ్యాఖ్యానించారు. అమరావతి క్వాంటం వ్యాలీ అభివృద్ధికి సహకరిస్తున్న కేంద్ర ప్రభుత్వానికి సీఎం ధన్యవాదాలు





తెలిపారు. కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్, కార్యదర్శి అభయ్ కరాండికర్ లకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. కేవలం ఎనిమిది నెలల్లోనే ఈ క్వాంటం ఫెసిలిటీలు వాస్తవ రూపం దాల్చడం విశేషమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సిఎం చంద్రబాబు మాట్లాడుతూ..క్వాంటం టెక్నాలజీ భవిష్యత్తును నిర్ణయించే కీలక శక్తిగా మారనుందని అన్నారు. పారిశ్రామిక రంగానికి విద్యుత్ ఎంత ముఖ్యమో, డిజిటల్ యుగానికి ఇంటర్నెట్ ఎంత అవసరమో, ఆధునిక ఆవిష్కరణలకు క్వాంటం టెక్నాలజీ కూడా అంతే కీలకమని వివరించారు. ఈ రంగంలో ముందంజలో ఉన్న దేశాలే భవిష్యత్తును శాసించే అవకాశముందని సీఎం అన్నారు. ఈ సందర్భంగా స్వదేశీ తయారీ క్వాంటం కంప్యూటర్ దేశానికి గర్వకారణమని, అమరావతి క్వాంటం వ్యాలీ రాష్ట్రానికే కాకుండా దేశానికి ప్రతిష్ఠను తీసుకువస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ రెండు క్వాంటం టెస్ట్ బెడ్స్ క్వాంటం ఉపకరణాలను పరీక్షించడానికి, సర్టి చేయడానికి కీలక వేదికలుగా నిలవనున్నాయి. పరిశోధకులు, విద్యార్థులు, కంపెనీలు క్వాంటం టెక్నాలజీని వినియోగించుకునేలా వీటి ద్వారా అవకాశాలు విస్తరించనున్నాయి. క్వాంటం సైన్స్‌కు వందేళ్లు పూర్తయిన నేపథ్యంలో ప్రపంచ క్వాంటం దినోత్సవం రోజున ఈ ప్రాజెక్ట్‌ను ప్రారంభించడం గర్వకారణమని సీఎం అన్నారు.

# కవిత ప్రశ్నలకు సమాధానమేది..!?

### పదేళ్లలో లక్షల దోపిడి

### పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్

ఖమ్మం, ఏప్రిల్ 14 (ప్రజా ప్రతిభ):

పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో దుర్మార్గమైన పరిపాలన చేశారని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ ధ్వజమెత్తారు. కేటీఆర్ పాదయాత్ర చేస్తానంటున్నారని.. ఆయన పాదయాత్ర కాదని.. ఏం చేసినా రాష్ట్ర ప్రజలు బీఆర్ఎస్‌ని క్షమించరని హెచ్చరించారు. కేసీఆర్.. అప్పులు చేసి ఫాంహౌస్‌లో పడుకున్నారని ఎద్దేవా చేశారు. కేటీఆర్ పాదయాత్రకు ముందు చెల్లి కవిత అడుగుతున్న ప్రశ్నలకు సమాధానం చెప్పాలని సవాల్ విసిరారు. ఈ మేరకు మాజీ మంత్రి కేటీఆర్‌పై మహేశ్ కుమార్ గౌడ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గత పదేళ్ల కేసీఆర్ హయాంలో ఏం చేశారని.. ఆర్థిక మంత్రి మల్లు భట్టివిక్రమార్క లెక్కలతో సమాధానాలు అడుగుతుంటే కేసీఆర్ అండ్ కో సతమతమవు తున్నారని విమర్శించారు. బీఆర్ఎస్ నేత సంతోశ్‌రావు ఎలా సంతోషంగా ఉన్నారో.. మాజీ మంత్రి హరీశ్‌రావు ఆనందం ఏంటో దోపిడీ ఎంతో.. చెల్లెలు కవిత చెబుతోందని సెటైర్లు గుప్పించారు. పదేళ్లు దోపిడీకి అలవాటు పడి నేడు పదవులు కోల్పోయి ప్రజల ఆగ్రహానికి గురై నేడు విలవిలలాడుతున్నారని విమర్శించారు. కేటీఆర్ అండ్ కో పిచ్చిమాటలు మాట్లాడుతూ అనవసర ఆరోపణలు చేస్తున్నారని ఆగ్రహించారు. ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నూతన కమిటీ బాధ్యతల స్వీకారం కార్యక్రమం మంగళవారం జరిగింది. ఈ కార్యక్రమానికి టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీ రామసాయం రఘురాంరెడ్డి, ఎమ్మెల్యేలు మట్టా రాగమయి దయానంద్, రాందాస్ నాయక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మహేశ్ కుమార్ గౌడ్ మాట్లాడారు. కాంగ్రెస్ ప్రపంచంలోనే ఎక్కడ లేని విధంగా ఈ దేశంలో ప్రధాన పాత్ర పోషిస్తోందని చెప్పుకొచ్చారు. ఖమ్మం జిల్లా.. కాంగ్రెస్‌కి ఎప్పుడూ అండగా నిలిచిందని ఉద్ఘాటించారు. బ్లాక్ కాంగ్రెస్ కార్యకర్తగా ఉన్న పీవీ నరసింహ రావు దేశ ప్రధాని అయ్యారని ప్రస్తావించారు. ఇది ఒక్క కాంగ్రెస్‌కే సాధ్యమని తెలిపారు.



గ్రామస్థాయి నుంచి పార్టీ బలోపేతం కావాలని మహేశ్ కుమార్ గౌడ్ పిలుపునిచ్చారు. కాంగ్రెస్ కార్యకర్తల కష్టంతో నేడు తెలంగాణలో అధికారంలోకి వచ్చామని పేర్కొన్నారు. రాజ్యాంగాన్ని సమూలంగా వారికి నచ్చినట్లుగా మార్చేందుకు మోదీ ప్రభుత్వం కుట్రలు చేస్తుంటే.. కాంగ్రెస్ అడ్డుకుందని తెలిపారు. కాంగ్రెస్ అగ్రనేత రాహూల్ గాంధీ పోరాట ఫలితంగా కులగణన చేశారని ప్రస్తావించారు. కాంగ్రెస్‌లో సామాన్య కార్యకర్తలు కీలక పదవులు పొందారని అన్నారు. భట్టివిక్రమార్క చేసిన పాదయాత్ర చరిత్రలో నిలిచిపోయిందని ఉద్ఘాటించారు. ఖమ్మం గడ్డపై నిలబడి చెబుతున్నా.. వచ్చే ఎన్నిక కాదని.. ఆ తర్వాత వచ్చే ఎన్నికల్లో కూడా కాంగ్రెస్‌దే విజయమని ధీమా వ్యక్తం చేశారు. చేతనైతే తమ విజయాన్ని అడ్డుకోవాలని ప్రతిపక్షాలకు సవాల్ విసిరారు. ఎన్నికల సమయంలో రేవంత్ రెడ్డి, భట్టి విక్రమార్క ప్రజలకు ఇచ్చిన ప్రతి ఒక్క హామీని తాము నెరవేరుస్తున్నామని తెలిపారు. ఖమ్మం నుంచే కాంగ్రెస్ విజయం ప్రారంభమైందని చెప్పుకొచ్చారు. పార్టీ కోసం పని చేసే ప్రతి ఒక్కరినీ గుర్తిస్తామని మహేశ్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు.

https://prajaprathibha.com
RNI: APTEL 2013/54721

## వాడచీపురుపల్లి గ్రామంలో
# అంబేద్కర్ జయంతి వేడుకలు

**- పూలమాలలు వేసి నివాళులు అర్పించిన బీసీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు కూండ్రపు కృష్ణం నాయుడు**



పరవాడ ఏప్రిల్ 14 (ప్రజా ప్రతిభ)

అనకాపల్లి జిల్లా పరవాడ మండలం వాడ చీపురుపల్లి గ్రామంలో డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉత్తరాంధ్ర బీసీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు కూండ్రపు కృష్ణం నాయుడు మరియు మాజీ ఎంపీపీ మాసవరపు అప్పలనాయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు ఈ కార్యక్రమం ఉద్దేశించే వారు మాట్లాడుతూ కుల నిర్మూలన కోసం అనేక ఉద్యమాలను చేసి వారి హక్కులను వారికే చెందే విధంగా కృషి చేసిన వ్యక్తి అని కొనియాడారు ఆయన దేశానికి చేసిన సేవలను గుర్తుంచుకునే విధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రాజ్యాంగకర్త అయిన డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తుందన్నారు. అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగం అమలు జరుగుతోందని ఆయన సామాజిక ప్రజా స్వామ్య తత్వం న్యాయం స్వేచ్ఛ సమానత్వం సౌభ్రాతత్వం సమాజంలో అన్ని రంగాలలో అందరికీ అందించాలని తపించిన గొప్ప మానవతామూర్తి అని కొనియాడారు

ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శివలంక లక్ష్మి వైస్ ప్రెసిడెంట్ శీనువైసిపి నాయకులు బండారు శ్రావణ్ అనకాపల్లి జిల్లా బిసి ప్రధాన కార్యదర్శి దాదా నాయుడు గ్రామ పూజారి కాంట్రాక్టర్ అప్పలనాయుడు బీసీ సంక్షేమ అధ్యక్షురాలు ఉమా కన్నురు నరేష్ రాజన్న సత్యనారాయణ గ్రామ నాయకులు శివలింగ నర్సింగరావు గాలి చరణ్ సన్నిబాబు ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు

శృంగవరపుకోట ఏప్రిల్ 14.
(ప్రజాప్రతిభ- ఎం. రమణ)



కొత్తవలస మండలంలో ఈరోజు 135 అంబేద్కర్ జయంతి వేడుకలు కొత్తవలస సంత మార్కెట్ సూర్య మరియు జై భీమ్ యూత్ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ యొక్క కార్యక్రమంలో స్కూల్ పిల్లలకు పెన్నలు పుస్తకాలు జై భీమ్ సభ్యులు పంచిపెట్టారు ఈ యొక్క కార్యక్రమంలో అంబేద్కర్ ఆలోచన విధానం లో మనమందరం నడవాలని తెలియజేశారు

## చినారావుపల్లి గ్రామంలో
# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు




శృంగవరపుకోట ఏప్రిల్ 14. (ప్రజాప్రతిభ -ఎం.రమణ )

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో చినరావుపల్లి గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది . ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా ఏపీ దళిత ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు ఆదాడ మోహనరావు మరియు గ్రామ ఎంపీపీ స్కూల్ హెచ్ఎం.రమణ,మాజీ సర్పంచ్ లు బోసాల దేముడు, బొబ్బిలి రమణ గ్రామ పెద్దలు మరియు యూత్ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు జరిగాయి

# అగ్నిమాపక సిబ్బంది సేవలు వెలకట్టలేనివి

## - ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి

శృంగవరపుకోట ఏప్రిల్ 14.( ప్రజా ప్రతిభ -ఎం.రమణ )

విధి నిర్వహణలో ప్రాణాలకు తెగించి ప్రజల ఆస్తి, ప్రాణాలను కాపాడే అగ్నిమాపక సిబ్బంది సేవలు అమూల్యమైనవని ఎస్.కోట ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి కొనియాడారు. మంగళవారం ఎస్.కోట మండల కేంద్రంలోని అగ్నిమాపక కేంద్రంలో నిర్వహించిన 'అగ్నిమాపక వారోత్సవాల' కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అగ్ని ప్రమాదాల నివారణ కోసం విధి నిర్వహణలో ప్రాణత్యాగం చేసిన అమరవీరులకు నివాళు లర్పించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. వేసవి కాలంలో అగ్ని ప్రమాదాలు జరిగే అవకాశం ఎక్కువగా ఉంటుందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.



అగ్నిమాపక శాఖ సిబ్బంది ఎల్లప్పుడూ సిద్ధంగా ఉండి, ప్రమాద సమయాల్లో తక్షణమే స్పందిస్తూ ఎందరో ప్రాణాలను కాపాడుతున్నారని వారి ధైర్యసాహసాలను అభినందించారు. ప్రజల్లో అగ్ని ప్రమాదాల పట్ల అవగాహన కల్పించేందుకు ఇలాంటి వారోత్సవాలు ఎంతగానో దోహదపడతాయని ఆమె పేర్కొన్నారు. అగ్నిమాపక కేంద్రానికి కావాల్సిన మౌలిక సదుపాయాల కల్పనపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక శాఖ అధికారులు, సిబ్బంది, స్థానిక నాయకులు మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు





పరవాడ ఏప్రిల్ 14 (ప్రజా ప్రతిభ)

జనసేన పార్టీ ఉమ్మడి విశాఖపట్నం రూరల్ జిల్లా అధ్యక్షుడు ఉ పెందుర్తి నియోజకవర్గం శాసన సభ్యులు పంచకర్ల రమేశ్ బాబు ఆదేశాలు మేరకు ఆధ్యర్యంలో నవ భారత రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా జనసేన పార్టీ నాయకుడు అర్జిల్లి అప్పలరాజు ఆద్వర్యంలో పరవాడ మండలం ముత్యాలమ్మ పాలెం పంచాయతీ సమ్మంగి పాలెం గ్రామంలో డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి అర్జిల్లి అప్పలరాజు ఆర్థిక సహాయంతో సుమారు 150 మందికి పైగా 5 కేజీల రైస్ బ్యాగ్ లను పంపిణీ చెయ్యడం జరిగింది. ఈ సందర్భంగా అర్జిల్లి అప్పలరాజు మాట్లాడుతూ విద్య వైద్యం న్యాయం సామాన్యులకు అందాలని అందరికీ సమాన హక్కులు ఉండాలని సంపూర్ణంగా కుల మత నిర్మూలన జరగాలని పెద బడుగు బలహీన వర్గాల అభ్యుదయం కోసం పాటుపడాలని మన ఓటు హక్కును సమాజ హితం కోరుకునే వారిని ఎన్నుకున్నపుడే అలాగే బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయ సాధన కోసం కృషి చేసి వాటిని నిస్పక్ష పాతంగా అమలు చేసి ఆయన కోరుకున్న మార్పును తీసుకు వస్తేనే మనం ఆయనకు ఇచ్చే గౌరవం అవ్వుతుందని అలాగే అంబేద్కర్ భారత దేశ నాయకుడి అలాగే ప్రపంచం గుర్తించిన మేధావి అని అన్నారు. ఈ కార్యక్రమంలో సమ్మంగి అప్పారావు బొంది దుర్గారావు చింతకాయల ముత్యాలు సమ్మంగి మున్నా సూరాడ మహేష్ సమ్మంగి అఖిల్(లోవరాజు) గుడాల లోవరాజు సమ్మంగి చంటి సమ్మంగి పెద రాజు సమ్మంగి రాజు ఈరుగుల నాని ఈరుగుల రవి మేడిది లోవరాజు సమ్మంగి ముత్యాలు సురాడ అమ్మోరయ్య ముత్యాలు కూటమి నాయకులు తదితరు పాల్గొన్నారు

# అంబేద్కర్ ఆశయ సాధనే ధ్యేయంగా ముందుకు సాగుతాం

## - ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి

శృంగవరపుకోట ఏప్రిల్ 14.(ప్రజా ప్రతిభ -ఎం.రమణ )



భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి, అణగారిన వర్గాల సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తామని ఎస్.కోట ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి పేర్కొన్నారు. మంగళవారం అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని ఎస్.కోట మరియు ఎల్.కోట జంక్షన్ల వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహాలకు ఆమె పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సమసమాజ స్థాపన కోసం, వెనుకబడిన వర్గాల అభ్యున్నతి కోసం అంబేద్కర్ చేసిన పోరాటం ప్రతి ఒక్కరికీ ఆదర్శనీయమని కొనియాడారు. ఆయన అందించిన రాజ్యాంగ ఫలాలు సమాజంలోని చివరి వ్యక్తికి కూడా అందాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. పేద, వెనుకబడిన వర్గాల హక్కుల కోసం అంబేద్కర్ చేసిన కృషి చిరస్మరణీయమని, ఆయన అడుగుజాడల్లో నడుస్తూ నియోజకవర్గంలోని ప్రతి పేదవాడికి సంక్షేమ ఫలాలు అందేలా చూస్తామని హామీ ఇచ్చారు. అంబేద్కర్ సిద్ధాంతాలను కేవలం స్మరించుకోవడమే కాకుండా, వాటిని ఆచరణలో పెట్టాలని ఆమె పిలుపునిచ్చారు. సామాజిక సమానత్వం కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని, నియోజకవర్గంలో విద్య, వైద్యం మరియు మౌలిక సదుపాయాల కల్పనలో అణగారిన వర్గాలకు ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొని నివాళులర్పించారు.

# డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయ సాధనే ధ్యేయం

## - ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి



శృంగవరపుకోట, ఏప్రిల్ 14. (ప్రజాప్రతిభ -ఎం.రమణ )

సమాజంలో అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం, సమానత్వం కోసం నిరంతరం పోరాడిన మహనీయుడు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ అని శృంగవరపుకోట శాసనసభ్యురాలు కోళ్ల లలిత కుమారి అన్నారు. మంగళవారం బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకల సందర్భంగా జామి మండలంలోని చింతాడ మరియు సిరికిపాలెం ఎల్ కోట మండల లోని భీమాలి గ్రామాల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా చింతాడ, సిరికిపాలెం మరియు భీమాలి గ్రామాల్లోని అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఆమె ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం జరిగిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారతదేశానికి దిశానిర్దేశం చేసే అద్భుతమైన రాజ్యాంగాన్ని అందించిన ఘనత అంబేద్కర్‌కే దక్కుతుందన్నారు. ఆయన కేవలం ఒక వర్గానికి చెందిన వారు మాత్రమే కాదని, భారత ప్రజలందరి ఆస్తి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు మరియు అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

## అంబేద్కర్ విగ్రహానికి ఘనంగా నివాళులర్పించిన టిడిపి శ్రేణులు,



చిట్టమూరు ఏప్రిల్ 14 ప్రజా ప్రతిభ

తిరుపతి జిల్లా చిట్టమూరు.. భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలు చిట్టమూరు లో వైభవంగా జరిగాయి. చిట్టమూరు స్థానిక ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోని అంబేద్కర్ విగ్రహానికి టిడిపి నాయకులు మరియు కార్యకర్తలు భారీ ఎత్తున తరలివచ్చి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. జై భీమ్ జై అంబేద్కర్ నినాదాలతో బస్టాండ్ పరిసరాలు మార్మోగాయి.

### బడుగు బలహీన వర్గాలకు భరోసా - అంబేద్కర్ రాజ్యాంగం

ఈ సందర్భంగా పార్టీ సీనియర్ నాయకులు, అధికారులు మాట్లాడుతూ దేశంలోని అణగారిన వర్గాలకు, బడుగు బలహీన వర్గాలకు రాజ్యాంగం ద్వారా సమాన హక్కులు కల్పించిన మహానుభావుడు అంబేద్కర్ అని కొనియాడారు. ఆయన రచించిన రాజ్యాంగమే నేడు దేశానికి దిక్సూచి అని, దళితులకు హక్కుల కోసం ఆయన చేసిన పోరాటాలు భావితరాలకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. అఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు శ్రీ గణపర్తి కిషోర్ నాయుడు, తాసిల్దార్ రామయ్య, ఎస్సై నాగరాజు, ఎంపీడీవో ఉమామహేశ్వరరావు, టిడిపి సెల్ అధ్యక్షులు కోగిలి షేక్ రషీద్, టిడిపి సీనియర్ నాయకుడు మస్తాన్ రెడ్డి, వేము గుంట పాలెం టిడిపి నాయకులు కమతం వెంకటేశ్వర్లు, గుంపర్ల చిన్నారావు, వడ్డీ కంద్రిగ టిడిపి సీనియర్ నాయకులు చెంచయ్య, గుండు బోయిన కస్తూరయ్య, ముత్తు రాజు, బల్లి ఉదయ్, వీఆర్వో నవీన్, టిడిపి నాయకులు,కార్యకర్తలు,చిట్టమూరు మండల ప్రజలు భారీ ఎత్తున వచ్చి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించి విజయవంతం చేశారు.

# ఘనంగా భారత రాజ్యాంగ నిర్మాత జయంతి వేడుకలు



వాకాడు ఏప్రిల్ 14 ప్రజా ప్రతిభ

తిరుపతి జిల్లా వాకాడు: భారతరాజ్యాంగ నిర్మాత, మాజీ న్యాయ శాఖమంత్రి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి మంగళవారం కావడంతో ఎంపీడీవో సాయిప్రసాద్ ఆధ్వర్యంలో జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఎంపీడీవో మండల ప్రజా పరిషత్ కార్యాలయము, వాకాడు సచివాలయంలో డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. రాజ్యాంగ నిర్మాత యొక్క సేవలను ఎంపీడీవో కొనియాడారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో దేవదానం ,ఏ పీ ఓ విజయమ్మ, మండల ప్రజా పరిషత్ కార్యాలయ సిబ్బంది, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# చిరస్మరణీయుడు బాబా సాహెబ్ అంబేద్కర్



పలమనేరు ఏప్రిల్ 14( ప్రజా ప్రతిభ)

భారతదేశమే కాకుండా ప్రపంచ దేశాల్లో మరువరాని ముద్ర వేసుకున్న చిరస్మరణీయుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఒక్కరేనని ఆల్ ఇండియా బహుజన సమాజ పార్టీ రాష్ట్ర కార్యదర్శి డి.వి. మునిరత్నం, అంగన్వాడి యూనియన్ రాష్ట్ర నాయకురాలు సరస్వతి, జిల్లా కార్యదర్శి చిలకమ్మ, జిల్లా గౌరవ అధ్యక్షులు మణి, మహిళా నాయకురాలు సరస్వతి, యువజన సంఘం నాయకులు సోమశేఖర్, డప్పు కళాకారుల సంఘం నాయకులు గుర్రం సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు. అందులో భాగంగా మంగళవారం పలమనేర్ పట్టణంలో గల మానవ హక్కుల కార్యాలయం నందు మున్సిపల్ కార్మిక నాయకులు రమేష్ అధ్యక్షతన రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతిని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బాబా సాబ్ అంబేద్కర్ ఎన్నో అవమానాలకు గురై మన దేశంలోనే కాకుండా వివిధ దేశాల్లో తనకంటూ చెరపరాని ముద్ర వేసుకున్న మహా మేధావి అని కొనియాడారు. వివిధ దేశాల్లో చదువుకుంటూ అక్కడ పరిస్థితులను అధ్యయనం చేసి భారతదేశంలో కూడా అలాంటి వాతావరణం ఉండాలని అహర్నిశలు కృషిచేసిన కృషివలుడని కొనియాడారు. రాజ్యాంగంలో భారతదేశ ప్రజలకు హక్కులు ,చట్టాలు, పరిపాలన విధానం, న్యాయవ్యవస్థ, రిజర్వేషన్లు ప్రస్తావించకుండా ఉండి ఉంటే ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల బతుకులు ఏమైపోయేవో నని ఆవేదన వ్యక్తం చేశారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఒక కులానికో ఒక మతానుకో ఉపయోగపడే వ్యక్తి కాదని సమాజానికి మహా శక్తిని ఇచ్చిన ప్రపంచ మేధావి అని పేర్కొన్నారు. అంగన్వాడి యూనియన్ నాయకురాలు నాగరత్న మాట్లాడుతూ ఇప్పటికైనా బడుగు బలహీన వర్గాలు ప్రజలు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతులు, వర్ధంతలు చేసి చేతులు దులుపుకునే దాని కన్నా ఆయన ఆలోచన విధానాలను ముందుకు కొనసాగించి చట్టాలు తెలుసుకొని హక్కులు సాధించుకోవడానికి వివిధ రాజకీయ పార్టీల గొడుగుల కింద ఉండే బహుజన నాయకులు ముందుకొచ్చి రాజకీయ, కుల వివక్ష, అంటరానితనం, సంక్షేమ పథకాలు, రిజర్వేషన్లు అందక వెనుకబడిన వారిని భుజం తట్టి నడిపించాలన్నారు. అప్పుడే బాబా సాహెబ్ అంబేద్కర్ కు ప్రజలు ఇచ్చే గొప్ప బహుమతి అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆనంద, అమానుల్లా, సూర శ్రీనివాసులు, నారాయణ శెట్టి, సాంబశివ, లక్ష్మమ్మ, మారక్క, శంకరప్ప తదితరులు పాల్గొన్నారు.

# మానవత సంస్థ ఆధ్వర్యంలో పండ్లు, బ్రెడ్ పంపిణీ

**వెంకటగిరి, ఏప్రిల్ 14(ప్రజా ప్రతిభ ):**

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా మంగళవారం మానవత సంస్థ ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో అంబేద్కర్ చిత్ర పటంకు ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది.అనంతరం ఆసుపత్రిలోని పేషెంట్స్ కు బ్రెడ్,పండ్లు పంపిణీ చేయడం జరిగింది. అనంతరం నాగుల గుంట పాలెం లోని జనహిత ఫౌండేషన్ వారి విద్యార్థులతో అంబేద్కర్ జయంతి ఉత్సవాలను ఘనంగా జరుపుకోవడం జరిగింది. డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ కు ఘన నివాళు లర్పించి, కేక్ కట్ చేసి విద్యార్థులందరికీ పంచడం జరిగింది. ఈ సందర్భంగా వక్తలు అంబేద్కర్ రాజ్యాంగ నిర్మాతగా అందించిన సేవలను,దళిత వర్గాలకు అందించిన తోట్పాటును వివరించడం జరిగింది. తదుపరి విద్యార్థులకు దంత ఆరోగ్య విషయాలను వివరించి అందరికీ టూత్ పేస్టు బ్రష్లను పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మానవత చైర్మన్ డాక్టర్ బి.కె ప్రసాద్, ప్రెసిడెంట్ ఎం.సుధాకర్ నాయుడు,డైరెక్టర్ బారు సత్యనారాయణ, సభ్యులు బి.మాధవి, రాజ్ కుమార్. బాలు,ఆరవ మోహన్ పాల్గొన్నారు.




## డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి




**రామకుప్పం ఏప్రిల్ 14 (ప్రజా ప్రతిభ)**

ఈ సందర్భంగా అంబేద్కర్ గారి విగ్రహానికి పూలమాలలు వేసి, ఆయన ఆశయాలను ప్రతిధ్వనించేలా గట్టిగా నినాదాలు చేశారు. టపాకాయలు కాలుస్తూ, పండుగ వాతావరణంలో కార్యక్రమం నిర్వహించారు.నాయకులు మాట్లాడుతూ ---"డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారు పుట్టకపోయి ఉంటే ఈ దేశంలో దళితులు, బడుగు బలహీన వర్గాల జీవితం చీకట్లోనే మిగిలిపోయేది. ఆయన ఇచ్చిన రాజ్యాంగమే మాకు హక్కులు, స్వాభిమానం, గౌరవం ఇచ్చింది. అంబేద్కర్ గారు ఒక వ్యక్తి కాదు... ఒక శక్తి, ఒక ఉద్యమం, ఒక మార్గదర్శకం" అని స్పష్టం చేశారు.అలాగే, అంబేద్కర్ ఆశయాలకు విరుద్ధంగా జరుగుతున్న అన్యాయాలపై పోరాటం కొనసాగించాల్సిన అవసరం ఉందని హెచ్చరిస్తూ, సమాజంలో సమానత్వం, సామాజిక న్యాయం సాధించే వరకు ఉద్యమాలు ఆగవని తెలిపారు.ఈ సందర్భంగా నిరుపేదలకు అన్నదానం కార్యక్రమం నిర్వహించడం జరిగింది."అంబేద్కర్ ఆశయాల సాధనే మా లక్ష్యం -- సామాజిక న్యాయం కోసం పోరాటమే మా దారి" అని నాయకులు పునరుద్ఘాటించారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్. దళిత సంఘాల నేతలు. ఎంఎస్పీ మైనార్టీ నాయకులు. ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి కుప్పం కో ఇంచార్జ్ పి వెంకటేష్ మాదిగ. ఎం ఎస్ పి రామకుప్పం మండల ఇంచార్జ్ గోవింద మాదిగ. ఎం ఎస్ పి మండల అధ్యక్షుడు జయప్ప మాదిగ. దళిత నేతలు ఎక్స్ సర్పంచ్. రఘు. గోవిందప్ప. నారాయణస్వామి. సుగుణప్ప. మురుగేష్. ఎక్స్ మండల అధ్యక్షుడు రామకృష్ణ .ఎమ్మార్పీఎస్ యువసేన అధ్యక్షుడు పలని మాదిగ. శంకర్ మాదిగ. రమేష్ మాదిగ. మైనార్టీ ఎం ఎస్ పి నాయకులు. నాసిర్ భాష. రియాజ్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ అయ్యప్ప స్వామికి కవచములు బహూకరణ





**వెంకటగిరి, ఏప్రిల్ 14(ప్రజా ప్రతిభ ):**

వెంకటగిరి పట్టణంలోని మల్లమ్మ గుడి వీధిలోని శ్రీ ధర్మ శాస్త అయ్యప్ప స్వామి దేవస్థానంలోని శ్రీ అయ్యప్ప స్వామి మూల విరాట్ కు మాజీ కౌన్సిలర్ రొంటాల చిన్న, సతీమణి రాధ, కుమార్తె పూజిత కుమారుడు తరుణ్ రాజ్ ఇత్తడి కవచములు బహుకరించడం జరిగింది. ఈ సందర్భంగా ఆలయ ప్రెసిడెంట్ తాతం శెట్టి కృష్ణయ్య, అర్చకులు మణికంఠ స్వామి, ఆలయ కమిటీ సభ్యులు సమక్షంలో స్వామి వారి కవచములను వారు అందజేశారు. ఈ సందర్భంగా దాతలైన రొంటాల చిన్న కుటుంబ సభ్యులను ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించడం జరిగింది.

## బెస్ట్ ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో భారీ అన్నదానం



**నెల్లూరు బ్యూరో ఏప్రిల్ 14(ప్రజా ప్రతిభ):**

భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు గూడూరు పట్టణంలో బెస్ట్ ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన గూడూరు నియోజకవర్గ శాసనసభ్యులు పాశిం సునీల్ కుమార్ ముందుగా బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం అసోసియేషన్ వారు ఏర్పాటు చేసిన కేక్ కట్ చేసి అసోసియేషన్ సభ్యులకు, ప్రజలకు తదుపరి అన్నదాన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే చేతులగుండా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీల్ కుమార్ మాట్లాడుతూ ఈరోజు ఉద్యోగాలలో రాజకీయ పదవులలో ఎక్కడైనా రిజర్వేషన్ లభిస్తుందంటే అది రాజ్యాంగ పితామహుడు బిఆర్ అంబేద్కర్ గారి చలవేనని అన్నారు. బిఆర్ అంబేద్కర్ ఆశయాలతో ముందుకు వెళ్తూ బెస్ట్ ఫ్రెండ్స్ వెల్ఫేర్ రిజర్వేషన్ వారు ఆయన జయంతి రోజున ప్రజలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం చాలా అభినందనీయమని అన్నారు. ఈ సందర్భంగా బెస్ట్ ఫ్రెండ్ అసోసియేషన్ అధ్యక్షులు ఆత్మకూరు సురేష్ ఇతర సభ్యులను ఎమ్మెల్యే సునీల్ కుమార్ ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో గోను.మల్లి, కమతం. వినోద్, అశోక్, వెంకీ, మస్తాన్, సాయినాథ్, గోపి, పురుషోత్తం,శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



**చిట్టమూరు ఏప్రిల్ 14 ప్రజా ప్రతిభ**

తిరుపతి జిల్లాచిట్టమూరు:మండల పరిధిలోని సోము సముద్రం అగ్రహారం గ్రామంలో సోమవారం భారత రత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చిట్టమూరు పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ నాగరాజు,ప్రముఖ పత్రిక విలేకరి ఎంబేటి పోలయ్య ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి కేకును కాట్ చేశారు.సందర్భంగా వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత,బడుగు బలహీన వర్గాల ఆశ జ్యోతి భారత జాతి గర్వించే మహనీయుడు డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి నిర్వహించుకోవడం ఎంతో సంతోషంగా ఉందని ఆయన ప్రాంతాలకు,కులాలకు,మతాలకు అతీతంగా అందరు ఒకే తాటిపై నడిచేలా రాజ్యాంగాన్ని రూపొందించిన గొప్ప వ్యక్తి డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ అని అంతే కాక భారతీయ న్యాయవాదిగా,ఆర్థిక శాస్త్రవేత్తగా,రాజకీయ నేతగా సంఘ సంస్కర్తగా ఆయన అందరికీ కావలసిన రాజ్య నిర్మాతగా ఆయన సేవలు మరువలేమని ఆయన అంటరానితనం,కుల నిర్మూలన కోసం ఎంతో కృషి చేశాడని అలాంటి మహనీయుడిని ప్రతినిత్యం స్మరించుకోవలసిన అవసరం ఎంతైనా ఉందని ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని వారు అన్నారు.అనంతరం ముగ్గులు పోటీలు,క్రికెట్,ఆటల పోటీలలో గెలుపొందిన వాళ్లకు బహుమతి ప్రదానం చేసి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సోముసముద్రం అంబేద్కర్ యువత,గ్రామస్థులు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్‌కి ఎమ్మెల్యే కురుగొండ్ల ఘన నివాళులు





**వెంకటగిరి, ఏప్రిల్ 14(ప్రజా ప్రతిభ ):**

భారత రాజ్యాంగ శిల్పి, బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు స్థానిక త్రిభువని సెంటర్లో అత్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు మరియు ప్రజలు విశేష సంఖ్యలో పాల్గొని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి, జ్యోతి ప్రజ్వలన చేసి ఘనంగా నివాళులర్పించారు.
ఈ సందర్భంగా జరిగిన సభను ఉద్దేశించి ముఖ్య నాయకులు మాట్లాడుతూ... సమాజంలో అట్టడుగున ఉన్న వర్గాలకు, దళితులకు, మహిళలకు సమాన హక్కులు కల్పించడంలో డా. అంబేద్కర్ చేసిన పోరాటం మరువలేనిదని కొనియాడారు. రాజ్యాంగ నిర్మాత చూపిన మార్గంలో ప్రతి ఒక్కరూ నడవాలని, యువత ఆయన జీవిత చరిత్రను స్ఫూర్తిగా తీసుకోవాలని పిలుపునిచ్చారు.ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ మాట్లాడుతూ కులమతాలకు అతీతంగా అందరూ సమానంగా అభివృద్ధి చెందాలన్నదే బాబాసాహెబ్ ఆశయమని, ఆ ఆశయ సాధన దిశగా ప్రస్తుత ప్రభుత్వం అడుగులు వేస్తోందని స్పష్టం చేశారు.ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఉన్న ముందుచూపుతోనే నాడు హైదరాబాద్ నగరం అభివృద్ధి చెందిందని, అదే తరహాలో అమరావతిని ఏకైక రాజధానిగా నిర్మించి తీరుతామని నాయకులు ఉద్ఘాటించారు.సింగపూర్ లాంటి దేశాలను మించి అమరావతిని బ్రహ్మాండంగా అభివృద్ధి చేయాలన్నదే ముఖ్యమంత్రి దార్శనికత అని వివరించారు. రాజధానిపై ఎలాంటి అనుమానాలకు తావులేదని, పార్లమెంటులో కూడా అమరావతే రాజధాని అని స్పష్టం చేశారని గుర్తుచేశారు.గత ఐదేళ్ల పాలనలో నియోజకవర్గంలో ఎలాంటి అభివృద్ధి జరగలేదని, కనీసం పది రూపాయల పని కూడా చేయని దుస్థితి నుంచి నేడు కూటమి ప్రభుత్వం అందరి సంక్షేమం మరియు అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తోందని తెలిపారు. బాబాసాహెబ్ ఆశయాలకు అనుగుణంగా వివక్ష లేని అభివృద్ధిని సాధిస్తామని హామీ ఇచ్చారు.
ఈ కార్యక్రమంలో నియోజకవర్గ బీజేపీ కన్వీనర్ యస్. యస్. ఆర్ నాయుడు , ఏ. యం. సి చైర్మన్ పునుగోటి మురుగ , మాజీ ఏ. యం. సి చైర్మన్ పులికొల్లు రాజేశ్వరరావు, రాష్ట్ర పద్మశాలి కార్పొరేషన్ డైరెక్టర్ శ్రీ రాందాసు గంగాధర్ , మాజీ వైస్ మున్సిపల్ చైర్మన్ బీరం రాజేశ్వరరావు , మాజీ పట్టణ అధ్యక్షులు మంకు ఆనంద్ , జిల్లా ఉపాధ్యక్షులు, జిల్లా కార్యదర్శి, పార్లమెంట్, మాజీ కౌన్సిలర్లు నారి శేఖర్, చెంగారావు , ఎస్సి నాయకులు బాబు, మచ్చల వేణు , చలపతి,పట్టణ కమిటీ నాయకులు, ప్రజాప్రతినిధులు, దళిత సంఘాల నాయకులు, భారీ సంఖ్యలో స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్‌కు దివ్యాంగ నాయకుల ఘన నివాళి




**వెంకటగిరి, ఏప్రిల్ 14(ప్రజా ప్రతిభ ):**

డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని మంగళవారం దివ్యాంగుల సేవా సమితి ఆంధ్ర ప్రదేశ్ వారి ఆధ్వర్యంలో క్రాస్ రోడ్డు నందుగల అంబేద్కర్ విగ్రహంకు సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు జడపల్లి మురళి గౌడ్ ఆధ్వర్యంలో వెంకటగిరి నియోజకవర్గ స్థాయి దివ్యాంగుల నాయకులతో కలిసి పూలమాల వేసి ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ దేశంలో అన్ని వర్గాలు సమ సమాజం సమాన హక్కులు ఈరోజు అనుభవిస్తున్నామంటే అంబేద్కర్ రాసిన రాజ్యాంగం వలనే సాధ్యమైందని, అంబేద్కర్ అందరివాడని ఈ సందర్భంగా వారు తెలిపారు. విద్య తోనే సమాజం బాగుపడుతుంది అని గుర్తించి అంబేద్కర్ ను ఆదర్శంగా తీసుకుని యువత బాగా చదువుకొని సమాజసేవలో రాణించాలని సందర్భంగా వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగ నాయకులు గుర్రాలు రమేష్, మాధవ్,వెంకటముని,రజిని, వెంకటసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ సేవలు స్ఫూర్తి దాయకం

### - ప్రముఖ న్యాయవాది గుండు మనోజ్...



**వెంకటగిరి, ఏప్రిల్ 14(ప్రజా ప్రతిభ ):**

భారత రత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా మంగళవారం వెంకటగిరి పట్టణం కాంపాలెం సమీపంలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహంకు కవచ చారిటబుల్ ట్రస్ట్ అధినేత, ప్రముఖ న్యాయవాది గుండు మనోజ్ కుమార్ పూలమాల వేసి ఘన నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా గుండు మనోజ్ మాట్లాడుతూ భారతరత్న అంబేద్కర్ భావి తరానికి ఆదర్శం అన్నారు. కుల వివక్ష లేని, సమానత్వంతో కూడిన సమసమాజ స్థాపన కోసం ఆయన చేసిన పోరాటం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని, దేశంలోని ప్రతి పౌరుడికి సమాన హక్కులను కల్పించేలా మన రాజ్యాంగాన్ని రూపొందించిన మహోన్నత వ్యక్తి అంబేద్కర్ అని తెలిపారు .
ఆయన ఆశయాలకు అనుగుణంగా బడుగు, బలహీన వర్గాల సాధికారత కోసం, సామాజిక న్యాయం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలనీ కోరారు. ఈ కార్యక్రమంలో జి. యం. కె యువత పాల్గొన్నారు.

## డప్పు వాయిద్యాలతో హలో అంబేద్కర్ జయంతి వేడుకలు





**కోట ఏప్రిల్ 14 (ప్రజా ప్రతిభ)**

బి. రాజ్యాంగ నిర్మాత, బడుగు బలహీన మైనార్టీ వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను పలమనేరు నియోజకవర్గం వికోట మండల పరిధిలో వివిధ రకాల సంఘాలు, వివిధ రకాల పార్టీ నాయకులు మంగళవారం డప్పు వాయిద్యాలతో ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని పురవీధుల్లో బ్యానర్లు పట్టుకొని నినాదాలు చేసుకుంటూ భారీ ర్యాలీ నిర్వహించిన అనంతరం వీకోట నడిబొడ్డున నిర్మించిన బాబా సాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలు మొదలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సంఘాల నాయకులు, పార్టీల నాయకులు అంబేద్కర్ చేసిన త్యాగాలను స్మరించుకున్నారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అడుగుజాడల్లో కులాలకు మతాలకు అతీతంగా నడవాలని, బడుగు బలహీన మైనార్టీ వర్గాల హక్కులు కోసం నడుం బిగించాలని ప్రతిన పునారు పూనారు.ఈ కార్యక్రమం దళిత నాయకులు తెలుగుదేశం నాయకులు వై ఎస్ ఆర్ సి పి నాయకులు కాంగ్రెస్ నాయకులు బీజేపీ నాయకులు జనసేన నాయకులు ఉద్యోగస్థులు ప్రజలు అందరూ పాల్గొని బాబాసాహెబ్ అంబేద్కర్ గారి విగ్రహానికి పూలమాల వేసి ఆయనని స్మరించుకుంటూ ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం లో అఖిలపక్ష నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

**నెల్లూరు బ్యూరో ఏప్రిల్ 14(ప్రజా ప్రతిభ):**

రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఎస్సీ ఎస్టీలకు మాత్రమే నాయకుడు కాదని ప్రజలందరికీ అనేక హక్కులు కల్పించారని గూడూరు నియోజకవర్గ ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ వెల్లడించారు. గూడూరు పట్టణంలోని వాటర్ ట్యాంక్ వద్ద అంబేద్కర్ సేవా సంఘం ఆధ్వర్యంలో జయంతి కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే సునీల్ కుమార్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ పాటలకు మహిళల కోలాట ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది అంబేద్కర్ చిత్రపటాలను అందజేశారు. దివ్యాంగులకు వీల్ చైర్ మరియు వాకింగ్ స్టిక్స్ పంపిణీ చేశారు ఎమ్మెల్యే సునీల్ కుమార్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం వేగురు రాజా అంబేద్కర్ జయంతిని ఈ ప్రాంతంలో ఘనంగా నిర్వహించడం అభినందనీయమని అన్నారు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కల్పించిన హక్కుల వల్ల ఎంతోమంది అన్నగారిన వర్గాలు ఉన్నత స్థాయికి ఎదిగారని ఇంకా కొన్ని ప్రాంతాల్లో వెనుకబడి ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు ,వేగూరు రాజేంద్ర .గోపాల్ ,వసంత్ కుమార్,రవికృష్ణ,శ్రీనివాసులు, వెంకటేశ్వరరాజు ,వైయస్సార్ ,తదితరులు పాల్గొన్నారు



## అంబేద్కర్ జయంతి కార్యక్రమం



**నెల్లూరు బ్యూరో ఏప్రిల్ 14(ప్రజా ప్రతిభ):**

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ లేకపోతే అణగారిన వర్గాల పరిస్థితి ఇంకా దారుణంగా ఉండేదని అందరూ ఉన్నతంగా జీవించాలని రాజ్యాంగం ద్వారా అనేక హక్కులు కల్పించారని గూడూరు నియోజకవర్గ ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ వెల్లడించారు. గూడూరు పట్టణంలోని ఒకటవ వార్డు రైల్వే అండర్ బ్రిడ్జ్ వద్ద సీనియర్ నాయకులు గోను శివకుమార్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి కార్యక్రమం నిర్వహించారు అతిథిగా ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ హాజరయ్యారు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు నాయకులు ఎమ్మెల్యేని ఘనంగా సన్మానించారు ఎమ్మెల్యే సునీల్ కుమార్ మాట్లాడుతూ ప్రపంచ మేధావి అంబేద్కర్ కల్పించిన హక్కుల వల్లే నేడు ఈ స్థాయిలో ఉన్నానని భగవంతుడితో సమానంగా ఆయన్ని ప్రతి ఒక్కరూ పూజించాలని సూచించారు సీనియర్ నాయకులు శివకుమార్ చిన్నతనం నుండి మమ్మల్ని ఎంతో ప్రోత్సహించారని తెలిపారు పేద ప్రజలందరూ నాకు అండగా ఉన్నారని వారికి ఎప్పుడూ రుణపడి ఉంటాను అని అన్నారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు ,విక్రమ్ ,శివకుమార్ ,రవికృష్ణ,ప్రసాద్ ,శివ ,మురళి, శ్రీనివాసులు, భారతి, తదితరులు పాల్గొన్నారు

## వికోట న్యూస్ అధికారంలో అంధకారం అన్నట్లు వేవహారించుచున్నారు



**( ప్రజా ప్రతిభ )**

తెలుగుదేశం నాయకులు మొన్నటి మొన్న మీ ఊరు మీ ఎశ్రీఖ కార్యక్రమం లో తెలుగుదేశం నాయకులు ప్రతిఫక్ష నాయకుల గురించి మరియు మాజీ శ్యాసన సభ్యులు వెంకటేగౌడుని ఉద్దేశించి మాట్లాడిన తీరు బాగాలేదని నిజంగా మీరు ప్రజల వద్ద ఉండి అభివృద్ధి చెయ్యాలంటే చెయ్యండి అంతే గాని వున్నది లేనిదీ మాట్లాడి విలువలు పోగొట్టుకోకండి ఇది మంచిది కాదని ప్రజలు అంతా చూస్తున్నారు రాబోవు రోజుల్లో మంచి చెడు అర్థం అవుతుంది ఇప్పుడు వచ్చిన యాంత్రిక లోపమో ఏ పాపమో మీకు అధికారం వచ్చింది దాన్ని అభివృద్ధికి ఉపయోగించండి దుర్వినియోగం కు ఉపయోగించడం మంచిది కాదు తెలియచేస్తున్నాం అని ప్రెస్ మీట్ లో వైస్సార్సీపీ నాయకులు తెలియ చేసారు.

## వాకాడు డిపోపై 'కాగడా' జెండా రెపరెపలాడాలి

### - నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ పిలుపు






**వాకాడు ఏప్రిల్ 14 ప్రజా ప్రతిభ**

తిరుపతి జిల్లా వాకాడు..కార్మికుల హక్కుల పరిరక్షణే ధ్యేయంగా పనిచేస్తున్న నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ (NMUA) వాకాడు డిపో సర్వసభ్య సమావేశం స్థానిక స్వర్ణముఖి గెస్ట్ హౌస్ వేదికగా అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది. ఈ సమావేశానికి జిల్లా కార్యదర్శి మరియు రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బి.ఎస్. బాబు ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రసంగించారు. కార్మికులకు ఏ కష్టం వచ్చినా, ఏ సమయంలోనైనా అండగా నిలబడే ఏకైక శక్తి నేషనల్ మజ్దూర్ అసోసియేషన్ అని ఆయన ఈ సందర్భంగా ఉద్ఘాటించారు. జిల్లాలో గతంలో 1/19 సర్క్యులర్‌ను పకడ్బందీగా అమలు చేయించిన ఘనత తమ అసోసియేషన్ నని ఆయన గుర్తు చేశారు.

?ముఖ్యంగా వాకాడు డిపోలో కేఎంపీఎల్ (ఖఫీూా) పేరుతో కార్మికులపై ఒత్తిడి తెస్తున్న డిపో మేనేజర్ మొండి వైఖరిని బాబు తీవ్రంగా ఖండించారు. యాజమాన్యం తక్షణమే తన పద్ధతిని మార్చుకోవాలని, కార్మికుల ప్రయోజనాలకు భంగం కలిగించే చర్యలను సహించే ప్రసక్తే లేదని ఆయన హెచ్చరించారు. ప్రభుత్వ ప్రతిష్టాత్మక 'స్త్రీ శక్తి' పథకం అమలు నేపథ్యంలో ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా బస్సులు లేకపోవడంతో అటు మహిళా ప్రయాణికులు, ఇటు కండక్టర్లు, డ్రైవర్లు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే బస్టాండ్‌లలో మహిళా ప్రయాణికులకు అవసరమైన కనీస మౌలిక వసతులను యుద్ధ ప్రాతిపదికన కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు.?రాబోయే సిసిఎస్ (CCS) ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని, వాకాడు డిపోలో అసోసియేషన్ జెండాను విజయవంతంగా ఎగురవేయాలని బి.ఎస్. బాబు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ లక్ష్య సాధన కోసం ప్రతి ఒక్కరూ సమన్వయంతో పనిచేస్తూ సంఘాన్ని మరింత బలోపేతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎస్.జె. పెరుమాళ్, జోనల్ ప్రచార కార్యదర్శి రఘురామయ్య, జిల్లా అసిస్టెంట్ సెక్రటరీ ఆర్ముగం తమ ప్రసంగాల ద్వారా కార్మికులలో ఉత్తేజం నింపారు. డిపో చైర్మన్ శ్రీనివాసులు, డిపో అధ్యక్షులు ప్రశాంత్ కార్యదర్శి సంపత్, వర్కింగ్ ప్రెసిడెంట్ వంశీ, గ్యారేజ్ కార్యదర్శి శ్రీనివాసులు మరియు సీనియర్ నాయకుడు జార్జ్ తదితరులు పాల్గొన్న ఈ సమావేశంలో మహిళా కార్మికులు అసోసియేషన్ సభ్యులు భారీ సంఖ్యలో తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## అగ్నిమాపక వారోత్సవాలను ప్రారంభించిన ఎమ్మెల్యే సునీల్ కుమార్ ఆర్డీవో సత్యనారాయణ





**నెల్లూరు బ్యూరో ఏప్రిల్ 14(ప్రజా ప్రతిభ):**

అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రభుత్వం ప్రతి సంవత్సరం అగ్నిమాపక వారోత్సవాలు నిర్వహిస్తుందని ప్రజలందరూ అవగాహన పెంచుకోవాలని గూడూరు నియోజకవర్గ ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ వెల్లడించారు. గూడూరు పట్టణంలోని అగ్నిమాపక కేంద్రం వద్ద అగ్నిమాపక వారోత్సవాలను ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ ఆర్డీవో సత్యనారాయణ ప్రారంభించారు. అగ్నిమాపక పరికరాలను పరిశీలించారు వాటి పనితీరును అడిగి తెలుసుకున్నారు జాగ్రత్తలు తెలియజేస్తూ ముద్రించిన కరపత్రాలను విడుదల చేశారు ఎమ్మెల్యే సునీల్ కుమార్ మాట్లాడుతూ అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వారోత్సవాలు నేటి నుండి నిర్వహిస్తున్నారని అన్నారు. అనేక అగ్ని ప్రమాదాల్లో ప్రాణ ఆస్తి నష్టం పలు ప్రాంతాల్లో జరిగిందని వీటిని నివారించేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ప్రజలు అవగాహన పెంచుకోవాలని సూచించారు. ఆర్డీవో సత్యనారాయణ మాట్లాడుతూ వేసవి కాలం కావడంతో అగ్ని ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని ప్రమాదాలు జరిగినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక శాఖ అధికారి రమణయ్య ,మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు,భారతి ,గురవయ్య ,హనుమంతరావు ,తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు



**పులిచర్ల, ఏప్రిల్ 14(ప్రజా ప్రతిభ)**

పులిచెర్ల మండలం, దిన్నుపాటి వారిపల్లి పంచాయతీ పరిధిలోని దిన్నుపాటి గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత, సామాజిక న్యాయ యోధుడు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. గ్రామంలో ఉత్సాహభరిత వాతావరణంలో జరిగిన ఈ కార్యక్రమంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా దిన్నుపాటి గ్రామ పెద్దలు యువత మాట్లాడుతూ డాక్టర్ అంబేద్కర్ దేశానికి అందించిన రాజ్యాంగం ప్రతి భారతీయుడి హక్కులను కాపాడే మహాగ్రంథమని పేర్కొన్నారు. అణగారిన వర్గాలకు సామాజిక న్యాయం, సమాన హక్కులు, విద్యా అవకాశాలు కల్పించేందుకు అంబేద్కర్ జీవితాంతం పోరాడారని గుర్తు చేశారు. ఆయన చూపిన మార్గం సమాజ అభివృద్ధికి దిక్సూచిగా నిలిచిందని, యువత విద్యను ఆయుధంగా తీసుకుని ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. అంబేద్కర్ ఆశయాలు సమానత్వం, సోదరభావం, రాజ్యాంగ విలువలను ప్రతిబింబిస్తాయని, ప్రతి ఒక్కరూ వాటిని ఆచరణలో పెట్టాలని వక్తలు సూచించారు. ఈ వేడుకల్లో గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## గోదావరి-శబరి నదుల్లో కార్యకలాపాలకు నిషేధం

### - ప్రాణాపాయం దృష్ట్యా వి.ఆర్.పురం పోలీసుల హెచ్చరిక

**వరరామచంద్రపురం, ఏప్రిల్ 14 (ప్రజా ప్రతిభ):**

వి.ఆర్.పురం మండల ప్రజలకు పోలీస్ శాఖ కీలక హెచ్చరిక జారీ చేసింది. గోదావరి, శబరి నదుల్లో స్నానాలు చేయడం, బట్టలు ఉతకడం, పార్టీలు నిర్వహించడం వంటి కార్యకలాపాలు పూర్తిగా నిషేధమని స్పష్టం చేసింది. నదుల్లో లోతైన గుంటలు, బండరాళ్లు ఉండడం వల్ల ప్రాణాపాయం తీవ్రంగా ఉండే అవకాశం ఉందని పోలీసులు తెలిపారు. ఇటువంటి చర్యలు చట్టపరంగా నేరమని హెచ్చరించారు.మండల ప్రజలంతా పోలీస్ శాఖ సూచనలు పాటించి, తమ ప్రాణాలను కాపాడుకోవాలని విజ్ఞప్తి చేశారు.




## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలు ఆదర్శనీయం

### - బిజెపి నగర అధ్యక్షులు కే దయాకర్




**నెల్లూరు బ్యూరో ఏప్రిల్ 14(ప్రజా ప్రతిభ):**

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలు దేశానికి ఆదర్శనీయమని గూడూరు బిజెపి నగర అధ్యక్షులు కే దయాకర్ పేర్కొన్నారు. మంగళవారం గూడూరు పట్టణంలో బిజెపి నగర అధ్యక్షులు దయాకర్ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా స్థానిక పాత బస్టాండ్ వద్ద ఎన్టీఆర్ కాంప్లెక్స్ నందు ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం నగర బిజెపి అధ్యక్షులు కే దయాకర్, బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు, శివాలయం చైర్మన్ ఆరికట్ల బాలకృష్ణ నాయుడులు మాట్లాడుతూ భారతదేశంలో ప్రజాస్వామ్య పరిరక్షణకు సామాజిక ఆర్థిక రాజకీయ సమానత్వాన్ని కల్పించేందుకు రాజ్యాంగ రచించి భారత రాజ్యాంగ పితగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అన్నారు. ఈ కార్యక్రమంలో గూడూరు పట్టణ బిజెపి ఉపాధ్యక్షులు ఐ సురేష్ బాబు గుమ్మడి శ్రీనివాస్ యాదవ్ బల్లి ప్రభాకర్ కోశాధికారి సిహెచ్ నిరంజన్ యువమోర్చా అధ్యక్షులు సిహెచ్ శివ ఓబీసీ అధ్యక్షులు కటికల సురేష్ మహిళా మోర్చా అధ్యక్షులు వేమా బాలామణి ఎస్సీ 3 అధ్యక్షులు డాక్టర్ మధుసూదన్ శోభన్ బిజెపి కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## దువ్వూరు జనార్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో రాజ్యాంగ నిర్మాత జయంతి వేడుకలు



**వాకాడు ఏప్రిల్ 14 ప్రజా ప్రతిభ**

తిరుపతి జిల్లా వాకాడు: భారత రాజ్యాంగ నిర్మాత,మాజీ న్యాయశాఖ మంత్రి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఈరోజు కావడంతో టిడిపి యువ నాయకుడు, కల్లూరు పంచాయతీ టిడిపి ఇన్చార్జి దువ్వూరు జనార్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో రాజ్యాంగ నిర్మాత జయంతి వేడుకలు అత్యంత ఘనంగా జరిగాయి. కల్లూరు సచివాలయంలో దువ్వూరుజనార్ధన్ రెడ్డి, గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారి, డిప్యూటీ తాసిల్దార్ మహమ్మద్ రఫీ లు కలిసి ఆ మహనీయుడి చిత్రపటానికి పూలమాలవేసి, ఘనంగా నివాళులర్పించారు. ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రామ సచివాలయ సిబ్బంది,దళిత సంఘ నాయకుడు కేశవులు, పలువురు దళిత యువత నాయకులు, గ్రామ పెద్దలు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆ మహనీయుడి జయంతినీ ఘనంగా నిర్వహించిన టిడిపి అరుణ్



**వాకాడు ఏప్రిల్ 14 ప్రజా ప్రతిభ**

తిరుపతి జిల్లావాకాడు: మండల పరిధిలోని ఎర్రగాటి పల్లి పంచాయతీ పరిధిలోని బుర్ర వారి పాలెం దళితవాడలో ఈరోజు పండగ వాతావరణం నెలకొన్నది, ఈ దినం రాజ్యాంగ నిర్మాత, మాజీ న్యాయ శాఖ మంత్రి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జన్మదినం కావడంతో హ్యాట్రిక్ సర్పంచ్,టిడిపి సీనియర్ నాయకుడు దివంగత పంటరంగం కళ్యాణ్ కుమారుడు పంటరంగం అరుణ్ నేతృత్వం లో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. రాజ్యాంగ నిర్మాత విగ్రహానికి పూలమాలవేసి, ఘనంగా నివాళులర్పించి, అనంతరం క్షీరాభిషేకం తన అనుచరులు,అభిమానులు, ఆ మహనీయుడి అభిమానుల సమక్షంలో చేశారు. అనంతరం విద్యార్థిని విద్యార్థులకు విద్యా సామాగ్రి పంపిణీ చేశారు. రాజ్యాంగ నిర్మాత జన్మదిన భారీ కేకును కట్ చేసి అందరికీ పంచిపెట్టి తన సంతోషాన్ని వ్యక్తం చేశారు.తన స్వీయ పర్యవేక్షణలో భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించి, కార్యక్రమానికి విచ్చేసిన వారికి తన చేతుల గుండా ఆహారం అందించారు. రాజ్యాంగ నిర్మాత సేవలను కొనియాడారు. చిరస్మరణీయంగా ఆయనజన్మదినం పంటరంగం అరుణ్ నిర్వహించారు.

# ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు

**శాంతిపురం,ఏప్రిల్ 14 (ప్రజా ప్రతిభ):**
మండల వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాలు మరియు గ్రామాలలోని ప్రజలు డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను మంగళవారం స్థానిక మండల సచివాలయం నందు ఏర్పాటు చేసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ఎదుట మండల దళిత నాయకులు ఏర్పాటుచేసిన అంబేద్కర్ చిత్రపటానికి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతిని పురస్కరించుకుని అంబేద్కర్ చిత్రపటానికి ప్రజా ప్రతినిధులు,దళిత నాయకులు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.జై భీమ్,జై భీమ్ అంటూ నినాదాలతో హోరెత్తించారు.కేక్ కట్ చేసి బాణసంచా కాల్చారు.ఈ సందర్భంగా పలువురు దళిత నాయకులు,ప్రజా ప్రతినిధులు మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలను స్మరించుకుంటూ సమ సమాజ స్థాపనకై దేశ ప్రజల కోసం భారత రాజ్యాంగ నిర్మాత,భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చేసిన కృషిని ప్రతి ఒక్క పౌరుడు గుర్తుంచుకోవాలన్నారు.ఆ మహానుభావుని దేశ సేవను స్మరించుకుంటూ దళిత అభ్యుదయానికి అందరం పునరంకితమవుదామన్నారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ శాంతిపురం మండల అధ్యక్షుడు నందిగం ఉదయ్ కుమార్,శాంతిపురం సొసైటీ అధ్యక్షుడు గోపాల్, మండల తహశీల్దారు ప్రకాష్ బాబు,దళిత ఉద్యమ నేత దేవరాజు మాదిగ,భారతీయ అంబేద్కర్ సేన స్టేట్ సెక్రటరీ



బాలకృష్ణ,మండల డెవలప్మెంట్ సీనియర్ అసిస్టెంట్ శంకర్ ప్రభుత్వ అధికారులు పెద్ద ఎత్తున నాయకులు,కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## మఠంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు



**శాంతిపురం,ఏప్రిల్ 14 (ప్రజాప్రతిభ):**
మండల పరిధిలోని మఠం గ్రామపంచాయతీ మఠం గ్రామంలో మంగళవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి పురస్కరించుకొని మఠం గ్రామస్తులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.కుప్పం-పలమనేరు జాతీయ రహదారి వద్ద ఏర్పాటుచేసిన భారత రాజ్యాంగ నిర్మాత,భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ చిత్రపటం మరియు విగ్రహానికి గ్రామస్తులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి ప్రజలకు పంచిపెట్టారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ అంబేద్కర్ కలలుగన్న సమ సమాజాన్ని సాధించుకుందామన్నారు. భారత రాజ్యాంగ నిర్మాతగా,స్వతంత్ర భారత తొలి న్యాయశాఖ మంత్రిగా,స్వాతంత్ర ఉద్యమ వీరుడిగా,ఆధునిక భారత సమాజ నిర్మాణానికి పునాదులు వేశారని గుర్తు చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో జయపాల్, ఎ.మంజునాథ్,ఎ.రవి, ప్రభాకర్,మఠం గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ ఎం.మురళి,కె.శంకరప్ప,శ్రీనివాసులు,మఠం గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు



**శాంతిపురం,ఏప్రిల్ 14 (ప్రజా ప్రతిభ):**
భారత రాజ్యాంగ శిల్పి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను మంగళవారం రాళ్ళబూదుగూరు పోలీస్ స్టేషన్‌లో ఘనంగా జరుపుకున్నారు.డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని రాళ్ళబూదుగూరు పోలీస్ స్టేషన్ లో ఏర్పాటుచేసిన అంబేద్కర్ చిత్రపటానికి ఎస్సై ఐ.నరేష్ పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూసమానత్వం, సామాజిక న్యాయం మరియు రాజ్యాంగ పరిరక్షణ కోసం డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ గారు చేసిన సేవలు దేశానికి చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరించడంతో పాటు సమాజ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



**నెల్లూరు బ్యూరో ఏప్రిల్ 14(ప్రజా ప్రతిభ):**
దేశంలోని ప్రజలందరూ అభివృద్ధి చెందాలని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగంలో అనేక హక్కులు కల్పించారని ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ సహకరించాలని గూడూరు రైల్వే స్టేషన్ సూపర్డెంట్ వెంకటేశ్వరరావు వెల్లడించారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా గూడూరు పట్టణంలోని రైల్వే స్టేషన్లో ఆల్ ఇండియా ఎస్సీ ఎస్టీ రైల్వే ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉద్యోగులు కార్మికులు రైల్వే స్టేషన్ నుండి టవర్ క్లాక్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు కార్యాలయం వద్ద రక్తదాన శిబిరం ఏర్పాటు చేసి రక్తదానం చేశారు. నిరంతరం ఎండలో విధులు నిర్వహించే వారికి ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో స్టేషన్ సూపర్డెంట్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మనదేశంలో ఉన్న పేద ప్రజలందరూ అభివృద్ధి చెందాలని ఎన్నో హక్కులు తీసుకువచ్చారని గుర్తు చేశారు. ఆర్థిక వ్యవస్థ పటిష్టంగా ఉండేందుకు ఆర్బిఐ వ్యవస్థను తీసుకువచ్చారని అన్నారు. అ మహనీయుడి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు ఈ కార్యక్రమంలో దాశరధి కృష్ణ ,వెంకటేశ్వర్లు, గోపి, తదితరులు పాల్గొన్నారు.

## బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సంబరాలు



**నెల్లూరు బ్యూరో ఏప్రిల్ 14(ప్రజా ప్రతిభ):**
భారత రాజ్యాంగ నిర్మాత, నవభారత నిర్మాణానికి దిశానిర్దేశం చేసిన మహనీయుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు చిట్టమూరు మండలం, సోముసముద్రం అగ్రహారం గ్రామంలో సోమవారం అత్యంత వైభవంగా జరిగాయి. సోముసముద్రం అంబేద్కర్ యువత ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమాలతో గ్రామమంతా పండుగ వాతావరణం నెలకొంది. ఈ వేడుకలకు చిట్టమూరు పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ నాగరాజు, ప్రముఖ పాత్రికేయులు ఎంబేటి పోలయ్య ముఖ్య అతిథులుగా హాజరై, అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం గ్రామస్తులు, యువత మధ్య కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు.?ఈ సందర్భంగా ఎస్ఐ నాగరాజు మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత ఆశయ సాధనే యువత లక్ష్యం కావాలని పిలుపునిచ్చారు. కులమతాలకు అతీతంగా అందరూ సమానత్వంతో బ్రతకాలని రాజ్యాంగం అందించిన గొప్ప వ్యక్తి అంబేద్కర్ అని, న్యాయవాదిగా, ఆర్థికవేత్తగా, సామాజిక విప్లవకారుడిగా ఆయన సేవలు వెలకట్టలేనివని కొనియాడారు. ముఖ్యంగా అంటరానితనం నిర్మూలనకు ఆయన చేసిన కృషి ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. సీనియర్ జర్నలిస్ట్ ఎంబేటి పోలయ్య మాట్లాడుతూ బాబాసాహెబ్ ఆశయాలను కేవలం స్మరించుకోవడమే కాకుండా, వాటిని నిజజీవితంలో ఆచరించాలని ఆకాంక్షించారు.
?జయంతి వేడుకల సందర్భంగా గ్రామంలో నిర్వహించిన వివిధ పోటీలు అందరినీ ఆకట్టుకున్నాయి. మహిళలకు నిర్వహించిన ముగ్గుల పోటీలు, యువతకు నిర్వహించిన క్రికెట్ మరియు ఇతర క్రీడా పోటీలు ఎంతో సందడిగా సాగాయి. పోటీల్లో ప్రతిభ కనబరిచిన విజేతలకు అతిథుల చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. అనంతరం గ్రామంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంతో ఈ సంబరాలు ముగిశాయి. ఈ కార్యక్రమంలో సోముసముద్రం అంబేద్కర్ యువత సభ్యులు, గ్రామ పెద్దలు, మహిళలు, పోలీస్ సిబ్బంది మరియు భారీ సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీ అయ్యప్ప స్వామి విషు పూజ, కార్యక్రమం

**వెంకటగిరి, ఏప్రిల్ 14(ప్రజా ప్రతిభ ):**
వెంకటగిరి పట్టణంలోని మల్లమ్మ గుడి వీధిలోని శ్రీ ధర్మ శాస్త అయ్యప్ప స్వామి దేవస్థానంలో మంగళవారం ఉదయం విషు పూజ కార్యక్రమం అర్చకులు మణికంఠ స్వామి, ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ఉదయం 6గంటలకు సుప్రభాతం,అభిషేకములు,8గంటలకు గణపతి హోమం,8గంటలకు నవగ్రహ శాంతి పూజలు,తీర్థ ప్రసాద వినియోగం జరిగింది.అలాగే మధ్యాహ్నం 12గంటలకు అన్నదాన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో భక్తులు విశేష సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించి తీర్థ ప్రసాదములు స్వీకరించడం జరిగింది.



## అణగారిన వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్

### - బీజేపీ నేత పామంజి కృష్ణయ్య.



**నెల్లూరు బ్యూరో ఏప్రిల్ 14(ప్రజా ప్రతిభ):**
భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయ సాధనే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని భారతీయ జనతా పార్టీ (బిజెపి) రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పామంజి కృష్ణయ్య పిలుపునిచ్చారు. వాకాడు మండలంలోని కల్లూరు కొత్తపాలెం గ్రామంలో అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన గ్రామంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.?అనంతరం ఆయన మాట్లాడుతూ.. అంబేద్కర్ ప్రపంచ మేధావి అని, అణగారిన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని కొనియాడారు. దేశంలోని ప్రతి పౌరుడికి కులమతాలకు అతీతంగా సమాన హక్కులు కల్పించిన ఘనత ఆయనకే దక్కుతుందని స్పష్టం చేశారు. సమ సమాజ స్థాపన కోసం అంబేద్కర్ తన జీవితాంతం పరితపించారని, నేడు మనం అనుభవిస్తున్న స్వేచ్ఛా ఫలాలు ఆయన రాజ్యాంగం ద్వారా కల్పించిన భిక్షేనని పేర్కొన్నారు. అంబేద్కర్ చూపిన బాటలో నడుస్తూ, ఆయన ఆశయాలను గౌరవించడమే మనం ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అని కృష్ణయ్య ఉద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, గ్రామస్తులు మరియు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## టిడిపి నాయకుల ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు



**వాకాడు ఏప్రిల్ 14 ప్రజా ప్రతిభ**
తిరుపతి జిల్లా వాకాడు: వాకాడు లోని టిడిపి నాయకులు సీనియర్ టిడిపి నాయకుడు సన్నారెడ్డి విజయ శేఖర్ రెడ్డి, టిడిపి మండలాధ్యక్షుడు దువ్వూరు మధుసూదన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కృష్ణమూర్తి, తదితరులు వాకాడులో ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి, ఘనంగా నివాళులర్పించారు. ఆ మహనీయుడు జన్మదినం సందర్భంగా జన్మదిన కేకును కట్ చేసి తమ అభిమానాన్ని,సంతోషాన్ని వ్యక్తపరిచారు. స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్సై నిఖిల్ బాబు ఆధ్వర్యంలో జరిగిన అంబేద్కర్ జయంతి వేడుకల్లో టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు దువ్వూరు మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు.

## జంక్ ఫుడ్ ఆహారం ద్వారా కలిగే నష్టాలపై అవగాహన...



**వెంకటగిరి, ఏప్రిల్ 14(ప్రజా ప్రతిభ ):**
8వ రాష్ట్రీయ పోషణ పక్వాలో భాగంగా ఏప్రిల్ 9నుండి 23వరకు కార్యక్రమాలు జరుగుతాయాని అంగన్వాడీ సి. డి . పి. వో శంషాద్ బేగం తెలిపారు. ఇందులో భాగంగా మంగళవారం వెంకటగిరి మండలం కుర్జాగుంట, కె -ఉప్పర పల్లి గ్రామాల్లో పోషణ పక్వాడా కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో సి. డి . పి. వో శంషాద్ బేగం మాట్లాడుతూ తల్లులకు బిడ్డల సంరక్షణ, గర్భిణీ స్త్రీలు తీసుకోవలసిన పౌష్టిక ఆహారంపై అవగాహనా కల్పించడం జరిగింది. పిల్లలకు ఆహార విషయంలో జాగ్రత్తలు పాటించాలని,జంక్ ఫుడ్ ఆహారం ద్వారా కలిగే నష్టాలను వివరించడం జరిగింది . తల్లి బిడ్డ పుట్టిన ఆరు నెలల వరకు తల్లి పలు మాత్రమే ఇవ్వాలన్నారు. తరువాత మాత్రమే అనుబంధ పోషక ఆహారం ఇవ్వాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీలు, గ్రామస్తులు, తల్లులు పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు



**నెల్లూరు బ్యూరో ఏప్రిల్ 14(ప్రజా ప్రతిభ):**
భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు వాకాడు మండల కేంద్రంలో మంగళవారం అత్యంత వైభవంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద వాకాడు మండల తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు ఇంగిలాల బుజ్జిగేంద్ర మరియు గూడూరు నియోజకవర్గ తెలుగు యువత అధికార ప్రతినిధి మీజూరు ధనంజయ్ ముఖ్య అతిథులుగా పాల్గొని, విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.?ఈ సందర్భంగా ఇంగిలాల బుజ్జిగేంద్ర మాట్లాడుతూ, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కేవలం ఒక కులానికో, వర్గానికో పరిమితమైన వారు కాదని, ఆయన యావత్ భారతదేశం గర్వించదగ్గ మహనీయుడని కొనియాడారు. ప్రపంచంలోనే అతిపెద్ద లిఖిత రాజ్యాంగాన్ని దేశానికి అందించి, అణగారిన వర్గాల తలరాతను మార్చిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. ఆయన ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని సమాజంలో సమానత్వం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, బాబాసాహెబ్ చూపిన మార్గంలో నడవడమే మనం ఆయనకు అందించే నిజమైన నివాళి అని ఆయన పేర్కొన్నారు.?అనంతరం మీజూరు ధనంజయ్ మాట్లాడుతూ, దేశం గర్వించదగ్గ గొప్ప మేధావి అంబేద్కర్ అని, ఆయన ఇచ్చిన 'చదువుకో, సంఘటితమవ్వు, పోరాడు' అన్న పిలుపు నేటి యువతకు నిత్య స్ఫూర్తిదాయకమని అన్నారు. తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగానే నడుచుకుంటుందని, బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం తమ పార్టీ నిరంతరం కట్టుబడి ఉంటుందని స్పష్టం చేశారు. అంబేద్కర్ కల్పించిన హక్కులను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత నేటి పౌరులందరిపై ఉందని ఆయన ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్యకర్తలు మరియు స్థానికులు పాల్గొన్నారు.

## 16న జీకేవిధి లో గ్రామసభ నిర్వహణ

**గూడెంకొత్తవీధి, ఏప్రిల్ 14 ప్రజా ప్రతిభ**
ఈనెల 16న జీకే వీధి పంచాయతీ కేంద్రంలో గ్రామసభ నిర్వహిస్తున్నట్లు పంచాయతీ కార్యదర్శి పంద్ర పాల్ తెలిపారు. మంగళవారం ఆయన ఎందుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా పంచాయతీల్లో గ్రామసభల నిర్వహణ చేపట్టాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. అయితే పంచాయతీ ప్రజల నిర్ణయం మేరకు ఈనెల 16న గురువారం ఈ గ్రామసభను నిర్వహించేందుకు చర్యలు తీసుకున్నట్లు పేర్కొన్నారు. మండలంలోని అన్ని గ్రామాలకు చెందిన గిరిజనులు సమస్యలను గ్రామసభలో తెలియజేయాలన్నారు. ఆ సమస్యలను తీర్మానం చేసి వీలైనంత త్వరగా పరిష్కారం చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ గ్రామ సభను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.



# అంబేద్కర్ జయంతి వేళ గురుకులానికి మెగా చేయూత

**- రామకుప్పం పాఠశాలను దత్తత తీసుకున్న మెగా సంస్థ**

**- విద్యార్థుల భవిష్యత్తుకు కొత్త దిశ**

చిత్తూరు/రామకుప్పం, ఏప్రిల్ 14 (ప్రజా ప్రతిభ)

రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా రామకుప్పం మండలంలోని బి.ఆర్. అంబేద్కర్ గురుకుల పాఠశాల అభివృద్ధికి నూతన అధ్యాయం ప్రారంభమైంది. ప్రముఖ పారిశ్రామిక సంస్థ మెగా ఇంజనీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ ఈ పాఠశాలను దత్తత తీసుకుని ఆధునిక వసతులతో అభివృద్ధి చేయడానికి ముందుకు రావడం విశేషం. ఈ చొరవను చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు అభినందిస్తూ, సమాజంలో విద్యా అభివృద్ధికి ఇది ఆదర్శప్రాయమైన కార్యక్రమమని పేర్కొన్నారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, మెగా సంస్థ ప్రతినిధి ఎం.జి.వి.కే. భాను (విరమణ పొందిన ఐఏఎస్ అధికారి), కాడా ప్రాజెక్ట్ డైరెక్టర్ వికాస్ మర్మత్, ప్రభుత్వ విప్ మరియు ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ పి.ఎస్. మునిరత్నం, పీకేఎం యూడీఏ చైర్మన్ డాక్టర్ సురేష్ బాబు తదితరులు పాల్గొని అంబేద్కర్ చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎం.జి.వి.కే. భాను మాట్లాడుతూ, సంస్థ కేవలం సంస్థాగత బాధ్యత నిధులతో భవనాల నిర్మాణం మాత్రమే కాకుండా, విద్యార్థుల ప్రవర్తనలో మార్పు తీసుకురావడమే ప్రధాన లక్ష్యమని తెలిపారు. విద్యార్థుల ఆలోచనా విధానాన్ని మెరుగుపరచి, క్రమశిక్షణతో కూడిన విద్య అందించడం ద్వారా వారిని ఉన్నత స్థాయికి తీసుకెళ్లేందుకు కృషి చేస్తామని చెప్పారు. అంబేద్కర్ జయంతి రోజునే ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం పట్ల అధికారులు, ప్రజాప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు.



పాఠశాలలో మౌలిక వసతుల అభివృద్ధితో పాటు విద్యార్థుల సమగ్ర వికాసానికి మెగా సంస్థ ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుందని తెలిపారు.

## దండికుప్పంలో అంబేద్కర్ జయంతి జయభేరి

**- పుష్ప పల్లకిలో ఊరేగింపు... "జై భీమ్" నినాదాలతో మార్మోగిన గ్రామం**

**- సమసమాజం సాధిద్దాం -- నాయకుల పిలుపు**



దండికుప్పం, ఏప్రిల్ 14 (ప్రజా ప్రతిభ):

మండల పరిధిలోని దండికుప్పం ఎస్సీ కాలనీలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించబడ్డాయి. గ్రామం మొత్తం ఉత్సాహభరిత వాతావరణంలో మునిగిపోయింది. ఈ సందర్భంగా భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటం, విగ్రహానికి గ్రామస్తులు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి ప్రజలకు పంచిపెట్టారు. ఇందులో భాగంగా అంబేద్కర్ చిత్రపటాన్ని పుష్ప పల్లకిలో అలంకరించి పలక వాయిద్యాల నడుమ ఊరేగింపు నిర్వహించారు. "జై భీమ్... జై భీమ్" నినాదాలతో గ్రామం మార్మోగింది. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ... అంబేద్కర్ కలలుగన్న సమసమాజాన్ని సాధించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. భారత రాజ్యాంగ నిర్మాతగా, స్వతంత్ర భారత తొలి న్యాయశాఖ మంత్రిగా, స్వాతంత్ర్య ఉద్యమ వీరుడిగా అంబేద్కర్ చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో జె. చక్రపాణి రెడ్డి, ఎల్. ఏకాంత్ రెడ్డి, జె. సురేష్ రెడ్డి, ముని రెడ్డి, యుగంధర్ రెడ్డి, దళిత నాయకులు, బహుజన సేన మండల యూత్ అధ్యక్షులు శ్రీనాథ్ బాబు, నారాయణప్ప, కె. తిప్ప స్వామి, శ్రీనివాసులు, జగదీష్, శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

**- విద్యార్థుల్లో రాజ్యాంగ విలువలపై అవగాహన కార్యక్రమాలు**

**- వ్యాసరచన, క్రీడా పోటీలతో కళాశాలలో పండగ వాతావరణం**






వాకాడు, ఏప్రిల్ 14 (ప్రజా ప్రతిభ):

తిరుపతి జిల్లా వాకాడులోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ కిషోర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం విద్యార్థుల్లో చైతన్యం నింపింది. ఈ సందర్భంగా విద్యార్థులకు చిన్న వయస్సు నుంచే దేశభక్తి, రాజ్యాంగ విలువలు తెలియాలనే ఉద్దేశంతో అంబేద్కర్ జీవిత చరిత్ర, రాజ్యాంగ స్ఫూర్తిపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. అలాగే గేమ్స్ అండ్ స్పోర్ట్స్ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. కళాశాల ఆవరణమంతా పండగ వాతావరణంలో మునిగిపోయింది. అనంతరం ప్రిన్సిపాల్, అధ్యాపకులు, విద్యార్థులు కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా అధ్యాపకులు మాట్లాడుతూ... అంబేద్కర్ సిద్ధాంతాలు ప్రతి విద్యార్థికి మార్గదర్శకమని, వాటిని ఆచరణలో పెట్టాలని సూచించారు.

## సిరివెళ్ల ఎంపీడీఓకు షోకాజ్ నోటీసు

నంద్యాల,ఏప్రిల్ 14, (ప్రజా ప్రతిభ )




నంద్యాల జిల్లాలో పీజీఆర్ఎస్ ఫిర్యాదుల పరిష్కారంపై నిర్లక్ష్యం వహించిన అధికారులపై కలెక్టర్ రాజకుమారి గణియా కఠిన చర్యలకు శ్రీకారం చుట్టారు. ఈ నేపథ్యంలో 10 మంది ఎమ్మార్వోలు, 10 మంది ఎంపీడీవోలకు షోకాజ్ నోటీసులు జారీ చేసినట్లు సమాచారం. ఈ జాబితాలో సిరివెళ్ల మండల ఎంపీడీఓ శివ మల్లేశ్వరప్ప కూడా ఉన్నారు. ఆయనపై పలు ఆరోపణలు ఉన్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా పీజీఆర్ఎస్‌లో వచ్చిన ఫిర్యాదులపై తప్పుడు ఎండోర్స్‌మెంట్ ఇవ్వడం, అలాగే పనుల నిర్వహణలో నిర్లక్ష్యం వహించడం వంటి అంశాలపై ఉన్న ఫిర్యాదులను సీరియస్‌గా తీసుకున్న సీఎంఓ కార్యాలయం స్పందించినట్లు సమాచారం.
ఈ క్రమంలో ఏప్రిల్ 13 నుంచి 20 లోపు సంబంధిత అధికారులకు షోకాజ్ నోటీసులు జారీ చేసి వివరణ కోరనున్నట్లు తెలుస్తోంది. విధుల్లో నిర్లక్ష్యం, బాధ్యతారాహిత్యం ప్రదర్శించిన అధికారులపై కఠిన చర్యలు తీసుకునే దిశగా జిల్లా యంత్రాంగం ముందుకు సాగుతున్నట్లు తెలుస్తోంది.సిరివెళ్ల ఎంపీడీఓపై చర్యలు తీసుకునే అవకాశం ఉందన్న వార్త స్థానికంగా చర్చనీయాంశంగా మారింది.

## అంబేద్కర్ ఆశయాలను పాటిద్దాం

నంద్యాల, ఏప్రిల్ 14,(ప్రజా ప్రతిభ )

నంద్యాల టౌన్ 38వ వార్డు వై.యస్.ఆర్ నగర్ నందు 135వ అంబేత్కర్ జయంతి సందర్భంగా మున్సిపల్ ఆఫీస్ ఆవరణంలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించిన బేడా బుడగజంగాల అధికార ప్రతినిధి,38వ వార్డు వై.యస్.ఆర్. నగర్ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి తాటికొండ బుగ్గరాముడు. ఈ కార్యక్రమంలో బుగ్గరాముడు మాట్లాడుతూ ఆనాడు బడుగు బలహీన వర్గాలకోసం డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ గారు రాజ్యాంగాన్ని రచించక పోయింటే ఈరోజు దళితకు సముచిత న్యాయం జరిగేది కాదు అని ఆయన అన్నారు. ఈనాడు దళితలకు ప్రాధాన్యత ఇస్తున్నారు అంటే అది కేవలం అంబేద్కర్ గారి పుణ్యమే అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు కార్యకర్తలు దళితలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# అంబేద్కర్ కు నివాళులర్పించిన లయన్స్ క్లబ్, కళారాధన

**- సామాజిక న్యాయ పోరాట యోధుడు డాక్టర్ అంబేద్కర్: డాక్టర్ రవి కృష్ణ**

**- నంద్యాల పురపాలక కార్యాలయంలో మంత్రి**

**ఫరూక్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ చేయడం హర్షనీయం: డాక్టర్ రవి కృష్ణ**

**అంబేద్కర్ జీవితం నిరంతర స్ఫూర్తిదాయకం**

**: లయన్స్ క్లబ్ అధ్యక్షులు సోమేసుల నాగరాజు**



నంద్యాల, ఏప్రిల్ 14,(ప్రజా ప్రతిభ )

మంగళవారం భారతరత్న బాబాసాహెబ్ డాక్టర్ భీమ్ రావు అంబేద్కర్ 135 వ జయంతి సందర్భంగా స్థానిక కళారాధన కార్యాలయంలో నంద్యాల లయన్స్ క్లబ్, కళారాధన తరపున అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. నంద్యాల లయన్స్ క్లబ్ అధ్యక్షులు సోమేసుల నాగరాజు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఐఎంఏ జాతీయ కేంద్ర కమిటీ సభ్యులు, రాష్ట్ర ఐఎంఏ మాజీ అధ్యక్షులు, కళారాధన ప్రధాన కార్యదర్శి డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత, సామాజిక న్యాయ పోరాట యోధుడు, భారతరత్న బాబాసాహెబ్ డాక్టర్ భీమ్ రావ్ అంబేద్కర్ ప్రపంచంలోనే అతిపెద్ద లిఖిత రాజ్యాంగాన్ని రూపొందించిన మేధావి అని కొనియాడారు. సామాజిక సమానత్వం కోసం జీవితాంతం పోరాటం చేశారని అన్నారు. విద్యను అభ్యసించు, ఉద్యమించు, నిర్వహించు అని ఉద్యమ నినాదం ఇచ్చారని, కార్మికుల హక్కుల కోసం, మహిళలకు ఆస్తి హక్కు కల్పించడానికి కృషి చేశారనీ,బాబా సాహెబ్ అంబేద్కర్ మనకు కేవలం రాజ్యాంగం మాత్రమే ఇవ్వలేదు,ఆత్మగౌరవంతో తలెత్తుకుని బతికే ధైర్యం ఇచ్చారనీ, ఆయన కోరుకున్న సమ సమాజాన్ని నిర్మించడానికి మన వంతు కృషి చేయడమే ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అని అన్నారు. ఈరోజు నంద్యాల పట్టణ నడిబొడ్డులో పురపాలక కార్యాలయంలో రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు అంబేద్కర్ విగ్రహం ఆవిష్కరించడం హర్షనీయమని, అంబేద్కర్ విగ్రహం ప్రతి ఒక్కరిలో స్ఫూర్తి నింపుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నంద్యాల లయన్స్ క్లబ్ అధ్యక్షులు సోమేసుల నాగరాజు, కోశాధికారి అమిదేల జనార్ధన్, సభ్యులు మేడం చంద్రశేఖర్, రామయ్య, కళారాధన సభ్యులు నారాయణరెడ్డి, పృద్వి, కార్యాలయ కార్యదర్శులు మధు, సూర్య పాల్గొన్నారు.

# నిస్వార్థ ప్రజా సేవకు నిలువెత్తు సాక్ష్యం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్

**- సమ సమాజ నిర్మాత...యువతకు స్ఫూర్తి ప్రదాత**

**- దళిత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్**

**- మాల మహానాడు ఆధ్వర్యంలో 135 వ జయంతి వేడుకలు**

**- ర్యాలీలో భారీగా పాల్గొన్న మాల మహానాడు నాయకులు**

**- పాత్రికేయులకు మెమొంటో, శాలువాతో సన్మానం, 500 మందికి భోజన వసతి ఏర్పాటు**



నందికొట్కూరు, ఏప్రిల్ 14, (ప్రజా ప్రతిభ):

స్వతంత్ర భారతావని సమద్ధరణ, సర్వ సమానత్వం కోసం తన ప్రణాళికలను రాజ్యాంగంలో పొందుపరిచిన రాజ్యాంగ దిక్సూచి నిస్వార్థ ప్రజాసేవకు నిలువెత్తు సాక్ష్యం డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ అని నందికొట్కూరు మాల మహానాడు తాలుకా అధ్యక్షుడు పబ్బతి శివప్రసాద్ పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలోని స్థానిక భరత్ కాంప్లెక్స్ నందు ఉన్న మాల మహానాడు కార్యాలయం నుండి మిడుతూరు రోడ్డు సమీపంలో గల ఉన్న అంబేద్కర్ విగ్రహం వరకు తాలూకా మాల మహానాడు కమిటీ ఆధ్వర్యంలో డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి వేడుకల సందర్భంగా భారీగా ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నందికొట్కూరు మాల మహానాడు తాలూకా అధ్యక్షుడు పబ్బతి శివప్రసాద్ మాట్లాడుతూ భారతదేశంలో సామాజిక రాజకీయ ఆర్థిక సాంఘిక సంక్షేమ హక్కుల రక్షణ చట్టంలో ప్రతి పౌరుడికి రాజ్యాంగం ద్వారా హక్కులు కల్పించారన్నారు. మానవ హక్కుల పరిరక్షకుడు సాంఘిక సమాధులపై పోరాడి విజయం సాధించిన ధీరుడు అన్నారు. మూఢచారాల నిచ్చెన మెట్ల కుల వ్యవస్థపై పోరాడి మనుధర్మ శాస్త్రాన్ని కాల్చివేసి , సమ సమాజ స్థాపనకు బౌద్ధ మతం స్వీకరించిన కలియుగ శక పురుషుడు అన్నారు. బోధించు, పోరాడు, సమీకరించు నినాదాలతో దళితుల చైతన్యం తెచ్చి రాజ్యాంగ రచన ద్వారా భారతీయ సమాజానికి స్వేచ్ఛ సమానత్వాలు ప్రసాదించిన మహా మనిషి డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ అని తెలిపారు.సమ సమాజ నిర్మాత...యువతకు స్ఫూర్తి ప్రదాత..దళిత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్ అన్నారు. అనంతరం మాల మహానాడు కార్యాలయంలో అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలకు సహకరించిన దాతలకు పూలమాలవేసి శాలువ కప్పి అంబేద్కర్ చిత్రపటం తో కూడిన జ్ఞాపికను అందజేశారు. అంతేకాక నందికొట్కూరు నియోజవర్గంలో పనిచేస్తున్న పాత్రికేయలకు సైతం మాల మహానాడు కమిటీ ఆధ్వర్యంలో పూలమాలవేసి శాలువా కప్పి జ్ఞాపికను అందజేశారు. అనంతరం మాల మహానాడు ఆధ్వర్యంలో దాదాపు 500 మందికి భోజనం వసతి కల్పించారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు తాలూకా ఉపాధ్యక్షులు నల్లమల్ల పుల్లన్న, నందికొట్కూరు మాల మహానాడు సీనియర్ నాయకులు దామోరాకుల రాజు, మాల మహానాడు సలహాదారుడు సగినేల భక్షాలు, కొత్తపల్లె మాల మహానాడు నాయకులు కదిరి సునీల్, నందికొట్కూరు మాల మహానాడు నాయకులు పాలమర్రి నాగరాజు, అమర్ సొసైటీ అధ్యక్షులు చెరుకు రవికుమార్, మిడుతూరు మాల మహానాడు నాయకులు దావీదు, పాములపాడు మాల మహానాడు నాయకులు కలబండి బాలస్వామి , వామపక్ష నాయకుడు తాటిపాటి అయ్యన్న ప్రాతకోట లాజరేస్, సీనియర్ పాత్రికేయులు నాగన్న, నల్లమల స్వాములు, సగినేల నాగరాజు, పగడం సద్గురుడు, మైలా శేషు , మూర్తాటి సుబ్బన్న , శీలం ఆంజనేయులు ,పెరుమాళ్ళ ఉశేనాలం,కుమారు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సూర్య ఘర్ యోజన ఉత్సవ పథకం

నంద్యాల, ఏప్రిల్ 14,(ప్రజా ప్రతిభ )

నంద్యాల జిల్లా గడివేముల మండలం చిందుకూరు గ్రామంలో కేంద్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మకమైన ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజన ఉత్సవ్ పథకాన్ని పాణ్యం నియోజకవర్గ ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి అధికారికంగా ప్రారంభించారు. ఈ పథకం ద్వారా గృహాలకు సౌర విద్యుత్ సరఫరా చేసి, పేద ప్రజలకు విద్యుత్ బిల్లుల భారాన్ని తగ్గించడం కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యం. పర్యావరణ పరిరక్షణతో పాటు ఆర్థిక ప్రయోజనం కలిగించే ఈ కార్యక్రమం గ్రామీణ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తుంది. కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి మాజీ గడివేముల మండల ఎంపీపీ వంగాల శ్రీనివాస్ రెడ్డి, చిందుకురు అనసూయమ్మ , మురళీమోహన్ రెడ్డి,గని హర్షవర్ధన్, మండల ఎమ్మార్వో, గడివేముల ఎస్ఐ నాగార్జున్ రెడ్డి, బుజు నూరు దిలీప్ రెడ్డి, టిడిపి సీనియర్ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## నేడు అరకులోయలో అన్న క్యాంటీన్ ప్రారంభోత్సవం

అరకులోయ, ఏప్రిల్ 14( ప్రజాప్రతిభ ):



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్రంలో పలు అసెంబ్లీనియోజకవర్గ కేంద్రాల్లో అన్న క్యాంటీన్ ఏర్పాటులో భాగంగా అల్లూరి సీతారామరాజు జిల్లా అరకులోయ అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రంలో అన్న క్యాంటీన్ నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం నిధులు ఏర్పాటు చేయడంతో అన్న క్యాంటీన్ నిర్మాణ పనులను పూర్తి చేయడంతో బుధవారం అన్న క్యాంటీన్ ప్రారంభోత్సవానికి ముస్తాబ్ అయింది.
అరకులోయ పట్టణం లో గల మల్బరీ శాఖ కార్యాలయం పక్కన అన్న క్యాంటీన్ నిర్మాణం చేపట్టారు.

https://prajaprathibha.com
ప్రజా ప్రతిభ
RNI: APTEL 2013/54721
ప్రతి అక్షరం ప్రజా పక్షం
తెలుగు దినపత్రిక
ఆంధ్రప్రదేశ్ జిల్లాలు
AndhrapradeshDistricts



# కోట్ల మందికి దారి చూపిన ఆ 'వెలుగు' ఇదే..

- కులం పునాదుల మీద ఏమి సాధించలేము ఒక జాతిని, నీతిని నిర్మించలేరు
- చదువు ద్వారానే తన జీవితాన్ని, సమాజాన్ని మార్చగలనని ఆయన బలంగా నమ్మారు.
- పాఠశాలలో తోటి విద్యార్థులతో సమానంగా కూర్చునే అవకాశం
- అంబేద్కర్'దళితుల పట్ల నాడు ఉన్న వివక్షను రూపుమాపేందుకు
- అంబేద్కర్ తన జీవిత కాలం చేసిన పోరాటం మరువలేనిది.
- ఘనంగా 135 వ అంబేద్కర్ జయంతి వేడుకలు





**నంద్యాల బ్యూరో ఏప్రిల్ 14, ప్రజా ప్రతిభ :**

నంద్యాల జిల్లా నందికొట్కూరు నియోజకవర్గం నెహ్రూ నగర్ గ్రామంలో పాతూరు ఎస్సీ కాలనీ యూత్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి సందర్భంగా అంబేద్కర్ ఫోటో ను వీధి వీధి వెంట తిప్పుకుంటూ ఆయన పాటలతో అంబేద్కర్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆయన చేసినటువంటి వివక్ష నుంచి విద్య వరకు ఒక సామాన్య దళిత కుటుంబంలో జన్మించిన భీమ్‌రావు, చిన్నప్పటి నుంచే కుల వివక్షను అత్యంత దారుణంగా ఎదుర్కొన్నారు. పాఠశాలలో తోటి విద్యార్థులతో సమానంగా కూర్చునే అవకాశం లేకపోయినా, చదువు ద్వారానే తన జీవితాన్ని, సమాజాన్ని మార్చగలనని ఆయన బలంగా నమ్మారు. ఆ పట్టుదలే ఆయనను ఉన్నత విద్య వైపు నడిపించింది. అంటరానితనంపై అలుపెరుగని సమరం 'అంబేద్కర్'దళితుల పట్ల నాడు ఉన్న వివక్షను రూపుమాపేందుకు అంబేద్కర్ తన జీవిత కాలం చేసిన పోరాటం మరువలేనిది. అంటరానితనం గురించి ఆయన చేసిన పోరాటం చిరస్థాయిగా నిలిచిపోయింది. అంబేద్కర్ జయంతి ఇవాళ.. ఈ సందర్భంగా ఆయనకు యావత్ భారతావని నివాళులు అర్పిస్తోంది.డాక్టర్ భీమ్‌రావ్ అంబేద్కర్ .. న్యాయవాదిగా, ఆర్థికవేత్తగా, రాజకీయవేత్తగా, సామాజిక సంస్కర్తగా భారతీయులకు పరిచయం చేయక్కర్లేని పేరు. అంతకంటే మిన్నగా రాజ్యాంగ నిర్మాతగా ఆయన పేరు చరిత్ర ఉన్నంతకాలం పదిలంగా ఉంటుంది. అంటరానితనంపై ఆయన పూరించిన సమరశంఖం నేటికీ ఆగ్రహజ్వాలలు పెల్లుబుకుతూనే ఉంది. దళితులు, మహిళలు, కార్మికుల హక్కుల కోసం అలుపెరుగని పోరాటం చేసిన యోధుడాయన.

**మార్పు కోసం పోరాటం :**

కుటుంబ నేపథ్యం మరియు సామాజిక పరిస్థితులను అధిగమించి విదేశాల్లో ఉన్నత విద్యను అభ్యసించిన తొలి తరం భారతీయుల్లో ఆయన ఒకరు. విదేశీ గడ్డపై పొందిన జ్ఞానం, అక్కడ ఎదురైన అనుభవాలు ఆయనను సామాజిక మార్పు కోసం పోరాడేలా పురికొల్పాయి. అంటరానితనం, కుల వివక్ష లేని సమాజం కోసం ఆయన చేసిన కృషి నిరుపమానం. భారత రాజ్యాంగ రూపకల్పనలో ఆయన పోషించిన పాత్ర కుల, మత రహిత ఆధునిక భారత దేశం కోసం అంబేద్కర్ తన జీవితకాలం పోరాటం చేశారు. దళితుల పట్ల నాడు ఉన్న వివక్షను రూపుమాపేందుకు అంబేద్కర్ చేసిన పోరాటం మరువలేనిది. అంటరానితనం గురించి ఆయన చేసిన పోరాటం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయింది. చిన్ననాటి నుంచే తాను ఎదుర్కొన్న అంటరానితనాన్ని ఎవరూ ఎదుర్కోకూడదని అణగారిన వర్గాలకు అండగా నిలబడ్డారు. ఆయన చేపట్టిన కార్యక్రమాలు ఇప్పటికీ చారిత్రాత్మకమైనవి. నేడు (ఏప్రిల్ 14) ఆ మహానుభావుడి జయంతి. ఈ సందర్భంగా ఆయనకు యావత్ భారతావని నివాళులు అర్పిస్తోంది. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 1891లో ఏప్రిల్ 14న మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని అంబవాడేలో రామ్ జీ, భీమా బాయి దంపతులకు జన్మించారు. తండ్రి రామ్ జీ బ్రిటీష్ భారతీయ సైన్యంలో సుబేదార్‌గా పని చేసేవారు. అంబేద్కర్ చిన్ననాటి నుంచి అంటరానితనాన్ని ఎదుర్కొన్నారు. మెహర్ కులానికి చెందిన ఆయణ్ని అప్పట్లో పాఠశాల గది బయట కూర్చోపెట్టేవారు. ఇలా అగ్రకులాలవారి ఆధిపత్యపోరుని తట్టుకుని 1900లో ప్రభుత్వ పాఠశాలలో చేరారు. అక్కడ హేళనలు, అవమానాలపై తిరగబడ్డారు.. ఈ వివక్షలన్నింటినీ ఎదుర్కొంటూ మెట్రిక్యులేషన్ అత్యధిక మార్కులతో పాసయ్యారు. బీఏ ఉత్తీర్ణులైన అంబేద్కర్.. ఉన్నత విద్య కోసం విదేశాలకు వెళ్లారు. కొలంబియా యూనివర్సిటీ, లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్‌తో పాటు ఎన్నో ప్రఖ్యాతి గాంచిన విద్యా సంస్థల్లో విద్యను అభ్యసించారు. ఎంఏ, పీహెచ్‌డీ, న్యాయశాస్త్రంలో పీహెచ్‌డీ పూర్తిచేశారు. విదేశాలలో ఎకనామిక్స్‌లో డాక్టరేట్ పొందిన మొట్టమొదటి భారతీయుడిగా గుర్తింపు పొందారు. ఇండియాకు తిరిగొచ్చి దళితులు ఎదుర్కొంటున్న సమస్యలపై దృష్టిపెట్టారు. ఇలాంటి సమస్యలను ఎదిరించాలంటే చదువొక్కటే మార్గమని భావించారు. తనలా అంటరానితనాన్ని ఎవరూ ఎదుర్కోకూడదని, చిన్నప్పటి నుంచే తనను తాను రక్షించుకోవడమే కాకుండా, అంటరానితనాన్ని నిర్మూలించే ప్రయత్నం చేశారు. తన వర్గంలోని ప్రజలకు అంబేద్కర్ చదువు చెప్పించి ప్రోత్సహించారు. 'బహిష్కృత హితకారిణి' అనే సంస్థను స్థాపించారు. అంటరానితనంపై పోరాటం చేశారు.. అగ్రవర్ణాల ఆధిపత్యాన్ని, మనుధర్మాన్ని వ్యతిరేకించారు. 1927లో దళిత జాతుల మహాసభ జరిగింది.. మహారాష్ట్ర, గుజరాత్ నుంచి కొన్ని వేలమంది వచ్చారు. మహత్ చెరువులోని నీటిని తాగడానికి వారికి అనుమతి లేకపోగా.. అంబేద్కర్ ఆ చెరువులోని నీటిని తాగారు. చరిత్రలో అదో సంచలనం. 1931లో రౌండ్‌టేబుల్ సన్నాహాలు సందర్భంగా అంబేద్కర్ గాంధీజీని కలిశారు. తర్వాత స్వాతంత్ర భారతావనికి తొలి న్యాయశాఖ మంత్రిగా పనిచేశారు.. దేశానికి రాజ్యాంగ రచన బాధ్యతలను అప్పటి ప్రభుత్వం ఆయనకు అప్పగించింది. భారత రాజ్యాంగ పరిషత్ నియమించిన రాజ్యాంగ సంఘానికి ఆయణ్ని అధ్యక్షునిగా ఎన్నుకున్నారు. అనేక దేశాల రాజ్యాంగాన్ని ఆధ్వయనం చేసిన అంబేద్కర్ దృఢమైన రాజ్యాంగాన్ని అందించారు.తరతరాలుగా బడుగు, బలహీనవర్గాలను దగ్గర నుంచి చూసిన వ్యక్తిగా అంబేద్కర్.. వారి అభ్యున్నతకి రిజర్వేషన్లు కల్పించి వారి జీవితాల్లో వెలుగులు నింపారు. అలాగే అంటరానితనం, అస్పృశ్యతను శిక్షార్హమైన నేరంగా చేశారు. అంతేకాదు ఆర్థికవేత్తగా కూడా ఎంతో గొప్పగా పేరు సంపాదించారు. పారిశ్రామికీకారణ, వ్యవసాయాభివృద్ధి దేశానికి ఊతమిస్తాయని బలంగా నమ్మారు. అంబేద్కర్ పార్లమెంట్ సభ్యుడిగా ఎంపికైన తర్వాత వారసత్వ, వివాహ చట్టాలలో లింగ సమానత్వాన్ని వివరించడానికి ప్రయత్నించిన హిందూ కోడ్ బిల్లు ముసాయిదాను పార్లమెంటులో నిలిపివేయడంతో.. 1951లో తన మంత్రి పదవికి రాజీనామా చేశారు. తర్వాత అంబేద్కర్ తన జీవితంలోని ముఖ్యాంశాలను తన ఆత్మకథ 'వెయిటింగ్ ఫర్ ఏ వీసా'లో రాసుకున్నారు. అంబేద్కర్ తీవ్రమైన మధుమేహం వ్యాధితో బాధపడుతూ 1954లో డిసెంబర్ 6న తన ఇంట్లోనే కన్నుమూశారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు , యూత్ పాల్గొన్నారు.

# మార్పు కోసం ఆయన పోరాటం ..

- డాక్టర్ అంబేద్కర్ ప్రపంచమేధావిగా, నవభారత రాజ్యాంగ నిర్మాతగా
- రాజకీయ దురంధరుడుగా, న్యాయశాస్త్ర పారంగతునిగా
- గొప్ప పార్లమెంటేరియన్ గా, పరిపాలనాదక్షునిగా
- ప్రజల అభిమానాన్ని, మన్ననలను చూరగొన్న మహా మనీషి.
- ఒక ఆశాజ్యోతి. ఒక చైతన్య కిరణం.
- 135 వ జయంతి వేడుకలు ఘనంగా





**నంద్యాల బ్యూరో ఏప్రిల్ 14, ప్రజా ప్రతిభ :**

నంద్యాల జిల్లా పాములపాడు మండలంలో అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్ ఎస్ ఆర్ వివేకానంద కరస్పాండెంట్ గోపాల్ అంబేద్కర్ చేసినటువంటి త్యాగం మరువలేని చక్కటి సందేశాన్ని అందించారు. అలాగే పాములపాడు మండలం టిడిపి నాయకులు మధు కృష్ణ అంబేద్కర్ ప్రసంగాన్ని చక్కగా వివరించడం జరిగింది. ఈ విధంగా వారు మాట్లాడుతూ కుటుంబ నేపథ్యం మరియు సామాజిక పరిస్థితులను అధిగమించి విదేశాల్లో ఉన్నత విద్యను అభ్యసించిన తొలి తరం భారతీయుల్లో ఆయన ఒకరు. విదేశీ గడ్డపై పొందిన జ్ఞానం, అక్కడ ఎదురైన అనుభవాలు ఆయనను సామాజిక మార్పు కోసం పోరాడేలా పురికొల్పాయి. అంటరానితనం, కుల వివక్ష లేని సమాజం కోసం ఆయన చేసిన కృషి నిరుపమానం. భారత రాజ్యాంగ రూపకల్పనలో ఆయన పోషించిన పాత్ర కుల, మత రహిత ఆధునిక భారత దేశం కోసం అంబేద్కర్ తన జీవితకాలం పోరాటం చేశారు. దళితుల పట్ల నాడు ఉన్న వివక్షను రూపుమాపేందుకు అంబేద్కర్ చేసిన పోరాటం మరువలేనిది. అంటరానితనం గురించి ఆయన చేసిన పోరాటం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయింది. చిన్ననాటి నుంచే తాను ఎదుర్కొన్న అంటరానితనాన్ని ఎవరూ ఎదుర్కోకూడదని అణగారిన వర్గాలకు అండగా నిలబడ్డారు. ఆయన చేపట్టిన కార్యక్రమాలు ఇప్పటికీ చారిత్రాత్మకమైనవి. నేడు (ఏప్రిల్ 14) ఆ మహానుభావుడి జయంతి. ఈ సందర్భంగా ఆయనకు యావత్ భారతావని నివాళులు అర్పిస్తోంది. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 1891లో ఏప్రిల్ 14న మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని అంబవాడేలో రామ్ జీ, భీమా బాయి దంపతులకు జన్మించారు. తండ్రి రామ్ జీ బ్రిటీష్ భారతీయ సైన్యంలో సుబేదార్‌గా పని చేసేవారు. అంబేద్కర్ చిన్ననాటి నుంచి అంటరానితనాన్ని ఎదుర్కొన్నారు. మెహర్ కులానికి చెందిన ఆయణ్ని అప్పట్లో పాఠశాల గది బయట కూర్చోపెట్టేవారు. ఇలా అగ్రకులాలవారి ఆధిపత్యపోరుని తట్టుకుని 1900లో ప్రభుత్వ పాఠశాలలో చేరారు. అక్కడ హేళనలు, అవమానాలపై తిరగబడ్డారు.. ఈ వివక్షలన్నింటినీ ఎదుర్కొంటూ మెట్రిక్యులేషన్ అత్యధిక మార్కులతో పాసయ్యారు. బీఏ ఉత్తీర్ణులైన అంబేద్కర్.. ఉన్నత విద్య కోసం విదేశాలకు వెళ్లారు. కొలంబియా యూనివర్సిటీ, లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్‌తో పాటు ఎన్నో ప్రఖ్యాతి గాంచిన విద్యా సంస్థల్లో విద్యను అభ్యసించారు. ఎంఏ, పీహెచ్‌డీ, న్యాయశాస్త్రంలో పీహెచ్‌డీ పూర్తిచేశారు. విదేశాలలో ఎకనామిక్స్‌లో డాక్టరేట్ పొందిన మొట్టమొదటి భారతీయుడిగా గుర్తింపు పొందారు. ఇండియాకు తిరిగొచ్చి దళితులు ఎదుర్కొంటున్న సమస్యలపై దృష్టిపెట్టారు. ఇలాంటి సమస్యలను ఎదిరించాలంటే చదువొక్కటే మార్గమని భావించారు. తనలా అంటరానితనాన్ని ఎవరూ ఎదుర్కోకూడదని, చిన్నప్పటి నుంచే తనను తాను రక్షించుకోవడమే కాకుండా, అంటరానితనాన్ని నిర్మూలించే ప్రయత్నం చేశారు. తన వర్గంలోని ప్రజలకు అంబేద్కర్ చదువు చెప్పించి ప్రోత్సహించారు. 'బహిష్కృత హితకారిణి' అనే సంస్థను స్థాపించారు. అంటరానితనంపై పోరాటం చేశారు.. అగ్రవర్ణాల ఆధిపత్యాన్ని, మనుధర్మాన్ని వ్యతిరేకించారు. 1927లో దళిత జాతుల మహాసభ జరిగింది.. మహారాష్ట్ర, గుజరాత్ నుంచి కొన్ని వేలమంది వచ్చారు. మహత్ చెరువులోని నీటిని తాగడానికి వారికి అనుమతి లేకపోగా.. అంబేద్కర్ ఆ చెరువులోని నీటిని తాగారు. చరిత్రలో అదో సంచలనం. 1931లో రౌండ్‌టేబుల్ సన్నాహాలు సందర్భంగా అంబేద్కర్ గాంధీజీని కలిశారు. తర్వాత స్వాతంత్ర భారతావనికి తొలి న్యాయశాఖ మంత్రిగా పనిచేశారు.. దేశానికి రాజ్యాంగ రచన బాధ్యతలను అప్పటి ప్రభుత్వం ఆయనకు అప్పగించింది. భారత రాజ్యాంగ పరిషత్ నియమించిన రాజ్యాంగ సంఘానికి ఆయణ్ని అధ్యక్షునిగా ఎన్నుకున్నారు. అనేక దేశాల రాజ్యాంగాన్ని ఆధ్వయనం చేసిన అంబేద్కర్ దృఢమైన రాజ్యాంగాన్ని అందించారు.

తరతరాలుగా బడుగు, బలహీనవర్గాలను దగ్గర నుంచి చూసిన వ్యక్తిగా అంబేద్కర్.. వారి అభ్యున్నతకి రిజర్వేషన్లు కల్పించి వారి జీవితాల్లో వెలుగులు నింపారు. అలాగే అంటరానితనం, అస్పృశ్యతను శిక్షార్హమైన నేరంగా చేశారు. అంతేకాదు ఆర్థికవేత్తగా కూడా ఎంతో గొప్పగా పేరు సంపాదించారు. పారిశ్రామికీకారణ, వ్యవసాయాభివృద్ధి దేశానికి ఊతమిస్తాయని బలంగా నమ్మారు. అంబేద్కర్ పార్లమెంట్ సభ్యుడిగా ఎంపికైన తర్వాత వారసత్వ, వివాహ చట్టాలలో లింగ సమానత్వాన్ని వివరించడానికి ప్రయత్నించిన హిందూ కోడ్ బిల్లు ముసాయిదాను పార్లమెంటులో నిలిపివేయడంతో.. 1951లో తన మంత్రి పదవికి రాజీనామా చేశారు. తర్వాత అంబేద్కర్ తన జీవితంలోని ముఖ్యాంశాలను తన ఆత్మకథ 'వెయిటింగ్ ఫర్ ఏ వీసా'లో రాసుకున్నారు. అంబేద్కర్ తీవ్రమైన మధుమేహం వ్యాధితో బాధపడుతూ 1954లో డిసెంబర్ 6న తన ఇంట్లోనే కన్నుమూశారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు శేషు, ఆర్ఎస్ ఆర్ గోపాల్, టిడిపి నాయకులు మధు కృష్ణ, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

**పాములపాడు మండలం రుద్రవరం గ్రామం :**

మండలంలోని రుద్రవరం గ్రామంలో ఎస్సీ కాలనీ నందు అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో బాలేష్ , సూర్యం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసి గ్రామంలోని సర్పంచులకు , గ్రామ పెద్దలకు శాలువతో సన్మానించి పూల దండలు వేశారు. సందర్భంగా ఆయన చేసినటువంటి త్యాగాలని మరువలేవని, ప్రతి ఒక్కరికి స్వేచ్ఛ హక్కును కల్పించడం కోసం ఆయన చేసినటువంటి త్యాగలు మరువలేని అని, అంబేద్కర్ స్ఫూర్తిలను అందరూ ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రామసుబ్బయ్య, మాజీ సర్పంచ్ రామస్వామి, హుస్సేన్ భాష, సద్దాం హుస్సేన్ , నారాయణరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలు

- అంబేద్కర్ స్పూర్తితో ఆదివాసీ హక్కులు,చట్టాల రక్షణకై పోరాటం కొనసాగిస్తాం
- ఆదివాసి గిరిజన సంఘం



**అరకు లోయ, ఏప్రిల్ 14 ( ప్రజా ప్రతిభ) :**

ప్రపంచ మేధావి భారతరత్న రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి అరకువేలి మండలం శర్భగుడ గ్రామంలో ఆదివాసీ గిరిజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శరభ గుడ గ్రామంలో కిలో జగనాథం అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పొద్దు బాలాదేవ్ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గొప్ప పోరాటయోధుడని ఆదివాసుల రక్షణకోసం భారత రాజ్యాంగంలో పొందుపరిచారని 5,6,9 వ షెడ్యూల్ ఆదివాసులకు రక్షణ కల్పించిందని ఆదివాసుల హక్కులు, చట్టాలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఒక్కొక్కటిగా కాలరాస్తున్నారని కేంద్ర ప్రభుత్వం తెచ్చిన అటవీ సవరణ చట్టం అడవి నుండి ఆదివాసులకు గెంటివేస్తున్నారని ఆదివాసీలకు 100 శాతం రిజర్వేషన్ రద్దయి 5 సంవత్సరాలు గడుస్తున్నా నేటికీ పునరుద్ధరణ చర్యలు చేపట్టలేదని ముఖ్యమంత్రి చంద్రబాబు హామీ అమలు చేయడం లేదని తక్షణమే 100 శాతం రిజర్వేషన్ చట్టం చేయాలని డిమాండ్ చేశారు.అల్లూరి సీతారామరాజు జిల్లాలో హైడ్రో పవర్ ప్రాజెక్టు నిర్మాణానికి నవయుగ, అదానీ, మెగా వంటి బడా కార్పోరేట్ సంస్థలకు రాష్ట్ర ప్రభుత్వం కట్టబెడుతూ జీఓ నెంబర్ 2,13,51 జారీ చేశారని హైడ్రో పవర్ ప్రాజెక్టు నిర్మాణం జరిగితే ఆదివాసీ ప్రాంతం జల సమాధి అవుతుందని తక్షణమేహైడ్రో పవర్ ప్రాజెక్టు అక్రమ ఒప్పందం రద్దుచేయాలని డిమాండ్ చేశారు.సరభగుడ గ్రామంలో జరిగిన కార్యక్రమలో ఆదివాసీ గిరిజన సంఘం నాయకులు సహదేవ్, ఆనంద్, ప్రసాద్ గ్రామ పెద్దలు మొంగునాయుడు , ప్రసన్న, యువకులు పాల్గొన్నారు.

## ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి 135 వ జయంతి



**అరకు లోయ, ఏప్రిల్ 14 ( ప్రజా ప్రతిభ):**

అరకులోయ స్థానిక ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో, కళాశాల ప్రిన్సిపల్ పట్టాసి చలపతిరావు నేతృత్వంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతిని అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కళాశాల ప్రిన్సిపల్ పట్టాసి. చలపతిరావు మాట్లాడుతూ డాక్టర్ అంబేద్కర్ భారతదేశానికి ఎంతో గొప్ప సేవలు చేసిన మహానుభావుడు. ఆయన భారత రాజ్యాంగాన్ని రూపొందించడంలో ముఖ్య పాత్ర పోషించారు. అందుకే ఆయనను "భారత రాజ్యాంగ పితామహుడు" అని పిలుస్తారు. అంబేద్కర్ సమాజంలో సమానత్వం కోసం, దళితుల హక్కుల కోసం ఎంతో కష్టపడ్డారు. ఆయన జీవితమంతా అన్యాయం, అసమానతలకు వ్యతిరేకంగా పోరాటమే. "విద్య పొందండి, సంఘటితంగా ఉండండి, పోరాడండి." అంటూ ఆయన మనకు ఇచ్చిన గొప్ప సందేశం అని విద్యార్థులతో తెలియపరచడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

## ఘనంగా డా. బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలు

**అరకులోయ, ఏప్రిల్ 14( ప్రజా ప్రతిభ):**

రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలు అరకు నియోజకవర్గంలో ఘనంగా నిర్వహించారు. అరకు వ్యాలీలో జరిగిన ఈ కార్యక్రమంలో జనసేన, టీడీపీ, బీజేపీ నాయకులు ఉమ్మడిగా పాల్గొని అంబేద్కర్ కి నివాళులర్పించారు.

**ముఖ్య ఘట్టం**



అరకు వేలి కూడలి వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి జనసేన పార్టీ అరకు నియోజకవర్గ ఇంచార్జ్ చెట్టి చిరంజీవి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయనతో పాటు విజయనగరం ఆర్టీసీ చైర్మన్, టీడీపీ అరకు పార్లమెంటరీ ఇంచార్జ్ దొన్ను దొర విగ్రహానికి పూలమాలలు సమర్పించి అంజలి ఘటించారు.

**సమావేశ విశేషాలు**

ఈ సందర్భంగా నాయకులు అంబేద్కర్ సేవలను స్మరించుకుంటూ ప్రసంగించారు. కులమతాలకు అతీతంగా ప్రతి భారతీయుడికి సమాన హక్కులు కల్పించిన మహానుభావుడు అంబేద్కర్ అని కొనియాడారు. టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని కూటమి ఐక్యతను చాటారు. అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా బలహీన వర్గాల అభివృద్ధి మరియు నియోజకవర్గ ప్రగతికి కట్టుబడి ఉంటామని నాయకులు పేర్కొన్నారు. అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం వల్లే ప్రతి పౌరుడికి సమాన గౌరవం లభిస్తున్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ, జనసేన, బీజేపీ పార్టీల ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాల ప్రతినిధులు మరియు స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అంబేద్కర్ విగ్రహం వద్ద నినాదాలు చేస్తూ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.

# ఘనంగా అంబేద్కర్ జన్మదిన వేడుకలు

## అంబేద్కర్ ఆశయాలు కొనసాగిద్దాం

**- ప్రజల ఐక్యతే లక్ష్యం**

**- కాంగ్రెస్, బీఎస్పీ, సిపిఐ ఎమ్ఎల్ రెడ్ స్టార్ నేతల పిలుపు**



**అనంతగిరి, ఏప్రిల్ 14 (ప్రజా ప్రతిభ)**

రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలని కాంగ్రెస్, బీఎస్పీ, సిపిఐ ఎమ్ఎల్ రెడ్ స్టార్ నాయకులు పిలుపునిచ్చారు. జిల్లా నాయకులు అద్దాకుల చిన్నరావు, తాడంగి మిన్నారావు, తోట జీవన్న మాట్లాడుతూ ప్రజలందరికీ జయంతి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, అంబేద్కరిజం అంటే పాలాభిషేకాలు చేయడం కాదు, స్తుతి గీతాలు పాడటం కాదు, మనువాద పాలకులకు మద్దతు ఇవ్వడం కాదన్నారు. కుల వివక్షను ప్రోత్సహించడం, ప్రజా ఉద్యమాలను చీల్చడం, వ్యక్తిగత స్వార్థం కోసం పనిచేయడం అంబేద్కరిజం కాదని స్పష్టం చేశారు.అంబేద్కరిజం అంటే మతం లేదా ప్రాంతానికి పరిమితం కాకుండా, సమాజంలో సమానత్వం, న్యాయం, సౌభ్రాతృత్వం నెలకొల్పే దిశగా కృషి చేయడం అని తెలిపారు. కుల నిర్మూలన లక్ష్యంగా విశాల ప్రజలను ఐక్యం చేయడం, మనువాదానికి వ్యతిరేకంగా పోరాడడం, అసమానతలు, పితృస్వామ్య విలువలను నిర్మూలించడం అంబేద్కర్ ఆలోచనల అసలు సారమని వివరించారు.అలాగే సమాజానికి తిరిగి ఇవ్వాలనే 'పే బ్యాక్ టు సొసైటీ' భావనను ఆచరణలో పెట్టడం, మూఢనమ్మకాలను తొలగించడం, జ్ఞానాన్ని వ్యాప్తి చేయడం, రాజ్యాంగ పరిరక్షణ కోసం పోరాడటం ప్రతి ఒక్కరి బాధ్యతగా పేర్కొన్నారు.అంబేద్కరిజం అనేది వ్యక్తిగత లాభాల కోసం కాకుండా, సమాజ శ్రేయస్సు కోసం పనిచేయడం, బహుజన రాజ్యాధికార సాధనకు కృషి చేయడం, బుద్ధుని జ్ఞాన మార్గంలో నడవడం, విశ్వ మానవత్వాన్ని అలవరచుకోవడం అని నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో బీఎస్పీ, కాంగ్రెస్ నాయకులతో పాటు సిపిఐ ఎమ్ఎల్ రెడ్ స్టార్ జిల్లా నాయకులు గరుగుబిల్లి సూరయ్య, బిడ్డక రామ్మూర్తి, పి. మోహన్ రావు, పాడి చిరంజీవి, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

## తండ్రి ఉద్యోగం... కొడుకు విధులు

**- ఒనుకొండ ట్రైబల్ పాఠశాలలో సంచలన నిర్లక్ష్యం వెలుగులోకి**

**- ఉద్యోగి కనిపించకపోయినా జీతాలు మాత్రం రెగ్యులర్‌గా..?**

**- విద్యాశాఖపై గ్రామస్తుల ఆగ్రహం**



**అనంతగిరి, అరకులోయ, ఏప్రిల్ 14 (ప్రజా ప్రతిభ):**

అనంతగిరి మండలం పెద్ద బిడ్డ స్కూల్ కాంప్లెక్స్ పరిధిలోని ఒనుకొండ ట్రైబల్ వెల్ఫేర్ పాఠశాలలో విచిత్ర పరిస్థితులు వెలుగులోకి వచ్చాయి. తండ్రి పేరుతో ఉద్యోగం ఉండగా, విధులు మాత్రం కొడుకు నిర్వహిస్తున్నారనే ఆరోపణలు సంచలనం రేపుతున్నాయి.పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న శ్రీగం లచ్చన్న గత రెండున్నర సంవత్సరాలుగా విధులకు హాజరు కావడం లేదని, ఆయన స్థానంలో కొడుకు అప్పుడప్పుడు వచ్చి పనులు చూసుకుంటున్నాడని గ్రామస్తులు వెల్లడించారు. అయినప్పటికీ జీతాలు మాత్రం నిరంతరం విడుదల అవుతున్నాయని ఆరోపిస్తున్నారు.ఈ వ్యవహారంలో పెద్ద బిడ్డ స్కూల్ కాంప్లెక్స్ పరిధిలోని కొంతమంది ప్రధానోపాధ్యాయులు, విద్యాశాఖ అధికారుల నిర్లక్ష్యం లేదా సహకారం ఉన్నట్టు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. విధులకు హాజరుకాని ఉపాధ్యాయులకు జీతాలు మంజూరు చేస్తూ వ్యక్తిగత లాభాలు పొందుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.పత్రికా ప్రతినిధులు పాఠశాలను తనిఖీ చేసినప్పుడు ఉపాధ్యాయుడు ఎప్పుడూ కనిపించలేదని, కొడుకు మాత్రమే కొన్నిసార్లు వచ్చేవాడని స్థానికులు తెలిపారు.ఈ విషయంపై మండల విద్యాశాఖాధికారి బాలాజీని వివరణ కోరగా, "ఈ విషయం మాకు తెలియదు" అని సమాధానం ఇచ్చారు. ఇదే విధంగా స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు కోగేశ్వరరావును ప్రశ్నించగా స్పష్టమైన సమాధానం ఇవ్వకుండా తప్పించుకునే ప్రయత్నం చేసినట్టు తెలుస్తోంది.అంతేకాకుండా, ప్రభుత్వ సెలవు అయిన అంబేద్కర్ జయంతి రోజున పరీక్షలు జరుగుతున్నాయంటూ చెప్పడంపై ప్రశ్నించగా, "మీకు నచ్చినట్టు చేసుకోండి, మాకు పై అధికారుల అండ ఉంది" అనే విధంగా సమాధానం ఇచ్చినట్టు సమాచారం.ఈ ఘటనపై గిరిజన గ్రామస్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి నిర్లక్ష్యం కొనసాగితే తమ పిల్లల విద్య భవిష్యత్తు ప్రమాదంలో పడుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.జిల్లా ఉన్నత విద్యాశాఖ అధికారులు తక్షణమే స్పందించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

**- బాబాసాహెబ్ ఆశయాలు స్ఫూర్తిగా తీసుకోవాలి: తహసీల్దార్ సరస్వతి**

**- రాజ్యాంగ రూపకర్తకు పూలమాలలతో నివాళులు**

**వరరామచంద్రపురం, ఏప్రిల్ 14 (ప్రజా ప్రతిభ):**

దళితులు, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి తన జీవితాన్ని అంకితం చేసిన ఎహానుభావుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని తహసీల్దార్ సరస్వతి పేర్కొన్నారు.బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా మంగళవారం వరరామచంద్రపురం తహసీల్దార్ కార్యాలయంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ సరస్వతి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.అంబేద్కర్ దేశానికి రాజ్యాంగాన్ని అందించి,



సమసమాజ స్థాపనకు, పౌరుల హక్కులకు చట్టబద్ధత కల్పించిన మహోన్నత వ్యక్తి అని ఆమె పేర్కొన్నారు. ఆయన చూపిన మార్గంలో నడవడం ద్వారా సమాజంలో సమానత్వం సాధ్యమవుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

**- కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు**

**మాజీ ఎంపీపీ చట్టారి సాయిబాబా డిమాండ్?**

**అరకు లోయ, ఏప్రిల్ 14 ( ప్రజా ప్రతిభ ):**

ఏపీ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు వైయస్ షర్మిల రెడ్డి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాచిపెంట శాంతకుమారి మరియు అల్లూరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శతక బుల్లిబాబు ఆదేశాల మేరకు అరుకు పంచాయతీ నేరేడు వలస గ్రామములో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎంపీపీ చట్టారి సాయిబాబా ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ 135వ జన్మదిన వేడుకలు బాబాసాహెబ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించి బాల బాలికలు మహిళలు వృద్ధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కలిసి కేక్ కట్ చేసుకుని మిఠాయిలు పంచుకొని ఘనంగా సంబరాలు నిర్వహించడం జరిగింది. జి ఓ నెంబర్ 3 చట్టబద్ధత కల్పించాలి ఐదో షెడ్యూల్ భూభాగం ఆక్రమణకు గురి అవుతుంది 1/ 70 చట్టం పటిష్టంగా అమలు చేయాలి గిరిజన సంక్షేమ శాఖ మంత్రి తొలి సంతకం అమలు చేయాలి గిరిజన సంక్షేమ హాస్టల్లో పనిచేస్తున్న హెల్త్ వాలంటీర్లను రెన్యువల్ చేయాలి అని కాంగ్రెస్ పార్టీ నుండి డిమాండ్ చేస్తున్నాము. గిరిజన యువత బాబాసాహెబ్ అంబేద్కర్ అడుగుజాడల్లో నడుస్తూ గిరిజన హక్కులు చట్టాలు కాపాడుకోవడానికి పోరాటం చేయాలని యువతకు సాయిబాబా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పిసిసి డెలిగేట్ మెంబర్ ఆదివాసి కాంగ్రెస్ రాష్ట్ర కోఆర్డినేటర్ తెలగంజి సోమేశ్వరరావు కిషన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు పాంగి గంగాధర్ ఓబిసి అల్లూరి సీతారామరాజు జిల్లా చైర్మన్ కన్నూరి ప్రవీణ్ ఆదివాసి



కాంగ్రెస్ మాజీ జిల్లా అధ్యక్షుడు సమరెడ్డి బంగారు రాజు యూత్ కాంగ్రెస్ నాయకులు కుమ్మిశెట్టి అచ్చిబాబు. సాయి నాగేశ్వరరావు నాయకులు కార్యకర్తలు మహిళలు భారీ ఎత్తున తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ 135వ జయంతి



**చింతూరు ఏప్రిల్.14 (ప్రజా ప్రతిభ)**

భారత రాజ్యాంగ నిర్మాత బహుజనుల దిక్సూచి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ. జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. స్థానిక ఆయుర్వేద వైద్యులు జెకె సిటీ ట్రస్ట్ చైర్మన్ తెలుగుదేశం మండలాధ్యక్షులు మొహమ్మద్ జమాల్ ఖాన్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసినారు. అనంతరం అంబేద్కర్ జయంతి ప్రత్యేక కేకును కట్ చేసి ఒకరినొకరు తినిపించుకున్నారు. ఈ సందర్భంగా జమాల్ ఖాన్ మాట్లాడుతూ భారతదేశానికి దిశా నిర్దేశం నిర్దేశించిన బిఆర్ అంబేద్కర్ మేధస్సు మా భారతదేశానికే కాకుండా ప్రపంచ దేశాలు కూడా మన దేశ రాజ్యాంగాన్ని చూసి అబ్బురపడుతున్నాయన్నారు. ఏ దేశంలో లేని విధంగా భారతదేశంలో ప్రజలు స్వేచ్ఛాయుత జీవితం గడుపుతున్నారు అంటే అది బిఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగమే అన్నారు. ఈ సందర్భంగా ప్రముఖులు ప్రజాప్రతినిధులు దళిత సంఘాల వారు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసినారు. ఈ కార్యక్రమంలో చింతూరు సిఐ గోపాలకృష్ణ, ఎస్సై సంతోష్ బీజేపీ నాయకులు చిట్టిబాబు, బట్ట లక్ష్మణ్, సుప్రజ,టీడీపీ యూత్ అధ్యక్షులు ఎండీ రియాజ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ సభ్యులు సాల్మన్ రాజ్ చింతూరు దళిత కుటుంబ సంక్షేమ సంక్షేమ సంఘం అధ్యక్షులు మెల్లం నాగేంద్ర, కార్యదర్శి సుదర్శన్ కుమార్, సంఘం గౌరవ అధ్యక్షులు గుబ్బల ఆనంద్, నక్క విజయరత్నం,ట్రెజరర్ నక్క రజనీ కుమార్, సంఘ సలహాదారులు చదలవాడ కృపాకర్, గ్రామీణ వైద్యులు సాగర్, మహిళ అధ్యక్షురాలు వసంత, ఉపాధ్యక్షురాలు నాగమణి, కోమలి, జీవరత్నం, దాసరి సత్యేంద్ర కుమార్, సురేష్, కట్ట శ్రీనివాస్, గంటల మహేష్,కిరణ్, పసుపులేటి సూరి తదితరులు పాల్గొన్నారు.

## బీసీ కాలనీలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు...



**వరరామచంద్రపురం, ఏప్రిల్ 14(ప్రజా ప్రతిభ ):**

వి ఆర్ పురం మండలంలోని బీసీ కాలనీలో ఎమ్మార్పీఎస్ నాయకులు ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు మంగళవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథులుగా వచ్చిన ఉండవల్లి గాంధీ బాబు,ఎస్ఐ సాదిక్, టిడిపి అధ్యక్షులు బొర్రా నరేష్,జనసేన అధ్యక్షులు సాయి కృష్ణ, టీడీపీ నాయకులు, జనసేన నాయకులు, బీజేపీ నాయకులు, ఎస్సీ సెల్ అధ్యక్షులు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగాఉండవల్లి గాంధీ బాబు,ఎస్సై సాదిక్ మాట్లాడుతూ, బాబాసాహెబ్ ఆశయాలను గౌరవిస్తూ, ఆయన చూపిన అడుగుజాడల్లో యువత ముందుకు సాగాలని పిలుపు నిచ్చారు.సమాజ అభ్యున్నతికి అంబేద్కర్ చేసిన కృషిని స్మరించుకున్నారు. సామాజిక న్యాయం, సమానత్వం, స్వేచ్ఛకు ప్రతీకగా నిలిచిన మహనీయుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ భారత రాజ్యాంగ నిర్మాతగా దేశానికి దిశానిర్దేశం చేసి, అణగారిన వర్గాల హక్కుల కోసం జీవితాంతం పోరాడిన మహోన్నత నాయకుడు అంబేద్కర్ ఆయన చూపించిన మార్గం మనకు స్ఫూర్తి, ఆయన ఆలోచనలు మనకు మార్గదర్శకం. సమానత్వ సమాజ నిర్మాణం కోసం ఆయన కలలు కన్న భారతదేశాన్ని నిర్మించడం మనందరి బాధ్యత.ఈ జయంతి సందర్భంగా ఆయన ఆశయాలను పాటిస్తూ సమాజానికి సేవ చేయాలని మనం సంకల్పిద్దాం. కూటమి నాయకులు ఎంఆర్పిఎస్ నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



**వరరామచంద్రపురం, ఏప్రిల్ 14 (ప్రజా ప్రతిభ ):**

వి . ఆర్.పురం మండలం వైస్సార్సీపీ మండల కమిటి ఆధ్వర్యంలో రేఖపల్లి గ్రామంలో గల అంబేద్కర్ విగ్రహం వద్ద డాక్టర్ బి . ఆర్ . అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించరు.ముందుగా వచ్చిన పార్టీ నాయకులు పెద్దలు అందరు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు,వేసి పాలాభిషేకం చేసి జోహార్లు అర్పించిన వైస్సార్సీపీ మండల కమిటీ. ఈ సందర్బంగా వైస్సార్సీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర నాయకులు మాచర్ల గంగయ్య, మండల కన్వీనర్ మాదిరెడ్డి సత్తిబాబు ఆర్ టి ఐ విభాగం జిల్లా అధ్యక్షులు బొడ్డు సత్యనారాయణ లు మాట్లాడుతూ డాక్టర్ బి . ఆర్ . అంబేద్కర్ భారత రాజ్యాంగ నిర్మాత అని అయన ఒక కులానికో మతానికో ఒక ప్రాంతానికో చెందిన వారు కాదని అంబేద్కర్ అందరివాడని మనందరికీ దిక్సూచి అని ఈ రోజు అయన జయంతిని జరుపుకోవడమే కాకుండా ఆయన ఆశయ సాధనకు మనమంతా కృషి చేస్తూ ఆయన నడిచిన బాటలో మనమంతా నడవాలని, వారన్నారు,వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు అంబేద్కర్ ఆశయాలు అనుగుణంగా ఎస్సీ ఎస్ టీ బీసీ మైనార్టీ బడుగు బలహీన వర్గాల ప్రజల శ్రేయస్సు కొరకు, పరిపాలన అందించి సామాజిక న్యాయం చేసిన గొప్ప నాయకుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి ని ఈ సందర్భంగా గగుర్తు చేశారు.. ఎల్లపుడు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగానే నడుచుకుంటూ ముందుకు వెళుతుందని అలాగే అన్ని వర్గాల వారికి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని వారన్నారు .ఈ కార్యక్రమం లొ జిల్లా అధికార ప్రతినిధి చిక్కాల బాలకృష్ణ, చినమట్టపల్లి సర్పంచ్ పిట్టా రామారావునియోజకవర్గం గ్రీవెన్స్ అధ్యక్షులు ముత్యాల మురళి,వైస్ మండల ప్రెసిడెంట్ బంధం రాజు, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు మాచర్ల రిషి, రైతు సంఘం మండల అధ్యక్షులు గూటలా ముత్యాలరావు, ఎస్సీ సెల్ నాయకులు చీమల కాంతారావు, మండల కమిటి నాయకులు మోడెమ్ నరేష్,రాజుపేట ఉప సర్పంచ్ ముంజుపు రాము, సోడి చిరంజీవి, మాచర్ల వెంగలరావు,చీమల వెంకటేశ్వర్లు, రేఖపల్లి అంబేద్కర్ కాలనీ యూత్ సభ్యులు. పాల్గొన్నారు.

## వైభవంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



**కూనవరం ఏప్రిల్ 14 ప్రజాప్రతిభ**

టేకుల బోరు గ్రామం లో డాక్టర్. భీమ్ రావు రాంజీ అంబేద్కర్ 135వ జయంతి అంగరంగ వైభవంగా జరుపబడినది. ఈ సందర్భంగా టేకులబోరులోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల అర్పించి కొబ్బరికాయ కొట్టి కేక్ కట్ చేసి జయంతి వేడుకలు జరుపుకున్నారు. అనంతరం ర్యాలీగా వెళ్లి కోతులు గుట్ట సిహెచ్సి నందు రోగులకు పండ్లు పంచారు. గ్రామస్తులందరికీ మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం చేశారు. డాక్టర్ భీమ్ రావు రాంజీ అంబేద్కర్ గారి జయంతిని సమానత్వ దినోత్సవం గా కూడా పిలుస్తారు. ఆయన ముఖ్య ఉద్దేశం సమాజక న్యాయం మహిళకు మరియు వెనకబడిన వర్గాల హక్కుల కోసం ఆయన చేసిన పోరాటాన్ని గుర్తు చేసుకోవడం అని మాల మహానాడు టేకులబోరు అధ్యక్షులు అన్నారు.మహిళా హక్కులు: 'హిందూ కోడ్ బిల్లు' ద్వారా మహిళలకు ఆస్తి హక్కు, విడాకుల హక్కు, సమాన హోదా కోసం పోరాడారు.కార్మికులకు మరియు పీడిత ప్రజలందరికీ సమాన హక్కుల కోసం పోరాడిన నాయకుడు.భారత రాజ్యాంగ శిల్పిగా, అందరికీ సమాన అవకాశాలు, విద్య మరియు అంటరానితనం నిర్మూలన (ఆర్టికల్ 17) కోసం రాజ్యాంగంలో పొందుపరిచారు. డా. బి.ఆర్. అంబేద్కర్ కేవలం దళితుల కోసమే కాకుండా, సమాజంలోని వెనుకబడిన తరగతులు , మహిళలు మరియు ఆర్థికంగా వెనుకబడిన ఓసీ వర్గాల హక్కుల కోసం కూడా పోరాడారు. అంబేద్కర్ ప్రధాన లక్ష్యం కులం, మతం, లింగ బేధాలు లేని సమానత్వ సమాజాన్ని స్థాపించడం. ఈ 135 వ జయంతిని ఘనంగా జరిపిన యూత్ కమిటీ మాల మహానాడు ప్రెసిడెంట్ మోత్కూరి వెంకన్న వైస్ ప్రెసిడెంట్ ఎడ్ల ఆనంద్ కోశాధికారి ఎడ్ల గణేష్ కార్పెంటర్ యూనియన్ ప్రెసిడెంట్ ఎడ్ల వెంకటేశ్వర్లు వైస్ ప్రెసిడెంట్ ఎడ్ల రాంబాబు కోశాధికారి పసుపులేటి శ్రీను గారు యూత్ కమిటీ గ్రామ పెద్దలు ఆధ్వర్యంలో జరుపబడినది

## అణగారిన కులాల ఆపద్బాంధవుడు అంబేద్కర్.

**మార్కాపురం జిల్లా బ్యూరో / లుంజల శేఖర్ , ఏప్రిల్ 14, (ప్రజా ప్రతిభ):**

మార్కాపురం పట్టణంలో,భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు, ఘనంగా నిర్వహించారు. ఏపీ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమానికి రాష్ట్ర అధ్యక్షుడు దండు వీరయ్య మాదిగ నాయకత్వం వహించారు.మహారాష్ట్రలోని రత్నగిరి జిల్లాకు చెందిన మహార్ సమాజానికి చెందిన ఆయన అంటరానితనం నిర్మూలనకు జీవితాంతం పోరాటం సాగించారని పేర్కొన్నారు.స్వతంత్ర భారతదేశపు మొదటి న్యాయశాఖ మంత్రిగా పనిచేసి రాజ్యాంగ రూపకల్పనలో కీలక పాత్ర పోషించిన మహనీయుడని కొనియాడారు.సామాజిక న్యాయం కోసం అంబేద్కర్ చేసిన సేవలను దేశం ఎప్పటికీ మరవదని, ఆయన ఆలోచనలు నేటి తరానికి మార్గదర్శకంగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. ఆయనకు భారతరత్న పురస్కారం మరణానంతరం ప్రదానం చేయడం ఆయన విశిష్ట సేవలకు గుర్తింపని తెలిపారు.కార్యక్రమంలో మార్కాపురం డివిజన్ ఇంచార్జి పుప్పాల అనిల్ కుమార్ మాదిగ, లింగాల చిన్న గాలి మాదిగ, కేర్ హెల్పింగ్ హాండ్స్ సొసైటీ ప్రతినిధులు మరియు పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.



# అంబేద్కర్ సాక్షిగా.. కబడ్డీ రణం: క్రీడలకు 'కంబాల' భారీ సహాయం

రాజమహేంద్రవరం, 14 (ప్రజా ప్రతిభ) :

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలు రాజమహేంద్రవరం వేదికగా క్రీడా శోభను సంతరించుకున్నాయి. స్థానిక ఆర్ట్స్ కళాశాల మైదానంలో బీజేపీ రాష్ట్ర ఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి కబడ్డీ టోర్నమెంట్ అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో ముగిసింది. సోమవారం రాత్రి జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో జట్లు అమీతుమీ తేల్చుకోగా, గెలుపొందిన విజేతలకు విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షుడు, బీజేపీ నాయకుడు కంబాల శ్రీనివాసరావు బహుమతులు అందజేశారు. అంతకుముందు అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పించిన ఆయన, ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొంతల సురేష్‌తో కలిసి క్రీడాకారులను పరిచయం చేసుకుని పోటీలను లాంఛనంగా ప్రారంభించారు. మైదానానికి చేరుకున్న కంబాల శ్రీనివాసరావుకు నిర్వాహక కమిటీ ఘనంగా స్వాగతం పలికింది.క్రీడల పట్ల అంకితభావం, యువతకు అండగా నిలవాలన్న సంకల్పంతో కంబాల శ్రీనివాసరావు ఈ టోర్నమెంట్ విజయవంతం కావడానికి రూ. 1.50 లక్షల భారీ విరాళాన్ని అందజేసి తన ఉదారతను చాటుకున్నారు. కేవలం విజేతలకే కాకుండా, క్రీడా మైదానంలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన 85 మంది క్రీడాకారులను ప్రత్యేకంగా గుర్తించి, వారికి ఒక్కొక్కరికి రూ. 1,000 చొప్పున మొత్తం రూ. 85 వేల నగదును ప్రోత్సాహకంగా పంపిణీ చేశారు. గెలుపొందిన జట్లకు ట్రోఫీలు, మెడల్స్‌తో పాటు ప్రైజ్ మనీని అందజేస్తూ, యువతలో దాగి ఉన్న నైపుణ్యాన్ని వెలికితీసేందుకు ఇలాంటి వేదికలు ఎంతగానో అవసరమని ఆయన పేర్కొన్నారు. భవిష్యత్తులోనూ క్రీడాకారులకు తన వంతు సహకారం నిరంతరం కొనసాగుతుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర, జిల్లా ప్రతినిధులు, రామసేన సభ్యులు, వ్యాయామ ఉపాధ్యాయులు మరియు పెద్ద సంఖ్యలో క్రీడాభిమానులు పాల్గొని క్రీడాకారులను



ఉత్సాహపరిచారు.

## పవన్ కళ్యాణ్ ఆశయాలను కొనసాగిస్తాం

### -జనసేన రాజమండ్రి సిటీ ఇన్చార్జి అనుశ్రీ సత్యనారాయణ

### -మోహిత్ ఆధ్వర్యంలో 200 మంది యువత చేరిక




రాజమహేంద్రవరం, ఏప్రిల్ 14 (ప్రజా ప్రతిభ) :

పవన్ కళ్యాణ్ ఆశయ సాధనకు ప్రతి నాయకుడు, కార్యకర్తలు కృషి చేయాలని జనసేన రాజమహేంద్రవరం సిటీ ఇన్చార్జి అనుశ్రీ సత్యనారాయణ అన్నారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం బేరి మోహిత్ ఆధ్వర్యంలో సుమారు 200 మంది యువత జనసేన పార్టీ లో చేరారు. వీరికి అనుశ్రీ సత్యనారాయణ పార్టీ కండువాలు వేసి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టూరిజం శాఖ డైరెక్టర్ గంటా స్వరూప, సోమాలమ్మ గుడి డైరెక్టర్ తొర్ల పాటి శాలిని, మార్కేండేయస్వామి దేవాలయం డైరెక్టర్ బూడిద గౌతమి, బసవ సూర్యకుమారి, బోయిలాపల్లి సుందరయ్య, ప్రభుత్వ ఆసుపత్రి డైరెక్టర్ గుత్తులు బుల్లి, తదితరులు పాల్గొన్నారు.

## రైతులందరూ సస్యశ్యామలంగా ఉండాలి

### - టీడీపీ నాయకులు కన్నబాబు



గోకవరం ఏప్రిల్ 14 (ప్రజా ప్రతిభ న్యూస్)

భారతదేశానికి రైతులు వెన్నుముకని అటువంటి రైతు సస్యశ్యామలంగా ఉన్నప్పుడే భారత దేశం అభివృద్ధి చెందుతుందని టిడిపి నాయకులు జగ్గంపేట నియోజకవర్గ అభివృద్ధి కమిటీ డైరెక్టర్, గోకవరం క్లస్టర్ ఇంచార్జ్ కన్నబాబు అన్నారు. మంగళవారం నాడు కృష్ణునిపాలెం రైతు భరోసా కేంద్రం నందు ధాన్యం కొనుగోలు కేంద్రంను ఆయన ప్రారంభించారు. రైతుకు గిట్టుబాటు ధరను వ్యవసాయ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. రబీ పంట సాగు చేసే రైతులకు ఏమైనా ఇబ్బందులు ఉంటే ప్రభుత్వం దృష్టికి తేవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిద్ధ చంటి, అమరా వెంకటరామయ్య దొర, మండిగ బాలాజీ, మండిగ గంగాధర్, కొంగరపు రాజు,బోలగొండ రాజారెడ్డి, గుర్రాల బుజ్జి, సిద్ధ సురేష్, అంకంరెడ్డి బుజ్జి, నల్లమిల్లి చిన్న మొదలగు వారు పాల్గొన్నారు

## బీజేపీ కాకినాడ జిల్లా కార్యవర్గ సమావేశంలో పాల్గొన్న కంబాల

### కంబాల శ్రీనివాసరావుకి పార్టీ నాయకులు ప్రశంసలు



గోకవరం ఏప్రిల్ 14 (ప్రజా ప్రతిభ న్యూస్)

కాకినాడలో సోమవారం జరిగిన భారతీయ జనతా పార్టీ కాకినాడ జిల్లా కార్యవర్గ సమావేశంలోవి విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాసరావు పాల్గొన్నారు.రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, సాలగ్రామ లక్ష్మీ ప్రసన్న రాష్ట్ర సివిల్ సప్లై డైరెక్టర్ ఎనిమిరెడ్డి మాల కొండయ్య గారు, కాకినాడ జిల్లా అధ్యక్షులు బిక్కిన విశ్వేశ్వరరావు నాయకులు కంబాల శ్రీనివాసరావు కి జగ్గంపేట నియోజకవర్గం బిఎల్‌ఏ-1 గా నియమక పత్రాన్ని అందజేశారు
ఈ సందర్భంగా పార్టీ నాయకులు కంబాల శ్రీనివాసరావు గారిని ప్రశంసించారు. బిఎల్‌ఏ-1 నియామక పత్రం అందుకోక ముందే కంబాల శ్రీనివాసరావు 248 మందిని బిఎల్‌ఏ -2 నియమించి, మిగతా నియోజకవర్గలా కన్న ముందున్నారని అభినందించారు

## బీజేపీ రాష్ట్ర ఎస్సీ మోర్చా కబడ్డీ టోర్నమెంట్ ఫైనల్ కార్యక్రమంలో పాల్గొన్న "కంబాల"

### - కబడ్డీ టోర్నమెంట్ కి "కంబాల" 1,50,000 రూపాయలు విరాళం



గోకవరం ఏప్రిల్ 14 (ప్రజా ప్రతిభ న్యూస్)

భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో, అంబేద్కర్ జయంతి సందర్భంగా తూర్పుగోదావరి జిల్లా, రాజమహేంద్రవరం ఆర్ట్స్ కళాశాల మైదానంలో ఆదివారం రాత్రి నిర్వహించిన, రాష్ట్ర స్థాయి కబడ్డీ టోర్నమెంట్ ఫైనల్స్, విజేతలకు బహుమతులు ప్రధానం కార్యక్రమంలోవిశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షులు, భారతీయ జనతా పార్టీ నాయకులు కంబాల శ్రీనివాసరావు పాల్గొన్నారుతొలిత నిర్వాహకులు కంబాల శ్రీనివాసరావు కి పుష్పగుచ్చం అందజేసి, ఘన స్వాగతం పలికి, పూలమాలలతో సత్కరించారు. బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర, జిల్లా నాయకులతో కలిసి మైదానంలో క్రీడాకారులను పరిచయం చేసుకొని, పోటీలను ప్రారంభించారు. ఫైనల్ గెలుపొందిన క్రీడా టీమ్లకు మెడల్స్, ట్రోఫీ కప్పులు, ప్రైజ్ మనీ నగదును అందజేశారు. అలాగే పోటీలో విశిష్ట ప్రతిభ కనబరిచిన ప్రతి క్రీడాకారుడు, క్రీడాకారిణికి ఒకొక్కరికి 1,000 రూపాయలు చొప్పున నగదు అందజేశారుఈ కబడ్డీ టోర్నమెంట్ పోటీలకు కంబాల శ్రీనివాసరావు 1,50,000 రూపాయలు విరాళం అందించారుఈ కార్యక్రమంలో బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర, జిల్లా నాయకులు, స్థానిక నాయకులు, రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు, క్రీడాకారులు, పీఈటీలు, యువత, తదితరులు పాల్గొన్నారు

## గర్భిణీలు, రోగులకు పాలు, పండ్లు, రొట్టెలు పంపిణీ

గోకవరం ఏప్రిల్ 14 (ప్రజా ప్రతిభ న్యూస్)



విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షులు, భారతీయ జనతా పార్టీ నాయకులు కంబాల శ్రీనివాసరావు గారి ఆధ్వర్యంలోసుమారుగా రెండేళ్ల నుంచి గోకవరం కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో గర్భిణీలు, అక్కడికి చికిత్స కోసం వచ్చే రోగులకు ప్రతి మంగళవారం పాలు, పండ్లు, రొట్టెలను ఉచితంగా పంపిణీ చేస్తున్నారుబిఈ మంగళవారం కూడా యధావిధిగా రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు వైద్య సిబ్బంది రోగులకు పాలు, పండ్లు, రొట్టెలను పంపిణీ చేసారుఈ కార్యక్రమంలో కంబాల యువసేన అధ్యక్షులు ఉంగరాల మణిరత్నం, మండే గౌతమ్, ఆదం మణికంఠ, నండూరి దుర్గారావు, రామసేన సిబ్బంది సూర్య ప్రకాష్, బాబీ తదితరులు పాల్గొన్నారు

## బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి అంబేద్కర్ కృషి

### -తహసిల్దార్ పి. రామకృష్ణ




గోకవరం ఏప్రిల్ 14 (ప్రజా ప్రతిభ న్యూస్)

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి గా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అందరి హృదయాలలో చిరస్మరణీయంగా నిలిచిపోయారని మండల రెవెన్యూ అధికారి అచ్చుతాపురం గ్రామ పంచాయతీ స్పెషల్ ఆఫీసర్ పి రామకృష్ణ అన్నారు. సోమవారం అచ్యుతాపురం గ్రామంలో ఎస్సి పేటలో మాల మహానాడు గ్రామ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన అంబేద్కర్ జయంతి వేడుకల్లో పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం గ్రామ సచివాలయంలో పంచాయతీ కార్యదర్శి ప్రణవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రామ సభలో పాల్గొని అంబేద్కర్ గారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘననివాళులర్పించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రపంచ దేశాల రాజ్యాంగాలను చదివి భారతదేశానికి అత్యుత్తమ రాజ్యాంగాన్ని అందించారన్నారు. అంటరానితనాన్ని నిర్మూలించి సమ సమాజ నిర్మూలన కోసం రాజ్యాంగం అనే ఆయుధాన్ని తయారు చేశారన్నారు. ప్రతి ఒక్కరూ అంబేద్కర్ ఆశయాలను, సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగు రైతు అధ్యక్షులు కొత్తపల్లి సత్యనారాయణ, గోకవరం గవర్నమెంట్ హాస్పటల్ అభివృద్ధి కమిటీ డైరెక్టర్ పిట్టా అరుణ్, పంచాయతీ కార్యదర్శి ప్రణవ్, విలేజ్ రెవెన్యూ అధికారి దివాకర్ బాబు, సచివాలయం సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మోడలింగ్ టాలెంట్‌కు రాజమండ్రిలో మెగా ప్లాట్‌ఫాం

### -కిడ్స్ నుంచి మిసెస్ వరకు.. అందరికీ వేదిక

### -గ్లామర్ షోకి గ్రాండ్ ఎంట్రీ




రాజమహేంద్రవరం, ఏప్రిల్ 14 (ప్రజా ప్రతిభ) :

రాజమండ్రిలో మెరిసిపోయే గోల్డెన్ ఛాన్స్.. 'స్టార్ ఐకాన్ ఆఫ్ రాజమండ్రి' ఫ్యాషన్ షోకు సర్వం సిద్ధం!సాంస్కృతిక రాజధాని రాజమహేంద్రవరం లో మరో భారీ ఈవెంట్‌కు తెర లేచింది. తూర్పుగోదావరి జిల్లా వ్యాప్తంగా ప్రస్తుతం అత్యంత ఆసక్తిని రేకెత్తిస్తున్న 'స్టార్ ఐకాన్ ఆఫ్ రాజమండ్రి' ఫ్యాషన్ షో త్వరలో ప్రారంభం కానుంది. రాజమండ్రిలోనే అత్యంత భారీ స్థాయిలో నిర్వహించబడుతున్న ఈ ఫ్యాషన్ షో, జిల్లాలోని ప్రతిభావంతులకు ఒక అద్భుతమైన వేదికగా నిలవనుంది. వయసుతో నిమిత్తం లేకుండా ప్రతి ఒక్కరిలోని ప్రతిభను గుర్తించేలా కిడ్స్, టీన్స్, మిస్టర్, మిస్ మరియు మిసెస్ వంటి ఐదు ప్రత్యేక విభాగాల్లో ఈ పోటీలను నిర్వహిస్తున్నారు. ఇటీవల రాజమండ్రి స్థానిక ప్రసాద్ ఆదిత్య మాల్ వేదికగా 'స్టార్ ఐకాన్ ఆఫ్ రాజమండ్రి' ఫ్యాషన్ షో పోస్టర్‌ను ఘనంగా ఆవిష్కరించారు. ఎం. ఈవెంట్స్ మరియు న్యూజెన్ ప్రొడక్షన్స్ సంయుక్తంగా నిర్వహిస్తున్న ఈ మెగా ఫ్యాషన్ షో పోస్టర్‌ను రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే శ్రీనివాస్ ముఖ్య అతిథిగా విచ్చేసి పోస్టర్‌ను విడుదల చేసిన వార్త అందరికీ తెలిసినదే.తమలోని మోడలింగ్ నైపుణ్యాన్ని నిరూపించుకుని టైటిల్ గెలుచుకోవాలనే ఆకాంక్షతో జిల్లా వ్యాప్తంగా యువత భారీ స్థాయిలో దరఖాస్తులు చేసుకుంటున్నారు. ప్రస్తుతం సోషల్ మీడియాలో ఈ ఈవెంట్‌కు సంబంధించిన వార్తలు విపరీతంగా వైరల్ అవుతున్నాయి. గ్లామర్ రంగంలో రాణించాలనుకునే వారికి, ముఖ్యంగా స్థానిక యువతకు ఇది ఒక గొప్ప అవకాశమని ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు యువత మరియు నిర్వాహకులు పేర్కొంటున్నారు. ఎంపికైన అభ్యర్థులకు ప్రముఖ ఫ్యాషన్ నిపుణులచే శిక్షణ ఇవ్వడంతో పాటు, విజేతలకు ఆకర్షణీయమైన బహుమతులు మరియు 'స్టార్ ఐకాన్' టైటిల్‌ను అందజేయనున్నారు. రాజమండ్రి చరిత్రలోనే అతిపెద్ద ఫ్యాషన్ షోగా అభివర్ణించబడుతున్న ఈ కార్యక్రమం జిల్లా కళా వైభవాన్ని మరోసారి చాటిచెప్పనుంది. ఆసక్తి గల వారు వెంటనే తమ పేర్లను 9949 04 0707 నెంబర్ కు ఫోన్ చేసి 'ఉచితంగా' నమోదు చేసుకోవచ్చని నిర్వాహకులు స్పష్టం చేశారు.

## రాజమహేంద్రవరం: అంబేద్కర్ జయంతి..ఘన నివాళులు



రాజమహేంద్రవరం, ఏప్రిల్ 14 (ప్రజా ప్రతిభ) :

రాజమహేంద్రవరం గోకవరం బస్టాండ్ వద్ద మంగళవారం డా. బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి, ఎమ్మెల్యేలు ఆదిరెడ్డి శ్రీనివాస్, గోరంట్ల బుచ్చయ్య చౌదరి, ఎస్పీ డి. నరసింహ కిషోర్, మునిసిపల్ కమిషనర్ రాహుల్ మీనా తదితరులు పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు అర్పించారు.నాయకులు తమ ప్రసంగాల్లో అంబేద్కర్‌ను సమానత్వం, విద్య, సామాజిక న్యాయం కోసం పోరాడిన మహనీయుడిగా అభివర్ణించారు. ఆయన ఆశయాలను ఆచరణలో పెట్టడం ద్వారా సమాజ అభివృద్ధి సాధ్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, వివిధ వర్గాల నాయకులు పాల్గొన్నారు.

## డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి.. మజ్జిగ,లడ్డులు పంపిణీ



ప్రత్తిపాడు/తుని, ఏప్రిల్ 14 (ప్రజా ప్రతిభ):



మండలంలో ఎర్రవరం హై రోడ్డుపై డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా ప్రజా హక్కుల న్యాయ పోరాట సంఘ సభ్యులు,జర్నలిస్టులు బాటసారులకు మజ్జిగ,లడ్డూలు మంగళవారం పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగిందని,అంబేద్కర్ మహోన్నత వ్యక్తి అని,భారత రాజ్యాంగ సృష్టికర్త,బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అని కొనియాడారు. ఆయన జయంతి సందర్భంగా సుమారు వెయ్యి మందికి పైగా మజ్జిగ,లడ్డూలు పంపిణీ చేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో మూర రాజశేఖర్,సాలెం రాజ్,డి.రాజు,రాజ్ కుమార్,నందు శ్రీనివాస్,వీరబాబు,కే.శివ,ఎం. బాబి తదితరులు పాల్గొన్నా

# అంబేద్కర్‌కు పూలమాలలు వేసి నివాళులర్పించిన బిజెపి నాయకులు

**గోకవరం ఏప్రిల్ 14 (ప్రజా ప్రతిభ న్యూస్)**

నవభారత రాజ్యాంగ చట్ట నిర్మాత భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా గోకవరం దేవీ చౌక్ వద్ద ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి మంగళవారం ఉదయం బిజెపి నాయకులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు ఈ సందర్భంగా మండల బిజెపి అధ్యక్షులు ఇనకోటి బాపన్న దొర, బిజెపి సీనియర్ నాయకుడు ఉంగరాల ఆది విష్ణు మాట్లాడుతూ అంబేద్కర్ జీవితము నేటి యువతరానికి స్ఫూర్తిదాయకమని ఆయన జీవితము వడ్డించిన విస్తరి కాదని పూలపాన్పు కాదని ఆయన ప్రస్థానం నల్లేరు మీద నడకలాగా సాగలేదని అనేక అటు పోట్లను ఎదుర్కొని పేదరికాన్ని అధిగమించి అంటరానితనాన్ని అధిగమించి తన మేధాశక్తి చేత తన ప్రతిభా పాటవాల చేత అత్యున్నతమైనటువంటి స్థానానికి చేరుకున్నారని భారత రాజ్యాంగ పరిషత్ చైర్మన్గా భారత రాజ్యాంగ నిర్మాణంలో ప్రధాన పాత్ర వహించి దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచారని, తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా బిజెపి కార్యదర్శి కోనా వెంకట సురేష్, మండల బిజెపి కోశాధికారి ముమ్మిడివరపు రామకృష్ణ, మామిడి వీర వెంకట సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు



## రోగులకు పండ్లు పంపిణీ చేసిన జుత్తుగ నాని



**గోకవరం ఏప్రియల్ 14 (ప్రజా ప్రతిభ న్యూస్)**

ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి సందర్భంగా ఆయన జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ గోకవరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పంపిణీ చేశారు రంప ఎర్రం పాలెం గ్రామానికి చెందిన జుత్తుక నాని. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఎంతో కొంత పేదరిక సహాయం చేయాలని ఒక ఉద్దేశంతో తూర్పుగోదావరి జిల్లా మానవ హక్కుల ఫౌండేషన్ అధ్యక్షులు బత్తిన రామకృష్ణ కోరిక మేరకు సుమారు 50 మంది పేషెంట్లకు హాస్పటల్ అభివృద్ధి కమిటీ సభ్యులు రాయవరపు శ్రీను, అల్లాడి అరుణ, హాస్పటల్ సూపరిండెంట్ డాక్టర్ ఎల్ రామలక్ష్మి ఆధ్వర్యంలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ పండ్లు పంపిణీ కార్యక్రమంలో ప్రముఖ ఫార్మసిస్ట్ కరాసు శివరామకృష్ణ, ఎల్ఐసి సీనియర్ ఏజెంట్ గారబోయిన శ్రీనివాస్, ప్రముఖ డిస్టెన్స్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూట్ నిర్వాహకులు వైవి, తదితరులు ఈ రోగులకు పండ్లు పంపిణీ చేసిన కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ సందర్భంగా ప్రముఖ దాత జుత్తుక నాని మాట్లాడుతూ ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని ప్రతి సంవత్సరం సేవా కార్యక్రమం చేయాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు దాత జుత్తుగా నానిని డాక్టర్ రామలక్ష్మి అభినందిస్తూ ప్రతి ఒక్కరిలోనూ సేవా గుణం కలిగి ఉండాలని ఆమె అభినందించారు. ఈ సందర్భంగా రంప ఎర్రంపాలెం గ్రామానికి చెందిన కొండేపూడి వెంకట్ కుమార్, కొండేపూడి చైతన్య, నక్కా రమేష్, ఈత కొట్టు సురేష్, కొండేపూడి రాహుల్, ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్ ఝాన్సీ, డాక్టర్ భాగ్యశ్రీ,మరియు హెడ్ నర్స్ విమల కుమారి, నర్స్ భాగ్యలక్ష్మి, వై సుధారాణి, మెడికల్ సిబ్బంది పవన్, రవణ, జీవ, త్రివేణి, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## సెలవు రోజునా ఇసుక

## అక్రమ రవాణా చేస్తున్న బర్ల బాబురావు...

**- పోలీసుల ఆదేశాలు లెక్కచేయని**

**ఇసుక ర్యాంపు యాజమాన్యం**

**- రోడ్డుపై ఇసుక కారుతూ ప్రజలకు ఇబ్బందులు**



**సీతానగరం, ఏప్రిల్ 14 (ప్రజా ప్రతిభ న్యూస్)**

డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా ఇసుక ర్యాంపులకు సెలవు ప్రకటించినప్పటికీ, సీతానగరం మండలంలో అక్రమంగా ఇసుక రవాణా జరగడం కలకలం రేపింది. రఘుదేవపురం పక్కిలంక బ్లాక్-1 ప్రాంతం నుంచి ఓ లారీలు హైట్‌లోడ్‌తో ఇసుక తరలిస్తూ రోడ్డుపై కారుస్తూ వెళ్లడం స్థానికులను ఆందోళనకు గురిచేసింది.పోలీసులు, రెవెన్యూ అధికారులు ఈరోజు ఎటువంటి ఇసుక లారీలు తిరగకూడదని ముందస్తుగా ర్యాంపు నిర్వాహకులకు తెలియజేసినట్లు సమాచారం. అయినప్పటికీ బర్ల బాబురావు అనే వ్యక్తి ఎటువంటి అనుమతులు లేకుండా బిల్లులు లేకుండా ఇసుక రవాణా కొనసాగించాడని స్థానికులు ఆరోపిస్తున్నారు.ఇసుకను అధికంగా లోడ్ చేయడంతో రోడ్డుపై కారిపోవడం వల్ల వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయని, ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.అధికారుల ఆదేశాలను పట్టించుకోకుండా "మనల్ని ఎవడ్రా ఆపేది" అన్న ధోరణితో అక్రమ రవాణా సాగుతుండడం పై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ ఘటనపై పక్కిలంక బ్లాక్ వన్ బాబురావు పై సంబంధిత అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని అంబేద్కర్ సంగస్తులు, గ్రామస్తులు, డిమాండ్ చేస్తున్నారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు



**గోకవరం, ఏప్రిల్ 14, (ప్రజా ప్రతిభ న్యూస్)**

గోకవరం స్థానిక సంజీవయ్య నగర్ లో బాబు జగ్జీవన్ రామ్ కమ్యూనిటీ భవనం ఆవరణంలో గోకవరం మండల ఎం. ఎస్. పి అధ్యక్షులు గరబారపు శ్రీనివాస్ మాదిగ, మరియు ఎం.ఆర్.పి.ఎస్ గోకవరం మండల అధ్యక్షులు చాపల సూరిబాబు మాదిగ ఆధ్వర్యంలో ప్రపంచ మేధావి (భీంరావ్ రాంజీ అంబేద్కర్ )డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి 135వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం శ్రీనివాస్ మాదిగ మాట్లాడుతూ డా " బి ఆర్ అంబేద్కర్ గారు ప్రముఖ భారతీయ న్యాయవాది,రాజకీయ నేత, ఆర్థిక శాస్త్రవేత్త,గొప్ప సంఘసంస్కర్త, అంటరానితనం, కుల నిర్మూలన కోసం ఎంతో కృషి చేసిన కృషి వరుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి ఆయన కొనియాడారు . ఆ మహనీయుని కృషి మరువలేనిదని ప్రతి ఒక్కరు ఆయన అడుగుజాడల్లో నడవాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఎమ్మెస్ పి గోకవరం మండల ఉపాధ్యక్షులు ములపర్తి నాగేశ్వరరావు మాదిగ, గోకవరం ఎంపీటీసీ 1 తోలేటి రాంప్రసాద్ మాదిగ ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు బొడ్డపాటి వీర చంద్రం మాదిగ గున్నూరి లాజరు మాదిగ అరసాల జాన్ ప్రసాద్ మాదిగ అరసాల మోహన్ మాదిగ అరసాల శ్రీను మాదిగ చింతాటి రవి మాదిగ చింతాటి గణేష్ మాదిగ చీకట్ల శేఖర్ మాదిగ అరసాల వెంకన్న మాదిగ కందుకూరి నాగరాజు మాదిగ గొర్త ప్రభుదాస్ మాదిగ కందుకూరి వెంకన్న మాదిగ గొర్త రాజు మాదిగ కందుకూరి శివయ్య మాదిగ చింతాటి రాజు మాదిగ తాళ్లూరి పండు మాదిగ వేమగిరి అరవాలి మాదిగ కందుకూరి నరసయ్య మాదిగ బొడ్డపాటి చెర్రీ మాదిగ దొండపాటి వెంకన్న మాదిగ చీకట్ల రవి మాదిగ తోలేటి వినయ్ మాదిగ చింతాటి మున్న మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## మల్లవరంలో ఘనంగా జరిగిన అంబేద్కర్ వేడుకలు



**గోకవరం ఏప్రిల్ 14 (ప్రజా ప్రతిభ న్యూస్)**

తూర్పుగోదావరి జిల్లా గోకవరం మండలం మల్లవరం గ్రామంలో అంబేద్కర్ జయంతి వేడుకల్లో మల్లవరం యూత్ టీమ్ అంత కలిసి భారీ ఎత్తులో ఘనమైన ర్యాలీ జరిపించి అనేకమైన కార్యక్రమాలు జరిపిస్తూ మరియు అంబేద్కర్ విగ్రహం వద్ద పూలమాలలతో అలంకరించి అనేకమందికి అంబేద్కర్ యొక్క ఆశయాలను తెలుపుతూ వివరిస్తూ మాట్లాడడం జరిగింది ఇందులో భాగంగా సిద్ధబత్తుల సతీష్ కాటుమళ్ళ పండు కొరమాటి లక్ష్మణరాజ్ మునగాడ రాజు మద్ద అభిషేక్ గొల్లపల్లి రాజు రాచపల్లి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు

## రంప ఎర్రం పాలెంలో డాక్టర్

## బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు



**గోకవరం ఏప్రిల్ 14 (ప్రజా ప్రతిభ న్యూస్)**

ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 జయంతి వేడుకలు మండలంలోని ఘనంగా నిర్వహించారు యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకలకు పలువురు ప్రముఖులు హాజరయ్యారు ముందుగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమానలేసి ఘనంగా నివాళులర్పించారు అనంతరం ఆయన నీలి రంగు జెండా ఎగరవేశారు. అంబేద్కర్ యువజన సంఘ సభ్యులు నక్క రమేష్ గుల్ల రాంబాబు తలారి వంశీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి మానవ హక్కుల ఫౌండేషన్ తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు బత్తిన రామకృష్ణ వ్యాఖ్యాతగా వ్యవహరించగా ప్రభుత్వ ఆస్పటల్ అభివృద్ధి కమిటీ మాజీ చైర్మన్ పెనుగొండ సత్యానందం ముగింపు ఉపన్యాసాన్నిచ్చారు గ్రామంలోని అంబేద్కర్ విగ్రహ దాత అల్లాడి ఇమ్మానుయేలు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జీవిత చరిత్రను గ్రామస్తులకు వివరించారు. గోకవరం మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పాటి రాంబాబు, గ్రామ మాజీ సర్పంచ్ తొట్ట సత్యనారాయణ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కి పూలమాలలు వేసి జయంతి ఉత్సవాల్లో పాల్గొని నివాళులర్పించారు, ఈ కార్యక్రమంలో ఫీల్డ్ లేబర్ కో-ఆపరేటివ్ సొసైటీ చైర్మన్ తాడేపల్లి ప్రసాద్ కార్యదర్శి గోవ్వడ అన్నవరం, దళిత పెద్దలు పోలవరపు పాండవులు, గుడిసె శేషయ్య, గోలి ముసలయ్య, బత్తిన ముసలయ్య, హాజరు కాగా అంబేద్కర్ యువజన సంఘ సభ్యులు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించి అనంతరం జిల్లా పరిషత్ హైస్కూల్లో ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం గ్రామంలోని భారీ అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామంలో ఉన్న అంబేద్కర్ యువజన సంఘ సభ్యులు మహిళలు యువకులు వందలాదిగా హాజరై డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఘన నివాళులర్పించారు. అనంతరం గ్రామ పురవీధుల్లో భారీ ఊరేగింపు నిర్వహించారు.

## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



**మార్కాపురం జిల్లా ప్రతినిధి / కొండ్రు వెంకటేశ్వర్లు, ఏప్రిల్ 14 ( ప్రజా ప్రతిభ)**

మండల కేంద్రమైన కొనకనమిట్ల తహశీల్దార్ కార్యాలయంలో మంగళవారం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. తహశీల్దార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ బత్తుల శ్రీనివాసరావు నేతృత్వం వహించారు.ముందుగా బాబా సాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆర్.ఐ బత్తుల శ్రీనివాసరావు మాట్లాడుతూ.. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశానికి అద్భుతమైన రాజ్యాంగాన్ని అందించిన మహనీయుడు అంబేద్కర్ అని కొనియాడారు. ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ పాటించాలని, రాజ్యాంగ ప్రణాళికలు నిరంతరం కొనసాగేలా బాధ్యతగా చర్యలు తీసుకోవాలని కోరారు. ముఖ్యంగా ప్రతి విద్యార్థి మరియు ఉద్యోగి అంబేద్కర్ చూపిన మార్గంలో నడుస్తూ, ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో తహశీల్దార్ కార్యాలయ జూనియర్ సహాయకులు రాజశేఖర్, గ్రామ రెవెన్యూ అధికారులు జానయ్య, ఎం.ఎన్.వి. దిలీప్ కుమార్, గ్రామ సర్వేయర్లు, గ్రామ సహాయకులు మరియు ఇతర రెవెన్యూ సిబ్బంది పాల్గొని అంబేద్కర్‌కు నివాళులు అర్పించారు.

## ప్రమాదకరంగా మురికి కాలువ



**జీవీఎంసీ 80 వ వార్డు, ఏప్రిల్ 14, ( ప్రజా ప్రతిభ ) :**

అనకాపల్లి పట్టణంలోని జీవీఎంసీ పరిధిలో గల 80 వార్డులోని బొడ్డేడ కళ్యాణ్ మండపం దగ్గర గల మురికి కాలువ ప్రమాదకరంగా మారింది. కాల్వపైన కల్వర్టు విరిగి, దెబ్బతినడంతో అటువైపు వెళుతున్న వాహనాలు కాలువలో పడిపోతున్నాయి. దీంతో వాహన చోదకులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. మంగళవారం ఒక కారు మార్కెట్లోకి వస్తుండగా కాలంలో పడి దిగిపోయింది. దీంతో వాహన చోదకుడు అందులో ప్రయాణిస్తున్న ప్రయాణికులు చాలా సేపు అవస్థలు పడ్డారు. చివరకు చాలా కష్టాలు పడే వాహనాన్ని బయటకు తీశారు. చాలా రోజులుగా కల్వర్టు బాగు చేయమని 80వ వార్డులో గల స్థానికులు జీవీఎంసీ అధికారులకు విన్నవించిన పట్టించుకునే నాధుడు లేడని వాపోతున్నారు. ఇకనైనా స్పందించి కల్వర్టు బాగు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

## ఘనంగా అనకాపల్లి జిల్లాలో

## అంబేద్కర్ 135వ జయంతోత్సవ వేడుకలు

**- ఆకట్టుకున్న విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు**





**అనకాపల్లి జిల్లా బ్యూరో /ఎలమంచిలి (జర్నలిస్ట్ నాగేశ్వరరావు) ప్రజా ప్రతిభ: ఏప్రిల్ 14**

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి ఉత్సవాల పురస్కరించుకొని అనకాపల్లి జిల్లా కలెక్టర్ విజయ్ కృష్ణన్ నేత్రత్వంలో నియోజకవర్గ కేంద్ర మైన ఎలమంచిలి కొక్కిరాపల్లి గురుకుల పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ఎలమంచిలి నియోజకవర్గ ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్, ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రహదారుల కార్పొరేషన్ చైర్మన్ టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ ప్రగడ నాగేశ్వరరావు, రాష్ట్ర గవర కార్పొరేషన్ చైర్మన్ మల్ల సురేంద్ర పలువురు ముఖ్యులు కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా కొక్కిరాపల్లి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకులంలో విద్యార్థులు ప్రిన్సిపల్ గ్రేస్ నేతృత్వంలో ఘన స్వాగతం పలికారు. అనంతరం బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వలన చేసి ఘనంగా నివాళులర్పించారు. సంఘసంస్కర్తగా, ఆర్థికవేత్తగా దళితులు, మహిళలు హక్కుల కోసం పోరాడిన నేతగా చిరస్మరణీయ సేవలందించడంతోపాటు అంటరానితనం నిర్మూలన, విద్య సమానత్వం కోసం జీవితాంతం కృషి చేసిన ఘనత దక్కుతుందన్నారు. రాజ్యాంగ ముసాయిదా కమిటీ చైర్మన్ గా రాజ్యాంగంలోని ప్రాథమిక హక్కులను పొందుపరిచి నవ సమాజ స్థాపనకు బాటలు వేసిన మహనీయుడు బాబా సాహెబ్ అంబేద్కర్ అని అన్నారు. విద్యార్థులను ఉద్దేశించి జిల్లా కలెక్టర్ విజయ్ కృష్ణన్ మాట్లాడుతూ ఆశయ సాధన తో పని చేస్తే సాధించలేనిది ఏమీ ఉండదని ప్రతి ఒక్కరూ లక్ష్యాన్ని చేరుకోవడానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. జాయింట్ కలెక్టర్ శౌర్య మాన్ పట్నాయక్ మాట్లాడుతూ అంబేద్కర్ సేవలను కొనియాడారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే విజయ్ కుమార్, ఎమ్మెల్యే బండారి సత్యనారాయణమూర్తి, రాష్ట్ర రహదారుల కార్పొరేషన్ చైర్మన్ రాష్ట్ర గవర కార్పొరేషన్ చైర్మన్ మల్ల సురేంద్ర తో పాటు సోషల్ వెల్ఫేర్ డిడి రామానందం, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ సత్య పద్మ, ఏపీఎస్ఆర్టీసీ డిపిటివో ప్రవీణ్, డి సి ఓ గ్రేస్ అత్యధిక సంఖ్యలో గురుకులాల అధ్యాపకులు అధికారులు విద్యార్థులు, తల్లిదండ్రులు కార్యక్రమంలో పాల్గొన్నారు

## బిఆర్ అంబేద్కర్ కు ఘన నివాళులర్పించిన

## స్పీకర్ అయ్యన్న, హోంమంత్రి వంగలపూడి అనిత

**నాతవరం, ఏప్రిల్,14, ప్రజా ప్రతిభ.**

బిఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా మంగళవారం స్థానిక ఎస్సీ కాలనీ లో గల అంబేద్కర్ విగ్రహానికి స్పీకర్ అయ్యన్నపాత్రుడు హోమ్ మంత్రి వంగలపూడి అనిత పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు అనంతరం స్థానిక ఎస్సీ కాలనీలో ప్రధానమంత్రి సూర్య ఘర్ 40 సోలార్ ప్లాంట్లను ప్రారంభోత్సవం చేశారు ఈ సందర్భంగా స్పీకర్ మాట్లాడుతూ పూర్తి సబ్సిడీతో దళితవాడలను అభివృద్ధి చేయాలనే ఉద్దేశంతోనే కూటమి ప్రభుత్వం సోలార్ ప్లాంట్లను మంజూరు చేసిందని ఒక్కో ఇంటికి 1,50,000 సబ్సిడీతో ప్రభుత్వం అందిస్తుందని దీన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ,ఏపీ ట్రాన్స్కో డిప్యూటీ ఇంజనీర్ ఎస్ రామకృష్ణ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎఫ్ఓ సునీల్ కుమార్ , అసిస్టెంట్ ఇంజనీర్ ఎస్, చంద్రమౌళి వెలమ కార్పొరేషన్ డైరెక్టర్ సూర్యచంద్ర, మాజీ ఎంపీపీ నేతల విజయ్ కుమార్ మాజీ ఎస్సీ సెల్ అధ్యక్షులు బంగారు సూరిబాబు, ఎస్సీ సెల్ అధ్యక్షులు లంక బుచ్చిబాబు, సామర్ల రామారావు అంబేద్కర్ యూత్ తదితరులు పాల్గొన్నారు

## నాతవరంలో స్పీకర్ అయ్యన్న, హోంమంత్రి వంగలపూడి

# అనిత పోలీస్ స్టేషన్ నూతన భవన సముదాయం ప్రారంభోత్సవం





**నాతవరం, ఏప్రిల్ 14, ప్రజా ప్రతిభ**

అనకాపల్లి జిల్లా నాతవరం మండల కేంద్రంలో మంగళవారం అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు, రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత విస్తృతంగా పర్యటించారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతిని పురస్కరించుకుని, నాతవరం ఎస్సీ కాలనీలోని అంబేద్కర్ విగ్రహానికి వారు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పీఎం సూర్యఘర్ పథకంలో భాగంగా స్థానిక లబ్ధిదారులు ఏర్పాటు చేసుకున్న సోలార్ గృహాన్ని వారు ప్రారంభించారు. వీటితో పాటు నాతవరం, కృష్ణదేవిపేట, గొలుగొండ మండలాల్లో నూతనంగా నిర్మించిన పోలీస్ స్టేషన్ భవనాలను వారు లాంఛనంగా ప్రారంభించి ప్రజలకు అంకితం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో హోంమంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ, స్పీకర్ అయ్యన్నపాత్రుడి ఆశీర్వాదంతోనే తాను ఈ స్థాయికి ఎదిగానని, ఆయన తన పదవికి పూర్తిస్థాయిలో న్యాయం చేస్తున్నారని కొనియాడారు. నర్సీపట్నం అభివృద్ధికి అయ్యన్న కుటుంబం విశేష కృషి చేస్తోందని పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఆగిపోయిన పోలీస్ స్టేషన్ల నిర్మాణాలను తమ ప్రభుత్వమే పూర్తి చేసిందని, ఎస్సీ సబ్ ప్లాన్ నిధులతో దళితవాడలను అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. గంజాయి రహిత సమాజమే లక్ష్యంగా ఈగల్ టాస్క్ ఫోర్స్ ఆధ్వర్యంలో కఠిన చర్యలు తీసుకుంటున్నామని, ఆరు నెలల్లో నియోజకవర్గంలో గంజాయిని నిర్మూలిస్తామని స్పష్టం చేశారు. నేర ప్రవృత్తి కలిగిన రౌడీషీటర్లపై పీడీ యాక్ట్ అమలు చేస్తామని ఆమె హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా , అనకాపల్లి డిఎస్పి శ్రావణి, నర్సీపట్నం డిఎస్పి పి శ్రీనివాసరావు, నర్సీపట్నం ఆర్డిఓ వివి రమణ, తహసిల్దార్ చందన రేఖ, ఎంపీడీవో ఎం, సత్య శ్రీనివాస్ నర్సీపట్నం రూరల్ సీఐ ఎల్ రేవతమ్మ నాతవరం ఎస్సై వై, తారకేశ్వరరావు స్థానిక నాయకులు, తాండవ ప్రాజెక్ట్ చైర్మన్ కరకు సత్యనారాయణ, మండల పరిషత్ అధ్యక్షులు, సాగిన లక్ష్మణమూర్తి, వెలమ కార్పొరేషన్ డైరెక్టర్ సూర్యచంద్ర, టిడిపి మండల పార్టీ అధ్యక్షులు నందిపల్లి వెంకటరమణ, పిఎసిఎస్ చైర్మన్ లు, మాజీ ఎంపీపీలు, మాజీ గ్రామ కమిటీ అధ్యక్షులు, వివిధ శాఖల ప్రభుత్వ అధికారులు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు మహిళలు టిడిపి అభిమానులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి రహిత రాష్ట్రంగా ఆంధ్ర ప్రదేశ్: స్పీకర్ అయ్యన్నపాత్రుడు హోమ్ మంత్రి అనిత

**- అనకాపల్లి జిల్లాలో మూడు నూతన పోలీస్ స్టేషన్ ల భవనాలు ప్రారంభోత్సవం**





**అనకాపల్లి జిల్లా బ్యూరో (జర్నలిస్ట్ జె .నాగేశ్వరరావు)ప్రజా ప్రతిభ ఏప్రిల్ 14:**

గంజాయి రహిత రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ ను తీర్చిదిద్దడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని స్పీకర్ అయ్యన్నపాత్రుడు హోం మంత్రి వంగలపూడి అనిత అన్నారు. అనకాపల్లి జిల్లాలోని నర్సీపట్నం సబ్ డివిజన్ పరిధిలో నాతవరం ,కృష్ణదేవిపేట, గొలుగొండ మండలాలలో స్పెషల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ స్కీం కింద ఒక్కో పోలీస్ స్టేషన్ 2.5 కోట్ల రూపాయలను వెచ్చించి ఆంధ్రప్రదేశ్ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఆధునిక పరిజ్ఞానంతో సీసీటీవీ కెమెరాలు కౌన్సిలింగ్ గదులు మహిళా పోలీసులకు ప్రత్యేక విశ్రాంతి కదులు బందోబస్తు విధులకు వచ్చే సిబ్బందికి అవసరమైన వసతులు కల్పనతో నూతన పోలీస్ స్టేషన్ లు నిర్మించారు. ప్రారంభోత్సవం సందర్భంగా స్పీకర్ అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజల భద్రతకు పెద్దపీట వేస్తూ పోలీస్ స్టేషన్లను ఆధునికరిస్తుందని జిల్లా పోలీసులు గత రెండు సంవత్సరాలుగా మంచి ఫలితాలను సాధిస్తున్నారని అన్నారు. ముఖ్యంగా నాతవరం గొలుగొండ ప్రాంతాలలో గంజా అక్రమ రవాణా దారులపై గట్టిగా ఉంచాలని ఎటువంటి సిఫార్సులకు తావు లేకుండా కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులను ఆదేశించారు. అనంతరం హోం మంత్రి అనిత మాట్లాడుతూ రాష్ట్రాన్ని గంజాయి రహిత ఆంధ్ర ప్రదేశ్ గా మార్చడమే సంకల్పంగా చర్యలు చేపడుతున్నామని యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని గంజాయి కేసుల్లో పట్టి పడితే కఠిన శిక్షలు తప్పవని హెచ్చరించారు. అంతేకాకుండా భవిష్యత్తు నాశనం అవుతుందని హెచ్చరించారు ప్రజలకు సత్వర సేవలందించడం లక్ష్యంగా మౌలిక సదుపాయాలు కల్పన జరుగుతుందని అన్నారు. విశాఖ రేంజ్ అయిది గోపీనాథ్ జెట్టి మాట్లాడుతూ ఆధునిక భవనాల వల్ల సిబ్బంది పనితీరు మరింత మెరుగుపడటంతో పాటు ప్రజలకు వేగవంతమైన సేవలు అందుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా మాట్లాడుతూ శాంతిభద్రతలకు సంబంధించి భవనాల ద్వారా పోలీసింగ్ వ్యవస్థ మరింత బలోపేతం అవుతుందని అంతేకాకుండా ప్రజల విశ్వాసాన్ని పంపించడంలో కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. అనంతరం నాతవరం ఎస్సీ కాలనీలో జరిగిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నాటు 35వ జయంతి వేడుకల్లో స్పీకర్ అయినపాత్రుడు హోం మంత్రి అనిత ఇతర అధికారులు పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారుఈ కార్యక్రమంలో ఆర్డీవోరమణ, అడిషనల్ ఎస్పీ ఎల్.మోహన రావు, అనకాపల్లి సబ్ డివిజన్ డీఎస్పీ ఎం.శ్రావణి, నర్సీపట్నం డీఎస్పీ పి.శ్రీనివాసరావు, రూరల్ సీఐ ఎల్.రేవతమ్మ, ఎస్సైలు తారకేశ్వరరావు (నాతవరం), రిషికేశ్ రావు (కృష్ణదేవిపేట), రామారావు (గొలుగొండ), స్థానిక ప్రజాప్రతినిధులు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రారంభమైన జాతీయ అగ్నిమాపక వారోత్సవాలు

**- 14వ నుండి 20వ తేదీ వరకు అగ్ని ప్రమాదాలపై అవగాహన కార్యక్రమాలు..**

**- మొదటి రోజు కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎలమంచిలి మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ రాజు**

**- ఫైర్ స్టేషన్ ఆఫీసర్ డి రాంబాబు నేతృత్వంలో కరపత్రాలు పంపిణీ .**





**అనకాపల్లి జిల్లా బ్యూరో (జర్నలిస్ట్ నాగేశ్వరరావు) ప్రజా ప్రతిభ ఏప్రిల్ 14:**

జాతీయ అగ్నిమాపక వారోత్సవాలు అనకాపల్లి జిల్లా వ్యాప్తంగా ఘనంగా ప్రారంభమయ్యాయి. ఏప్రిల్ 14 నుండి 20వ తేదీ వరకు నిర్వహించే కార్యక్రమాలలో భాగంగా వివిధ అగ్ని ప్రమాదాలపై అవగాహన కల్పించడంతోపాటు ప్రమాదాల నివారణకు ఏ విధమైన చర్యలు చేపట్టాలో తెలిపే విధంగా కార్యక్రమాలు నిర్వహిస్తామని ఎలమంచిలి అగ్నిమాపక శాఖ అధికారి డి రాంబాబు తెలిపారు. అగ్నిమాపక వారోత్సవాలు పురస్కరించుకొని మొదటి రోజు ఎలమంచిలి మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ రాజు చేతుల మీదుగా జెండా ఊపి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం కరపత్రాల పంపిణీ ద్వారా కార్యక్రమాలను వివరించారు. ఈ సందర్భంగా అగ్నిమాపక శాఖ అధికారి రాంబాబు మాట్లాడుతూ ఏప్రిల్ 14, 1944లో బొంబాయి వాడరేవులో మందు గుండు సామాగ్రి పేలుడు ఘటనకు సంబంధించి 66 మంది అగ్నిమాపక సిబ్బంది మరణించడంతో వారి సంస్మానార్ధం జాతీయ అగ్నిమాపక వారోత్సవాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రసాద్ రాజు మాట్లాడుతూ అగ్ని ప్రమాదాలపై ప్రతి ఒక్కరు అవగాహన పెంచుకోవాలని గ్యాస్ పేలుడు, పరిశ్రమలు, కార్యాలయాలు, పాఠశాలలు, రైలు ప్రమాదాలు వంటి ఘటనలు చోటు చేసుకున్న సమయంలో ఎలాంటి చర్యలు తీసుకోవాలో ప్రతి ఒక్కరు తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అందుకు అగ్నిమాపక సిబ్బంది వారు రోజులపాటు నిర్వహించే అవగాహన కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయి అన్నారు. కార్యక్రమములో అగ్నిమాపక సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు. ముందుగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి పురస్కరించుకుని చిత్రపటానికి పూలమానాలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సేవలు అందరికీ ఆదర్శప్రాయం

**- ఉత్తరేంద్ర జనసేన పార్టీ వ్యవహారాల ప్రతినిధి సుందరపు సతీష్ కుమార్**




**అనకాపల్లి జిల్లా బ్యూరో/అచ్చుతాపురం ( జర్నలిస్ట్ నాగేశ్వరావు)ప్రజా ప్రతిభ ఏప్రిల్ 14:**

భారత రాజ్యాంగ నిర్మిత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సేవలు అందరికీ ఆదర్శప్రాయమని ఉత్తరాంధ్ర జనసేన పార్టీ వ్యవహారాల ఇంచార్జ్ సుందరపు సతీష్ కుమార్ అన్నారు. బిఆర్ అంబేద్కర్ 135వ జయంతి ఉత్సవాల పురస్కరించుకొని అచ్యుతాపురం మండలం ఎర్రవరం గ్రామంలో కూటమినేతలతో కలిసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నియోజకవర్గ జనసేన వీర మహిళ మోటూరు శ్రీవేణి కొండకర్ల జనసేన నాయకులు పప్పుల రమణ మాజీ ఎంపీటీసీ ప్రసాద్ హరిపాలెం జనసేన నాయకులు అప్పలనాయుడు అగ్గల భాస్కరరావు గూడెల కనకారావు అగ్గాల హనుమంతరావు నిర్మల కోటి బాబు నర్మల రమణ రిసా అప్పలస్వామి గంగిరెడ్డి గౌరీ అప్పలరాజు గంగిరెడ్డి గంగాజలం అగ్గాల రాజారావు కొండలరావు తమలపాకు ఈశ్వరరావు గాలి రాజు తదితరులు పాల్గొన్నారు.

## స్వీయ గణన విధానం పై అన్ని వర్గాల వారికీ అవగాహన కల్పించాలి

**- జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్‌లి**

**అనకాపల్లి జిల్లా బ్యూరో ప్రజా ప్రతిభ (జర్నలిస్ట్ నాగేశ్వరావు)(కలెక్టరేట్ ) ఏప్రిల్14;**



జనగణన- 2027 ప్రక్రియలో భాగంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్వీయ గణన విధానంపై జిల్లావ్యాప్తంగా అన్ని వర్గాల వారికీ అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ శ్రీమతి విజయ కృష్ణన్ అధికారులను ఆదేశించారు. ఈ మేరకు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేస్తూ తొలిసారిగా ప్రజలే స్వయంగా తమ వివరాలను నమోదు చేసుకునే ఈ వినూత్న అవకాశాన్ని ఏప్రిల్ 16 నుంచి ఏప్రిల్ 30, 2026 వరకు కల్పిస్తున్నట్లు వెల్లడించారు. ఆసక్తి గల పౌరులు నిర్ణీత గడువులోగా https://se.census.gov.ఇఅ అనే పోర్టల్ ద్వారా తమ వివరాలను నమోదు చేసుకోవచ్చని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు జిల్లా యంత్రాంగం తరపున 15 రోజుల పాటు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. అన్ని వర్గాల ప్రజలకు ఈ ప్రక్రియపై అవగాహన కల్పించాలని, ముఖ్యంగా ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ ఉద్యోగులు, విద్యార్థులు, స్వయం సహాయక సంఘాల సభ్యులు, కార్మికులను భాగస్వాములను చేయాలని సంబంధిత శాఖల అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ప్రతి స్వర్ణ గ్రామం, స్వర్ణ వార్డు సచివాలయ సిబ్బంది రోజుకు కనీసం 10 నుంచి 20 మంది ఈ స్వీయ గణనలో చేదోడువాదోడుగా నిలవాలని ఆమె సూచించారు. అలాగే సమాజంలోని ప్రముఖ వ్యక్తులు, ప్రజా ప్రతినిధులు స్వయంగా తమ వివరాలను నమోదు చేసుకుని ఇతరులకు ఆదర్శంగా నిలవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. అయితే, ఈ స్వీయ గణన ప్రక్రియ పూర్తిగా స్వచ్ఛందమని, ఎవరిపైనా ఎటువంటి ఒత్తిడి లేదా బలవంతం చేయరాదని అలానే ఈ స్వీయ గణన లో పొందుపరచిన సమాచారం పూర్తీ సురక్షితమని కూడా ఆమె స్పష్టం చేశారు. దేశ భవిష్యత్తు ప్రణాళికలకు ఆధారమైన ఖచ్చితమైన గణాంకాల రూపకల్పనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి ఈ జాతీయ స్వీయ గణన విధానం కార్యక్రమం పై జిల్లా వ్యాప్తంగా అన్ని వర్గాల వారికీ అవగాహన కల్పించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సంబంధిత అధికారులకు జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ విజ్ఞప్తి చేశారు.

## అంబేద్కర్ జయంతి..గునుపూడిలో ఘనంగా ఊరేగింపు, అన్నదానం




**నక్కపల్లి మండలం,ఏప్రిల్ 14(ప్రజా ప్రతిభ ):**

గునుపూడి గ్రామం లో బి.ఆర్. అంబేద్కర్ 135 జయంతి సందర్భంగా గ్రామ ప్రజలు ఘనంగా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఊరేగింపు ర్యాలీ నిర్వహించి, అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులార్పించారు. ర్యాలీ గ్రామంలోని ప్రధాన విధుల గుండా సాగింది. యువకులు, పెద్దలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అంబేద్కర్ ఆశయాలను గుర్తుచేస్తూ నినాదలు చేశారు.అనంతరం గ్రామంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. గ్రామ ప్రజలు, పేదలకు భోజనం వడ్డించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు ఐనుంపూడి చిన్న పేర్ల రాజు, సురేష్ రాజు, అంబేద్కర్ కమిటీ ప్రెసిడెంట్ గంటా నూకరాజు, గ్రామ పెద్దలు దువ్వాడ రాజేష్, కిరణ్ దేవా, బొల్లం వరాల బాబు, బొందిలి అఖిల్, అజయ్, చంటమ్మా, మోస శ్రీను, దువ్వాడ కృష్ణ, నేతల వారంబాబు పాల్గొని అంబేద్కర్ సేవలను కొనియాడారు.

## బిఆర్ అంబేద్కర్ కు ఘన నివాళులర్పించిన స్పీకర్ అయ్యన్న, హోంమంత్రి వంగలపూడి అనిత



**నాతవరం, ఏప్రిల్,14, ప్రజా ప్రతిభ.**

బిఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా మంగళవారం స్థానిక ఎస్సీ కాలనీ లో గల అంబేద్కర్ విగ్రహానికి స్పీకర్ అయ్యన్నపాత్రుడు హోమ్ మంత్రి వంగలపూడి అనిత పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు అనంతరం స్థానిక ఎస్సీ కాలనీలో ప్రధానమంత్రి సూర్య ఘర్ 40 సోలార్ ప్లాంట్లను ప్రారంభోత్సవం చేశారు ఈ సందర్భంగా స్పీకర్ మాట్లాడుతూ పూర్తి సబ్సిడీతో దళితవాడలను అభివృద్ధి చేయాలనే ఉద్దేశంతోనే కూటమి ప్రభుత్వం సోలార్ ప్లాంట్లను మంజూరు చేసిందని ఒక్కో ఇంటికి 1,50,000 సబ్సిడీతో ప్రభుత్వం అందిస్తుందని దీన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ,ఏపీ ట్రాన్స్కో డిప్యూటీ ఇంజనీర్ ఎస్ రామకృష్ణ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎఫ్ఓ సునీల్ కుమార్ , అసిస్టెంట్ ఇంజనీర్ ఎస్, చంద్రమౌళి వెలమ కార్పొరేషన్ డైరెక్టర్ సూర్యచంద్ర, మాజీ ఎంపీపీ నేతల విజయ్ కుమార్ మాజీ ఎస్సీ సెల్ అధ్యక్షులు బంగారు సూరిబాబు, ఎస్సీ సెల్ అధ్యక్షులు లంక బుచ్చిబాబు, సామర్ల రామారావు అంబేద్కర్ యూత్ తదితరులు పాల్గొన్నారు

## 73రోజుల సమ్మెకు ముగింపు... మార్కాపురం స్లేట్ కార్మికులకు ఊరట.

**మార్కాపురం జిల్లా బ్యూరో / లుంజల శేఖర్ , ఏప్రిల్ 14,(ప్రజా ప్రతిభ):**

మార్కాపురం పట్టణంలో గత 73 రోజులుగా కొనసాగుతున్న, స్లేట్ పరిశ్రమ కార్మికుల సమ్మెకు ఎట్టకేలకు ముగింపు లభించింది. వేతనాల పెంపు డిమాండ్‌తో ది మార్కాపురం ఎనామిల్ స్లేట్ ఆపరేటర్స్, వర్కర్స్ యూనియన్, ది మార్కాపురం ప్లాస్టిక్ ఫ్రేమ్డ్ టిన్ స్లేట్స్ తయారీదారుల సంఘానికి చెందిన కార్మికులు చేపట్టిన ఈ సమ్మె కార్మిక కుటుంబాలపై తీవ్ర ప్రభావం చూపింది. ఈ పరిస్థితుల్లో జనసేన పార్టీ మార్కాపురం నియోజకవర్గ ఇంచార్జ్ ఇమ్మడి కాశీనాథ్ మధ్యవర్తిత్వం వహించి యాజమాన్యంతో పలు దఫాలుగా చర్చలు జరిపారు. కార్మికుల వేతనాల పెంపు, వారి సమస్యల పరిష్కారం వంటి అంశాలపై సమగ్రంగా చర్చించి యాజమాన్యాన్ని ఒప్పించారు. ఈ చర్చలు సఫలీకృతమవడంతో కార్మికుల డిమాండ్లకు తగిన పరిష్కారం లభించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా కాశీనాథ్ మాట్లాడుతూ, కార్మికులు ఎదుర్కొంటున్న ఆర్థిక ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని యాజమాన్యంతో చర్చలు జరిపామని, కార్మికులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకున్నామని చెప్పారు. దీర్ఘకాలంగా నిలిచిపోయిన ఉత్పత్తి తిరిగి ప్రారంభం కావడం వల్ల కార్మికులకు ఉపాధి లభిస్తుందని, వారి కుటుంబాలకు ఉపశమనం కలుగుతుందని పేర్కొన్నారు. సమ్మె ముగియడంతో రేపటి నుండి మూతపడిన ఫ్యాక్టరీలు మళ్లీ ప్రారంభం కానున్నాయి. దీని వల్ల మార్కాపురం స్లేట్ పరిశ్రమ మళ్లీ చురుకుదనం సంతరించుకోనుంది. స్థానికంగా వందలాది కార్మికులకు ఉపాధి అవకాశాలు పునరుద్ధరించబడనున్నాయి. ఈ పరిణామంపై కార్మికులు సంతోషం వ్యక్తం చేస్తూ, తమ సమస్యల పరిష్కారానికి కృషి చేసినందుకు కాశీనాథ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. మార్కాపురం పరిశ్రమలకు ఇది కొత్త ఊపిరి పోసిన నిర్ణయంగా స్థానికులు అభిప్రాయపడుతున్నారు.



# ఒక ఆలోచనకు భయమా, మావిగన్ చుట్టూ రాజకీయ వేడి.

## యర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్.

ప్రకాశం జిల్లా బ్యూరో / కుందురు శ్రీనివాసరెడ్డి, ఏప్రిల్ 14,(ప్రజా ప్రతిభ):

మావిగన్ ప్రతిపాదన చుట్టూ రాజకీయ చర్చలు మరింత తీవ్రతరం అయ్యాయి. ఒక ఆలోచనకు అంత భయం ఎందుకని, ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ తీవ్ర స్థాయిలో ప్రశ్నించారు. మాజీ సిఎం జగన్మోహన్ రెడ్డి తీసుకొచ్చిన, మావిగన్ ప్రతిపాదనపై తెలుగుదేశం పార్టీ నేతలు అనవసర ఆందోళనలో ఉన్నారని ఆరోపించారు. పదమూడు రోజుల క్రితం జగన్మోహన్ రెడ్డి మీడియా సమావేశంలో, మావిగన్ ప్రతిపాదనను ప్రజల ముందుకు తీసుకువచ్చారని, ఆ రోజు నుంచి అది రాష్ట్రవ్యాప్తంగా విధాన చర్చగా మారాల్సిన అంశమని తెలిపారు. కానీ ఆ చర్చను పక్కదారి పట్టించి రాజకీయంగా వ్యక్తిత్వ దాడుల వైపు మళ్లించారని విమర్శించారు. మావిగన్ ప్రతిపాదనపై మొదటగా అసహన వ్యాఖ్యలు చేయించి, దాన్ని చెత్త ప్రతిపాదనగా చిత్రీకరించే ప్రయత్నాలు జరిగాయని అన్నారు. తరువాత అదే అంశంపై విరుద్ధమైన వ్యాఖ్యలు చేసి ప్రజల్లో గందరగోళం సృష్టించారని ఆరోపించారు. సీఆర్డీఏ, మావిగన్ మధ్య సంబంధం ఉందని కొత్త కథనాలు తెరపైకి తీసుకురావడం ద్వారా అసలు చర్చను తప్పుదారి పట్టించారని పేర్కొన్నారు. మావిగన్ ప్రతిపాదన ప్రజల్లో బలంగా చర్చకు వస్తుండటంతో అసలు అంశాన్ని పక్కన పెట్టి, దృష్టి మళ్లించే వ్యూహాలు అమలు చేస్తున్నారని తెలిపారు. వ్యక్తిత్వ హననం లక్ష్యంగా ప్రచారాలు చేయడం, అనుకూల మీడియా ద్వారా వరుస కథనాలు రాయించడం, ఫ్లెక్సీలు ఏర్పాటు చేయించడం వంటి చర్యలు కొనసాగుతున్నాయని విమర్శించారు. వాదనతో గెలవలేని పరిస్థితుల్లో వ్యక్తిత్వాన్ని దెబ్బతీయడమే లక్ష్యంగా మారిందని మండిపడ్డారు. రాజకీయంగా ఎదుర్కోలేక వ్యక్తిగత దాడులకు దిగడం సరైన పద్ధతి కాదని అన్నారు. చరిత్రలో ఇలాంటి ప్రయత్నాలు తాత్కాలిక ప్రభావమే చూపుతాయని, చివరికి ప్రజలే నిజాన్ని నిర్ణయిస్తారని స్పష్టం చేశారు. ప్రజల విశ్వాసం పొందిన నాయకుడిని ఎవరూ కూల్చలేరని, ఎంతటి ప్రచారాలు జరిగినా ప్రజల తీర్పే తుది నిర్ణయమని పేర్కొన్నారు. ప్రజా సమస్యలపై చర్చ జరగాల్సిన




సమయంలో వ్యక్తిగత విమర్శలు పెరగడం ప్రజాస్వామ్యానికి మంచిది కాదని అన్నారు. అభివృద్ధి, పాలన, విధానాలపై చర్చ జరగాల్సిన అవసరం ఉందని సూచించారు. రాజకీయాల్లో ఆరోగ్యకరమైన పోటీ ఉండాలని, కానీ వ్యక్తిత్వ హననం మాత్రం సమాజానికి హానికరమని అభిప్రాయపడ్డారు. యర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపత్రి చంద్రశేఖర్ చేసిన, ఈ వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో మరింత వేడిని పెంచుతాయి.

# అన్నవరం దేవస్థానం ట్రస్టు బోర్డు సభ్యుడిగా గెడ్డం బుజ్జికి పదవీ బాధ్యతలు

## - జనసేన శ్రేణుల ఘన సన్మానం.. ఎస్.రాయవరం మండల నాయకుల అభినందనలు



నక్కపల్లి, ఏప్రిల్ 14, (ప్రజా ప్రతిభ) :

ప్రముఖ పుణ్యక్షేత్రం అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి వారి దేవస్థానం ట్రస్ట్ బోర్డు సభ్యునిగా నూతనంగా నియమితులైన జనసేన పార్టీ సీనియర్ నాయకులు, పాయకరావుపేట నియోజకవర్గం ఇన్చార్జి గెడ్డం బుజ్జి జనసేన నాయకులు, జనసైనికులు ఘనంగా సన్మానించారు. ఎస్.రాయవరం మండల జనసేన యూత్ అధ్యక్షుడు లింగంపల్లి జ్యోతి కుమార్ ఆధ్వర్యంలో మండల నాయకులు, కార్యకర్తలు గెడ్డం బుజ్జి ని మర్యాదపూర్వకంగా గుంటపల్లి ఆయన స్వగృహంలో కలిసి పుష్పగుచ్ఛం అందజేసి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. అన్నవరం వంటి మహిమాన్విత క్షేత్రం ట్రస్ట్ బోర్డు సభ్యుడిగా నియామకం పొందడం పార్టీకి, నియోజకవర్గానికి గర్వకారణమని ఈ సందర్భంగా నాయకులు పేర్కొన్నారు. ఈ సన్మాన కార్యక్రమంలో జనసేన నాయకులు మాలేం రాజు, జంగులూరు జనసేన అధ్యక్షుడు గొర్లి సతీష్, కొత్త పోలవరం జనసేన అధ్యక్షుడు ధూళి కార్తీక్, చిన్నగుమ్ములూరు అధ్యక్షుడు దాసరి ప్రసాద్, బల్లంకి రాజు, అంతర్వేది రమణ (చిన్న), శానాపతి నాని, కోలాంటి మురళి, శానాపతి దిలీప్ తదితరులు పాల్గొని నూతన ట్రస్ట్ బోర్డు సభ్యునికి అభినందనలు తెలియజేశారు.

# నాతవరంలో అంబేద్కర్ యూత్ భారీ ర్యాలీ




నాతవరం, ఏప్రిల్,14, ప్రజా ప్రతిభ

నాతవరంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా నాతవరంలో అంబేద్కర్ విగ్రహం నుండి బస్టాండ్ వరకు భారీ నిర్వహించారు ఈ కార్యక్రమంలో నాతవరం ఎస్సై వై, తారకేశ్వరరావు మాజీ ఎంపీపీలు నేతల విజయ్ కుమార్, పారుపల్లి కొండబాబు, ఎన్ఆర్ఐ మద్దు కన్నబాబు, జిబి రెడ్డి రాజబాబు, మాజీ ఎస్సీ సెల్ అధ్యక్షులు బంగారు సూరిబాబు, సామర్ల రామారావు అంబేద్కర్ యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# అంబేద్కర్ స్ఫూర్తి మరియు ఆశయాల బాటలో తెలుగుదేశం పార్టీ పయనిస్తుంది....ప్రగడ నాగేశ్వరరావు





ఎలమంచిలిఏప్రిల్,14, ప్రజా ప్రతిభ

ఎలమంచిలి మున్సిపాలిటీ పరిధిలో దిమిలి రోడ్లో గల డా. బి ర్ అంబేద్కర్ గారి విగ్రహానికి పూలమాలవేసిన నివాళులర్పించి, అనంతరం ప్రగడ నాగేశ్వరరావు గారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ నిర్మాణంలోనే అంబేద్కర్ ఆశయాల సాధన ఉందని, పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు స్వర్గీయ శ్రీ నందమూరి తారక రామారావు గారు బిఆర్ అంబేద్కర్ గారు తనకు ఆదర్శం అనే చాటి చెప్పారని, సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అనే ఎన్టీఆర్ ప్రభోదం అంబేద్కర్ గారి స్ఫూర్తినుండి వచ్చిందేనని, నేషనల్ ఫ్రంట్ చైర్మన్గా ఉన్న ఎన్టీఆర్ గారు ఉన్నప్పుడే అంబేద్కర్ గారికి భారతరత్న అవార్డు ప్రకటించారని, పార్లమెంట్ హాల్లో డాక్టర్ అంబేద్కర్ గారి విగ్రహం నెలకొల్పి గౌరవించారని, తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి ఎస్సీ, ఎస్టీ, బీసీ ముస్లిం మైనారిటీలకు రాజ్యాధికారం కోసం అంకితభావంతో కృషి చేస్తుందని, కె ఆర్ నారాయణను రాష్ట్రపతిగా, బాలయోగి గారిని లోక్సభ స్పీకర్ గా, మహేందర్ నాథ్ ను ఆర్థిక శాఖ మంత్రిగా, కాకి మాధవరావును ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా, ప్రతిభ భారతి గారిని శాసనసభ స్పీకర్గా నియమించడం జరిగిందని, జస్టిస్ పున్నయ్య కమీషన్ 42 సిఫార్సులను యధా విధంగా ఆమోదించారని, దేశంలోనే మొట్టమొదటిసారిగా ఎస్సీ ఎస్టీ కమిషన్ ఏర్పాటు, దళిత ఉద్యోగులకు ప్రమోషన్లు, సక్రమంగా సప్లై నిధులు వినియోగం, దళిత కాలనీలో మౌలిక సౌకర్యాల కల్పన, సంక్షేమ హాస్టల్లో ఏర్పాటు, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ లాంటి అనేక చర్యలను చేపట్టిందని, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సేవలు అందరికీ గుర్తుండేలా తెలుగుదేశం ప్రభుత్వం రాజధాని అమరావతిలో 125 అడుగుల విగ్రహం నిర్మాణం చేపట్టిందని తెలిపారు.

# ఎలమంచిలిలో ఘనంగా మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ రాజు జన్మదిన వేడుకలు



ఎలమంచిలి ప్రజా ప్రతిభ ఏప్రిల్ 14:

ఎలమంచిలి మున్సిపల్ కమిషనర్ గా ప్రత్యేక అధికారిగా విధులు నిర్వహిస్తున్న ప్రసాద్ రాజు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ పట్టణ అధ్యక్షులు బొద్ధపు శ్రీనివాసరావు, సానిటరీ ఇన్స్పెక్టర్ పల్లా శ్రీనివాసరావు తో పాటు మున్సిపల్ ఉద్యోగులు సిబ్బంది ఆధ్వర్యంలో ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ముఖ్యంగా ఎలమంచిలి మున్సిపాలిటీ అభివృద్ధికి చేస్తున్న కృషిని అభినందించడంతోపాటు ఆయన చేసిన సేవలను కొనియాడారు. మరిన్ని జన్మదిన వేడుకలను ఇదేవిధంగా జరుపుకోవాలని అందరూ ఆకాంక్షించారు. జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అందరి ఆదిలాభిమానాలు పొందడమే అదృష్టంగా భావిస్తున్నాను అని అన్నారు.

# ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

## - పాల్గొన్న రాష్ట్ర ఎస్సీ కమిషన్ సభ్యులు గౌతమ్ రాజ్



యర్రగొండపాలెం ఆర్ సి ఇంచార్జ్/ డి ప్రసాద్ రెడ్డి, ఏప్రిల్ 14,(ప్రజా ప్రతిభ).

మార్కాపురం జిల్లా త్రిపురాంతకం పట్టణంలో డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఘనంగా వేడుకలు నిర్వహించారు. పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద పూలమాలలు సమర్పించి ఆయనకు నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్సీ కమిషన్ సభ్యుడు డాక్టర్ పాకనాటి గౌతమ్ రాజ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన సభలో మాట్లాడుతూ, అంబేద్కర్ ఆశయాలు నేటి సమాజానికి అత్యంత అవసరమని అన్నారు. సమానత్వం, న్యాయం, స్వాభిమానంతో కూడిన సమాజ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. అంబేద్కర్ జీవితం యువతకు స్ఫూర్తిదాయకమని, ఆయన రచించిన రాజ్యాంగం దేశ ప్రజలకు హక్కులు, అవకాశాలు కల్పించిందని పేర్కొన్నారు. సమాజంలో ఉన్న అసమానతలను తొలగించేందుకు అంబేద్కర్ చూపిన మార్గం ఎంతో ముఖ్యమని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు, ప్రజా ప్రతినిధులు, యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని సాంస్కృతిక కార్యక్రమాలు కూడా నిర్వహించగా, పట్టణం మొత్తం ఉత్సవ వాతావరణంలో మునిగిపోయింది.

# పెద్దారవీడు సబ్ ఇన్స్పెక్టర్గా సైదుబాబు నియామకం.

యర్రగొండపాలెం ఆర్ సి ఇంచార్జ్/ డి ప్రసాద్ రెడ్డి, ఏప్రిల్ 14,(ప్రజా ప్రతిభ).



మార్కాపురం జిల్లా పెద్దారవీడు మండలం ఎస్సైగా సైదుబాబును నియమిస్తూ జిల్లా ఎస్పీ ఆదేశాలు జారీ చేయడం జరిగింది. ఇప్పటివరకు మార్కాపురం పట్టణ ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న ఆయనను బదిలీ చేసినట్లు తెలిపారు. మార్కాపురం టౌన్ ఎస్సైగా ఆయన సేవలు ప్రశంసనీయంగా నిలిచాయి. పెద్దారవీడు లో పనిచేస్తున్న సాంబశివరావును జిల్లా కార్యాలయానికి బదిలీ చేశారు. మార్కాపురం పోలీస్ స్టేషన్లో సైదుబాబు సమర్థవంతంగా బాధ్యతలు నిర్వర్తించి, పట్టణ ప్రజలతో మమేకమై 'పెండ్లి పోలీసింగ్' ద్వారా మంచి గుర్తింపు పొందారు. ఆయన సేవలను ప్రజలు ప్రశంసిస్తున్నారు.

# అంబేద్కర్ ఆశయాలతో సమానత్వమే లక్ష్యం

## - 135వ జయంతి ఘనంగా నిర్వహణ



మార్కాపురం జిల్లా బ్యూరో / లుంజల శేఖర్ , ఏప్రిల్ 14, (ప్రజా ప్రతిభ):

మార్కాపురం పట్టణంలో,డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో, ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర స్థాయి పిలుపు మేరకు మరియు ఉమ్మడి ప్రకాశం జిల్లా నాయకత్వం సూచనలతో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. పట్టణంలోని కోర్టు సెంటర్ పరిసరాల్లో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు అంబేద్కర్ సేవలను స్మరించుకుంటూ ఆయన ఆశయాలను కొనసాగించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మైనార్టీ విభాగం బాధ్యతలు నిర్వహిస్తున్న డాక్టర్ షేక్ మహబూబ్ వలి మాట్లాడుతూ అంబేద్కర్ ఒక గొప్ప న్యాయవాది, ఆర్థికవేత్త, సామాజిక సంస్కర్తగా దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచారని తెలిపారు. భారత రాజ్యాంగ రూపకల్పనలో ఆయన పోషించిన పాత్ర అపారమని అన్నారు. అణగారిన వర్గాలకు సమాన హక్కులు కల్పించేందుకు జీవితాంతం పోరాడిన మహానుభావుడిగా ఆయనను కొనియాడారు. చిన్ననాటి నుంచి వివక్షను ఎదుర్కొన్నప్పటికీ పట్టుదలతో ఉన్నత విద్యను సాధించి ప్రపంచ ప్రఖ్యాత విశ్వవిద్యాలయాల్లో విద్యాభ్యాసం పూర్తి చేసిన అరుదైన వ్యక్తిగా అంబేద్కర్ నిలిచారని పేర్కొన్నారు. విదేశాల్లో ఆర్థిక శాస్త్రంలో ఉన్నత పట్టాలు సాధించి దేశానికి మార్గదర్శకత్వం వహించారని వివరించారు. దేశ అభివృద్ధి దిశగా సామాజిక న్యాయం, సమానత్వం అనే భావజాలాన్ని బలంగా నాటిన నాయకుడిగా అంబేద్కర్ సేవలను గుర్తుచేశారు. స్వాతంత్ర్యం తరువాత తొలి న్యాయ శాఖ బాధ్యతలు నిర్వహిస్తూ బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం కృషి చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ నాయకత్వం, జిల్లా స్థాయి నాయకులు, మండల స్థాయి ప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమం ప్రశాంతంగా, గౌరవప్రదంగా జరిగింది.

# బోయలపల్లి గ్రామంలో విషాదం ఇద్దరు చిన్నారులు నీటి కుంటలో మృతి

## - యర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపత్రి చంద్రశేఖర్ పరామర్శ.





మార్కాపురం జిల్లా బ్యూరో / లుంజల శేఖర్ , ఏప్రిల్ 14, (ప్రజా ప్రతిభ):

మార్కాపురం జిల్లా, యర్రగొండపాలెం నియోజకవర్గంలోని, బోయలపల్లి గ్రామంలో హృదయ విదారక సంఘటన చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన 10 ఏళ్ల కొమ్ము శశి, 8 ఏళ్ల దీపన్ అనే ఇద్దరు చిన్నారులు ప్రమాదవశాత్తు నీటి కుంటలో పడి మృతి చెందారు. ఈ ఘటన గ్రామంలో తీవ్ర విషాదాన్ని నింపింది. సమాచారం మేరకు, ఈరోజు ఉదయం సమయంలో ఆటలలో నిమగ్నమైన చిన్నారులు అనుకోకుండా గ్రామ పరిసరాల్లో ఉన్న నీటి కుంట వద్దకు వెళ్లారు. ఆ సమయంలో జారి కుంటలో పడిపోవడంతో బయటకు రాలేక ఇద్దరూ మృతి చెందినట్లు తెలుస్తోంది. విషయం తెలిసిన వెంటనే గ్రామస్థులు అక్కడికి చేరుకుని చిన్నారులను బయటకు తీసినా అప్పటికే ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటన విషయం తెలుసుకున్న వెంటనే యర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకుని మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ దుర్ఘటనపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. చిన్నారుల మృతి పట్ల సంతాపం తెలుపుతూ, కుటుంబాలకు ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా గ్రామాల్లో పిల్లల భద్రతపై ప్రత్యేక శ్రద్ధ అవసరమని సూచించారు. నీటి కుంటలు, గుంటలు, బావులు వంటి ప్రమాదకర ప్రాంతాలను రక్షణ చర్యలతో కప్పివేయాలని, చిన్నారులను ఎప్పుడూ పర్యవేక్షణలో ఉంచాలని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. గ్రామంలో ఒక్కసారిగా చోటుచేసుకున్న ఈ విషాద ఘటనతో ఆవేదన, విషాదం అలుముకుంది. చిన్నారుల మృతితో గ్రామస్తులు కన్నీటి పర్యంతమయ్యారు. మృతుల ఆత్మలకు శాంతి చేకూరాలని, వారి కుటుంబాలకు ధైర్యం కలగాలని గ్రామస్తులు ప్రార్థిస్తున్నారు.

# ప్రజాస్వామ్యానికి పునాది వేసిన మహనీయుడు

## అంబేద్కర్ ఆశయాలు చిరస్థాయిగా నిలవాలి

### మార్కాపురం మాజీ ఎమ్మెల్యే కుందూరు నాగార్జున రెడ్డి

ప్రకాశం జిల్లా బ్యూరో / కుందురు శ్రీనివాసరెడ్డి, ఏప్రిల్ 14, (ప్రజా ప్రతిభ):

భారత రాజ్యాంగ నిర్మాణంలో అపూర్వ కృషి చేసి దేశ ప్రజాస్వామ్యానికి బలమైన పునాది వేసిన డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ భారత జాతి ముద్దుబిడ్డ అని మాజీ ఎమ్మెల్యే కుందూరు నాగార్జున రెడ్డి అన్నారు. ఆయన ఆశయాలు, సిద్ధాంతాలు సమాజానికి మార్గదర్శకంగా నిలుస్తాయని, సమానత్వం ఆధారంగా సమాజ నిర్మాణం జరగాలంటే ప్రతి ఒక్కరూ ఆయన బాటలో నడవాలని పిలుపునిచ్చారు.అంబేద్కర్ జయంతి సందర్భంగా కంభం మండలం కందులాపురం సెంటర్లో ఘనంగా నిర్వహించిన కార్యక్రమంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాగార్జున రెడ్డి మాట్లాడుతూ అంబేద్కర్ జీవితమంతా అణగారిన వర్గాల హక్కుల కోసం సాగించిన పోరాటమని చెప్పారు. సామాజిక న్యాయం సాధించాలనే లక్ష్యంతో ఆయన ఎదుర్కొన్న కష్టాలు, పోరాటాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.దేశంలో ప్రతి వ్యక్తికి సమాన హక్కులు, అవకాశాలు కల్పించే విధంగా రాజ్యాంగాన్ని రూపొందించిన అంబేద్కర్ దూరదృష్టి ఎంతో గొప్పదని అన్నారు. విద్యను ఆయుధంగా తీసుకుని సమాజంలో మార్పు తీసుకురావాలని ఆయన చెప్పిన సందేశం ఎప్పటికీ ప్రాసంగికమేనని తెలిపారు. అణగారిన వర్గాల అభ్యున్నతికి విద్య, ఉపాధి, రాజకీయ హక్కులు ఎంతో ముఖ్యమని ఆయన చూపిన దిశను ప్రతి ప్రభుత్వం అమలులో పెట్టాలని సూచించారు.ప్రజాస్వామ్య వ్యవస్థ బలపడాలంటే రాజ్యాంగ విలువలను కాపాడాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపైన ఉందని చెప్పారు. స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం అనే విలువలు సమాజంలో బలపడితేనే దేశం అభివృద్ధి చెందుతుందని అన్నారు. అంబేద్కర్ ఆశయాలను విస్తరించడం అంటే ప్రజాస్వామ్యాన్ని బలోపేతపరచడమేనని స్పష్టం చేశారు.సమాజంలో ఇంకా ఉన్న అసమానతలు, వివక్షలను నిర్మూలించడానికి అంబేద్కర్ సిద్ధాంతాలే మార్గమని పేర్కొన్నారు. పేదరికం, నిరుద్యోగం, విద్యా లోపం వంటి సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వాలు అంబేద్కర్ ఆలోచనలను అనుసరించాల్సిన అవసరం ఉందన్నారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, వెనుకబడిన వర్గాల సంక్షేమం కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ కి చెందిన



పలువురు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, స్థానిక ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమం సందర్భంగా అంబేద్కర్ జీవితం, ఆయన పోరాటాలు, రాజ్యాంగ నిర్మాణంలో ఆయన పాత్రపై వివరణాత్మకంగా చర్చించారు. అంబేద్కర్ ఆశయాలను తమ జీవితాల్లో అమలు చేయాలని సంకల్పం వ్యక్తం చేశారు. యువత ముఖ్యంగా అంబేద్కర్ ఆలోచనలను అర్థం చేసుకుని సమాజంలో మార్పు తీసుకురావడంలో ముందుండాలని అభిప్రాయపడ్డారు. విద్య, నైతిక విలువలు, సామాజిక బాధ్యత కలగలిపితేనే సమాజం సమగ్ర అభివృద్ధి సాధిస్తుందని పేర్కొన్నారు.కార్యక్రమం శాంతియుత వాతావరణంలో కొనసాగింది.చివరగా అంబేద్కర్ ఆశయాలను కొనసాగిస్తూ సమానత్వ సమాజ నిర్మాణం కోసం అందరూ కలిసి పనిచేయాలని నిర్ణయించారు.

## డాక్టర్ బిఆర్ అంబేద్కర్‌కు ఘన నివాళి

### - ఆ మహనీయుని ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి, డిఎస్పి




మార్కాపురం జిల్లా బ్యూరో / లుంజల శేఖర్ , ఏప్రిల్ 14, (ప్రజా ప్రతిభ):

మార్కాపురంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. జిల్లా ఎస్పీ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో డీఎస్పీ డాక్టర్ యు నాగరాజు పాల్గొని అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అంబేద్కర్ ఒక వ్యక్తి మాత్రమే కాకుండా ఒక మహత్తర శక్తి, సమానత్వాన్ని నిలబెట్టే వ్యవస్థ అని పేర్కొన్నారు. జీవితంలో ఎన్నో అవమానాలు, జాతి వివక్షలను ఎదుర్కొన్నప్పటికీ ధైర్యంతో ముందుకు సాగి ఉన్నత విద్యను సాధించి ప్రపంచ స్థాయి మేధావిగా ఎదిగిన గొప్ప నాయకుడు అంబేద్కర్ అని కొనియాడారు.ఆర్థిక, సామాజిక అసమానతలు లేకుండా సమాన హక్కులతో కూడిన సమాజ నిర్మాణం కోసం అంబేద్కర్ చివరి శ్వాస వరకు పోరాడారని అన్నారు. భారతదేశానికి ప్రజాస్వామ్య బలం చేకూర్చే విధంగా, అన్ని వర్గాలకు సమాన ప్రాతినిధ్యం కలిగించే రాజ్యాంగాన్ని రూపకల్పన చేసిన మహనీయుడు అంబేద్కర్ అని పేర్కొన్నారు.అంబేద్కర్ ఆశయాలను కేవలం జయంతి వేడుకలకే పరిమితం చేయకుండా, ప్రతిరోజూ ఆచరణలో పెట్టాలని ప్రతి ఒక్కరూ సంకల్పం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పోలీసు శాఖ సిబ్బంది పాల్గొని అంబేద్కర్‌కు ఘనంగా నివాళులు అర్పించారు.

## అంబేద్కర్ ఆశయాలతో సమానత్వ సమాజ నిర్మాణం సాధ్యం

### మార్కాపురం నియోజకవర్గ ఇంచార్జ్ అన్నా రాంబాబు.



ప్రకాశం జిల్లా బ్యూరో / కుందురు శ్రీనివాసరెడ్డి, ఏప్రిల్ 14, (ప్రజా ప్రతిభ):

భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా, మార్కాపురం పట్టణంలోని కోర్టు సెంటర్ ప్రాంతం, ఆవరణలో ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు. వైఎస్సార్ సీపీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు సమర్పించి ఘన నివాళులు అర్పించారు. కార్యక్రమం ప్రారంభానికి ముందు స్థానిక నాయకులు అంబేద్కర్ విగ్రహనికి పుష్పాంజలి ఘటించి ఆయన సేవలను స్మరించారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం నియోజకవర్గ ఇంచార్జ్ అన్నా రాంబాబు పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ, అంబేద్కర్ భారత జాతి ముద్దుబిడ్డగా నిలిచారని పేర్కొన్నారు. ప్రపంచంలోనే అత్యుత్తమ ప్రజాస్వామ్య వ్యవస్థగా భారతదేశాన్ని తీర్చిదిద్దడంలో ఆయన పాత్ర అమోఘమని అన్నారు. రాజ్యాంగ రచనలో ఆయన చూపిన దూరదృష్టి దేశానికి మార్గదర్శకంగా నిలిచిందని వివరించారు. సామాజిక న్యాయం, సమానత్వం అనే విలువలను ఆచరణలో పెట్టడంలో అంబేద్కర్ చేసిన కృషి అపారమని అన్నారు. అణగారిన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన పోరాటం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిందని తెలిపారు. విద్య, స్వాభిమానంతో సమాజంలో ఎదగాలని ఆయన ఇచ్చిన సందేశం నేటికీ ప్రాముఖ్యత కలిగినదే అని చెప్పారు. బూర్జువా, పెత్తందారీ వ్యవస్థలకు వ్యతిరేకంగా అంబేద్కర్ పోరాడిన తీరు ప్రతి ఒక్కరికీ ఆదర్శమని పేర్కొన్నారు. సామాన్య ప్రజల హక్కులు కాపాడటంలో ఆయన చూపిన ధైర్యం, నిబద్ధత ప్రతి తరం అనుసరించాల్సినదని అన్నారు. సమాజంలో వెనుకబడిన వర్గాలకు న్యాయం జరగాలంటే అంబేద్కర్ ఆలోచనలను కచ్చితంగా అమలు చేయాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు.నేటి రాజకీయ, సామాజిక పరిస్థితుల్లో అంబేద్కర్ సిద్ధాంతాలు మరింత అవసరమని అన్నారు. సమానత్వం, సోదరభావం, న్యాయం అనే మూడు మూల సూత్రాలు సమాజంలో బలపడితేనే అభివృద్ధి సాధ్యమని వివరించారు. యువత అంబేద్కర్ ఆశయాలను చదివి, అవగాహన పెంపొందించుకొని సమాజానికి సేవ చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ అంబేద్కర్ చూపిన మార్గంలోనే ప్రభుత్వాలు నడవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. సంక్షేమ పథకాల ద్వారా బలహీన వర్గాలకు సహాయం చేయడం అంబేద్కర్ ఆశయాలకు అనుగుణమని తెలిపారు. ప్రతి గ్రామంలో ఆయన ఆలోచనలు చేరేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, యువజన నాయకులు, మహిళా కార్యకర్తలు, పార్టీ శ్రేణులు ఉత్సాహంగా పాల్గొన్నారు. అంబేద్కర్ నినాదాలతో కోర్టు సెంటర్ ప్రాంతం మార్మోగింది.

## అంబేద్కర్ ఆశయాల సాధనతోనే సమానత్వ సమాజం సాధ్యం

### యర్రగొండపాలెం ఎమ్మెల్యే , వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి తాటిపర్తి చంద్రశేఖర్.

ప్రకాశం జిల్లా బ్యూరో / కుందూరు శ్రీనివాసరెడ్డి, ఏప్రిల్ 14, (ప్రజా ప్రతిభ):



భారత రాజ్యాంగ నిర్మాత, మహామేధావి, సామాజిక న్యాయ సాధకుడు భారత రత్న డా. బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా యర్రగొండపాలెం పట్టణంలో ఘనంగా కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. పట్టణ కేంద్రంలో ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రత్యేకంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో యర్రగొండపాలెం ఎమ్మెల్యే , వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి తాటిపర్తి చంద్రశేఖర్ పూలమాల సమర్పించి ఘన నివాళులు అర్పించారు.కార్యక్రమం ప్రారంభానికి ముందుగా పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో చేరుకొని అంబేద్కర్ చిత్రపటానికి పూలతో అలంకరణలు చేశారు. అనంతరం నినాదాలతో వాతావరణం మార్మోగింది.అంబేద్కర్ ఆలోచనలను ప్రతిబింబించే విధంగా పలువురు నాయకులు ప్రసంగాలు నిర్వహించారు.సమాజంలో సమానత్వం నెలకొల్పడంలో అంబేద్కర్ పాత్ర అపూర్వమని పలువురు అభిప్రాయపడ్డారు.ఈ సందర్భంగా తాటిపర్తి చంద్రశేఖర్ మాట్లాడుతూ అంబేద్కర్ జీవితం కష్టనష్టాలను జయించిన ప్రేరణాత్మక గాథ అని పేర్కొన్నారు. చిన్ననాటి నుండి ఎదుర్కొన్న వివక్షలను అధిగమించి దేశానికి రాజ్యాంగాన్ని అందించిన మహానుభావుడు అని వివరించారు. సమాన హక్కులు, సామాజిక న్యాయం, విద్యా ప్రాధాన్యం వంటి అంశాలపై ఆయన చూపిన దారిని ప్రతి ఒక్కరూ అనుసరించాలని పిలుపునిచ్చారు.సమాజంలో అణగారిన వర్గాల అభివృద్ధి కోసం అంబేద్కర్ చేసిన కృషి చిరస్మరణీయమని తెలిపారు. ఆయన ఆలోచనలే నేటి సంక్షేమ పథకాలకి పునాది అని చెప్పారు. రాజ్యాంగం ప్రతి పౌరుడికి సమాన హక్కులు కల్పించిందని, ఆ హక్కులను సద్వినియోగం చేసుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని గుర్తు చేశారు. సామాజిక అసమానతలను నిర్మూలించాలంటే అంబేద్కర్ ఆశయాలను ఆచరణలో పెట్టడం తప్పనిసరి అని అన్నారు.అంబేద్కర్ చూపిన విద్యా మార్గం యువతకు దిక్సూచిగా నిలుస్తుందని పేర్కొన్నారు. విద్యతోనే సమాజ మార్పు సాధ్యమని, యువత చదువుతో ముందుకు రావాలని సూచించారు. వివక్షలేని సమాజ నిర్మాణం కోసం అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని కోరారు. ప్రజాస్వామ్య విలువలను కాపాడడం ప్రతి పౌరుడి బాధ్యత అని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మహిళలు, యువత కూడా విస్తృతంగా హాజరై అంబేద్కర్ కు నివాళులు అర్పించారు. కార్యక్రమం ముగింపులో సామాజిక సమానత్వం కోసం కృషి చేయాలని ప్రతిజ్ఞ చేశారు.అంబేద్కర్ జయంతి సందర్భంగా యర్రగొండపాలెం పరిసర ప్రాంతాల్లో కూడా పలు కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. పాఠశాలలు, సంఘాలు, యువజన సంస్థలు ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టి అంబేద్కర్ సేవలను స్మరించుకున్నాయి. పలుచోట్ల రక్తదాన శిబిరాలు, సేవా కార్యక్రమాలు నిర్వహించడం విశేషం. మొత్తం మీద అంబేద్కర్ జయంతి వేడుకలు జిల్లాలో ఘనంగా, భావోద్వేగభరితంగా జరిగాయి.

## అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహణ

### - జాతీయ బీసీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి పిన్నిక లక్ష్మీప్రసాద్ యాదవ్



మార్కాపురం జిల్లా బ్యూరో / లుంజల శేఖర్ , ఏప్రిల్ 14, (ప్రజా ప్రతిభ):

మార్కాపురం జిల్లా, కేంద్రంలోని బీసీ భవన్‌లో భారత రాజ్యాంగ నిర్మాతల్లో ప్రముఖుడు, దేశపు తొలి న్యాయశాఖ మంత్రి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి వివిధ వర్గాలకు చెందిన ప్రజలు, సామాజిక సంస్థల ప్రతినిధులు, నాయకులు పెద్ద సంఖ్యలో హాజరై అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.జాతీయ బీసీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి పిన్నిక లక్ష్మీప్రసాద్ యాదవ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, భారత రాజ్యాంగ రూపకల్పనలో అంబేద్కర్ చేసిన సేవలు అపారమని తెలిపారు. దేశ పౌరులందరికీ సమాన హక్కులు కల్పించాలనే మహత్తర దృక్పథంతో ఆయన రాజ్యాంగాన్ని రూపొందించారని అన్నారు. సామాజికంగా వెనుకబడిన వర్గాలకు రిజర్వేషన్లు కల్పించడం ద్వారా సమానత్వాన్ని స్థాపించాలన్నది ఆయన ప్రధాన లక్ష్యమని వివరించారు.అంబేద్కర్ ఆలోచనలు, సిద్ధాంతాలు నేటి తరానికి మార్గదర్శకమని, వాటిని ఆచరణలో పెట్టాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.కార్యక్రమంలో పలువురు వక్తలు అంబేద్కర్ జీవితం, పోరాటం, ఆయన సాధించిన విజయాలను వివరించారు. అణగారిన వర్గాలకు విద్య, ఉపాధి, రాజకీయ హక్కులు కల్పించడంలో ఆయన చేసిన కృషిని గుర్తు చేశారు. రాజ్యాంగం ద్వారా దేశ ప్రజలకు అందించిన హక్కులను కాపాడుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత అని తెలిపారు.ఈ సందర్భంగా పాస్టర్ వొంగే పురం జేబుదానం మాట్లాడుతూ, సమాజంలో ప్రేమ, సమానత్వం, సోదరభావం పెంపొందించేందుకు అంబేద్కర్ ఆశయాలు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. కలువకూరి అబ్రహం రాజ్ కుమార్ అంబేద్కర్ చూపిన మార్గంలో నడవడం ద్వారానే సమాజంలో నిజమైన మార్పు సాధ్యమని పేర్కొన్నారు.కాటమరాజు దేవస్థాన ప్రధాన కార్యదర్శి ఒంటేరు నాగేశ్వరరావు యాదవ్ మాట్లాడుతూ, అంబేద్కర్ కేవలం ఒక నాయకుడు మాత్రమే కాకుండా సమాజాన్ని మార్గనిర్దేశం చేసిన మహనీయుడని తెలిపారు. అఖిల భారత యాదవ మహా సంఘం నాయకులు బత్తుల పెద్ద అల్లూరయ్య యాదవ్ మాట్లాడుతూ, అంబేద్కర్ సిద్ధాంతాలు నేటికీ ప్రాసంగికమని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ కౌన్సిలర్ పిన్నిక చక్రపాణి యాదవ్, నాగం వెంకటేష్ యాదవ్, కనపర్తి బాల గోవిందు యాదవ్, ఒంటేరు కాశీ యాదవ్, చింతలపూడి పెద్దిరాజు యాదవ్, రాంబాబు ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు. వారు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.కార్యక్రమం ప్రశాంత వాతావరణంలో జరిగింది. పాల్గొన్న వారు అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలని, సమానత్వ సమాజ నిర్మాణానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.

## ఘనంగా ప్రారభమైన అగ్నిమాపక వారోత్సవాలు



యర్రగొండపాలెం ఆర్ సి ఇంచార్జ్/ డి ప్రసాద్ రెడ్డి, ఏప్రిల్ 14,(ప్రజా ప్రతిభ).

యర్రగొండపాలెం అగ్నిమాపక కేంద్రంలో అగ్నిమాపక వారోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ప్రతి సంవత్సరం ఏప్రిల్ 14 నుండి 20 వరకు నిర్వహించే ఈ వారోత్సవాలు, బాంబే డాక్ ఎక్సప్లోషన్ లో ప్రాణత్యాగం చేసిన అగ్నిమాపక సిబ్బందికి నివాళులర్పిస్తూ నిర్వహించబడుతున్నాయి.ఈ సందర్భంగా అగ్నిమాపక సిబ్బంది గోడ పత్రాలను ప్రదర్శించి, అగ్ని ప్రమాదాల నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించారు. విద్యార్థులు మరియు పౌరులకు మాక్ డ్రిల్స్ నిర్వహించి, అత్యవసర పరిస్థితుల్లో ఎలా స్పందించాలో ప్రాథమిక సూత్రాలను వివరించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా యర్రగొండపాలెం గవర్నమెంట్ హాస్పిటల్ అసిస్టెంట్ సూపరింటెండెంట్ వి. శివానంద్ హాజరయ్యారు. అలాగే స్టేషన్ ఫైర్ ఆఫీసర్ డి. మాల్యాద్రి, లీడింగ్ ఫైర్‌మెన్ టి. వెంకటేశ్వర్లు, ఎం.వి. కోటేశ్వరరావు, డ్రైవర్ ఆపరేటర్ జి.వి. రవి మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.అగ్నిమాపక వారోత్సవాల ద్వారా ప్రజల్లో అగ్ని భద్రతపై అవగాహన పెంపొందించడం ప్రధాన లక్ష్యమని అధికారులు తెలిపారు.

## పొదిలిలో పార్టీలకు అతీతంగా ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



మార్కాపురం జిల్లా ప్రతినిధి / కొండ్రు వెంకటేశ్వర్లు, ఏప్రిల్ 14 ( ప్రజా ప్రతిభ)

భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు మంగళవారం పొదిలి పట్టణంలో అత్యంత వైభవంగా జరిగాయి. రాజకీయ రంగుల ప్రస్తావన లేకుండా, పార్టీలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు ఒకే వేదికపైకి వచ్చి బాబాసాహెబ్‌కు నీరాజనాలు అర్పించారు.పట్టణంలోని ప్రధాన సెంటర్‌లో ఉన్న అంబేద్కర్ విగ్రహాన్ని పూలమాలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు. ఉదయం నుండే వివిధ పార్టీల నాయకులు, దళిత సంఘాల ప్రతినిధులు, మేధావులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. అధికార పార్టీతో పాటు ప్రధాన ప్రతిపక్ష నాయకులు కూడా విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులందరూ కలిసి బాబాసాహెబ్ ఆశయ సాధన కోసం కృషి చేస్తామని తెలియజేశారు.ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ.. అంబేద్కర్ కేవలం ఒక వర్గానికి చెందిన వ్యక్తి కాదని, యావత్ భారత జాతి గర్వించదగ్గ మహోన్నత శక్తి అని కొనియాడారు. ఆయన అందించిన రాజ్యాంగ ఫలాలు ప్రతి పేదవాడికి చేరినప్పుడే ఆయనకు నిజమైన నివాళి అని పేర్కొన్నారు. పొదిలిలో పార్టీలకు అతీతంగా అందరూ కలిసి మెలిసి ఈ వేడుకను జరుపుకోవడం పట్టణ ఐక్యతకు నిదర్శనమని హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల ముఖ్య నాయకులు, అంబేద్కర్ యువజన సంఘాల సభ్యులు, ఉపాధ్యాయులు మరియు పట్టణ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



మార్కాపురం జిల్లా ప్రతినిధి / కొండ్రు వెంకటేశ్వర్లు, ఏప్రిల్ 14 ( ప్రజా ప్రతిభ):

మండల కేంద్రమైన కొనకనమిట్ల మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మంగళవారం భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కార్యాలయంలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ డి ఈశ్వరమ్మ మాట్లాడుతూ, దేశానికి అంబేద్కర్ చేసిన సేవలను కొనియాడారు. వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి, సమానత్వానికి ఆయన పడ్డ కృషి చిరస్మరణీయమని, ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈకార్యక్రమంలో ఏవో శ్రీనివాస్ రెడ్డి, భాష, రాజు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# అంబేడ్కర్ జయంతి, తాడేపల్లిలో వైఎస్సార్సీపీ ఘన నివాళులు

**- సామాజిక న్యాయం సాధనలో అంబేడ్కర్ మార్గం అనుసరణకు పిలుపు.**

**- వైస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి.**

ప్రకాశం జిల్లా బ్యూరో / కుందురు శ్రీనివాసరెడ్డి, ఏప్రిల్ 14, (ప్రజా ప్రతిభ):

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ 135వ జయంతి సందర్భంగా, తాడేపల్లిలోని వైఎస్సార్సీపీ కేంద్ర కార్యాలయంలో ఘనంగా నివాళి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో కార్యాలయానికి చేరుకుని అంబేడ్కర్ చిత్రపటానికి పూలు సమర్పించారు. అంబేడ్కర్ ఆశయాలను స్మరించుకుంటూ నినాదాలు చేశారు. సమాజంలో సమానత్వం, న్యాయం నెలకొల్పడంలో ఆయన చూపిన మార్గం ప్రతి ఒక్కరికీ ఆదర్శమని నాయకులు పేర్కొన్నారు.ఈ సందర్భంగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ, అంబేడ్కర్ కేవలం రాజ్యాంగ రూపకర్త మాత్రమే కాకుండా, సామాజిక మార్పుకు నాంది పలికిన మహనీయుడని అన్నారు. పీడిత వర్గాల హక్కుల కోసం జీవితాంతం పోరాడిన అంబేడ్కర్ చూపిన దారిలోనే దేశం ముందుకు సాగాలని పేర్కొన్నారు. విద్య, హక్కులు, సమానత్వం అనే మూడు సూత్రాలతో సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. అంబేడ్కర్ ఆలోచనలు నేటికీ సమాజానికి మార్గదర్శకాలని, వాటిని ఆచరణలో పెట్టడం ప్రతి పౌరుడి బాధ్యత అని నాయకులు స్పష్టం చేశారు. కుల వివక్ష నిర్మూలన, ఆర్థిక అసమానతల తగ్గింపు, బలహీన వర్గాల సాధికారత కోసం ప్రభుత్వం, రాజకీయ పార్టీలు కట్టుబడి పనిచేయాల్సిన అవసరం ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీలు లేళ్ల అప్పిరెడ్డి, మొండితోక అరుణ్‌కుమార్, మాజీ మంత్రులు మేకతోటి సుచరిత, ఆదిమూలపు సురేష్, పినిపె విశ్వరూప్, మేరుగు నాగార్జున, మాజీ ఎంపీ మార్గాని భరత్, మాజీ ఎమ్మెల్యే కోరుముట్ల శ్రీనివాసులు, ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు టీజేఆర్



సుధాకర్‌బాబు, వర్కింగ్ ప్రెసిడెంట్ కొమ్మూరి కనకారావు, అధికార ప్రతినిధి జూపూడి ప్రభాకర్‌రావు, పబ్లిసిటీ వింగ్ అధ్యక్షుడు కాకుమాను రాజశేఖర్, వేమూరు నియోజకవర్గ సమన్వయకర్త వరికూటి అశోక్‌బాబు తదితరులు పాల్గొన్నారు.కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు అంబేడ్కర్ సేవలను విశేషంగా కొనియాడారు. ఆయన రచించిన రాజ్యాంగం దేశానికి బలమైన పునాది వేసిందని, ప్రజాస్వామ్య వ్యవస్థ బలోపేతానికి కీలక పాత్ర పోషించిందని పేర్కొన్నారు. అంబేడ్కర్ ఆశయాల సాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.జయంతి సందర్భంగా కార్యాలయ ప్రాంగణం పండుగ వాతావరణాన్ని తలపించింది. అంబేడ్కర్ చిత్రాలతో అలంకరించిన ప్రాంగణంలో కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొన్నారు. పుష్పాంజలి కార్యక్రమం అనంతరం అంబేడ్కర్ జీవితం, సేవలపై చర్చలు నిర్వహించారు.అంబేడ్కర్ జయంతి వేడుకలు ఘనంగా, క్రమబద్ధంగా సాగాయి. సమానత్వ సమాజ నిర్మాణమే లక్ష్యంగా అంబేడ్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని నాయకులు పునరుద్ఘాటించారు.

## యర్రగొండపాలెం లో రేపటినుంచి అందుబాటులోకి అన్న క్యాంటీన్లు

**- హర్షం వ్యక్తంచేస్తున్న పేద ప్రజలు**



యర్రగొండపాలెం ఆర్ సి ఇంచార్జ్/ డి ప్రసాద్ రెడ్డి, ఏప్రిల్ 14,(ప్రజా ప్రతిభ).

యర్రగొండపాలెం పట్టణంలో రేపటి నుంచి అన్న క్యాంటీన్లు ప్రారంభం కానున్నాయి. ఈ అన్న క్యాంటీన్ ఏర్పాట్లను తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు మంగళవారం పరిశీలించారు. క్యాంటీన్ భవనం, వంటశాల, తాగునీరు, పారిశుధ్య ఏర్పాట్లను సమగ్రంగా తనిఖీ చేశారు. పనులు నాణ్యతతో పాటు వేగంగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ప్రజలకు పరిశుభ్రమైన, పోషకాహారం అందేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.అలాగే రోజువారీ మెనూ, సరఫరా వ్యవస్థ, సిబ్బంది విధులపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. క్యాంటీన్ ప్రారంభంతో పట్టణంలోని పేదలు, కూలీలకు తక్కువ ఖర్చుతో భోజనం అందుతుందని తెలిపారు. ప్రజల నుంచి వచ్చిన సూచనలు, సమస్యలను వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు దిశానిర్దేశం చేశారు. స్థానికులు ఈ కార్యక్రమంపై సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

## ఘనంగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు



మార్కాపురం జిల్లా ప్రతినిధి / కొండ్రు వెంకటేశ్వర్లు , ఏప్రిల్ 14 ( ప్రజా ప్రతిభ )

మండల కేంద్రం కొనకనమిట్ల గుజ్జుల ఎలమంద రెడ్డి స్మారక భవనంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ అసోసియేషన్ అధ్యక్షులు పి బాల నర్సయ్య అధ్యక్షతన జరిగిన అంబేద్కర్ జయంతి సభలో గోట్లగట్టు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి ఎస్పీ బాలయ్య, ఏపీ టి ఎఫ్ జిల్లా నాయకులు, ప్రధానోపాధ్యాయులు మంచి కల కోటేశ్వరరావు, జెవివి జిల్లా ఉపాధ్యక్షులు విశ్రాంత ప్రధానోపాధ్యాయులు దాసరి గురుస్వామి, ఏపీటీఎఫ్ మండల అధ్యక్షులు, తెలుగు పండిట్ తాల్లూరి రామారావు, మాజీ ఎంపీటీసీ , మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు మంచికల చిన కోటేశ్వరావు, ఎస్సీ సెల్ నాయకులు పందిటి ఏసేబులు మాట్లాడారు. అంబేద్కర్ ప్రపంచ మేధావి అని, ఎన్నో అవమానాలకు గురై 14 డిగ్రీలు పొంది రాజ్యాంగాన్ని రచించారని, ఆయన చలువ వల్లే రిజర్వేషన్ పలాలను పొందుతున్నామని , ఆయనసేవలను వక్తలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు పాత్రికేయులు పీవీ కొండయ్య, పి పిచ్చయ్య, నిశనం డేవిడ్, పెండెం కొండయ్య ,దర్గీల సంఘం మాజీ అధ్యక్షులు పిల్లి చిన్న , ఏపీ రైతు సంఘం నాయకులు సిహెచ్ పెద్ద సిద్దయ్య, సిఐటియు నాయకులు ఏ శ్రీను, ఎఫ్ ఏ వెలుగొండయ్యా,పలువురు నాయకులు పాల్గొన్నారు. తొలుత అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

## బాబా సాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా ఘన నివాళి

ప్రకాశం జిల్లా బ్యూరో / కుందూరు శ్రీనివాసరెడ్డి, ఏప్రిల్ 14, (ప్రజా ప్రతిభ):



భారత రాజ్యాంగ నిర్మాత, సామాజిక న్యాయ సాధకుడు, భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా గ్రామీణ వైద్యుల జాతీయ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు, గౌరవ డాక్టరేట్ అవార్డు గ్రహీత డా కొండి శెట్టి సురేష్ బాబు విజయవాడలో ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అంటరానితనం, కులవివక్ష వంటి తీవ్ర అన్యాయాలను ఎదుర్కొంటూ కూడా అంబేద్కర్ ఉన్నత విద్యను అభ్యసించి దేశం గర్వించే స్థాయికి ఎదిగిన మహనీయుడని పేర్కొన్నారు. సమానత్వం, స్వేచ్ఛ, సౌభ్రాతృత్వం అనే విలువలతో భారత సమాజాన్ని ముందుకు నడిపించిన దార్శనికుడు అంబేద్కర్ అని తెలిపారు.ప్రపంచంలో బలమైన ప్రజాస్వామ్య దేశంగా భారత్ నిలబడటానికి అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగమే ప్రధాన కారణమని ఆయన స్పష్టం చేశారు. ప్రతి పౌరుడికి సమాన హక్కులు, అవకాశాలు కల్పిస్తూ, సామాజిక న్యాయాన్ని స్థాపించేందుకు రాజ్యాంగం బలమైన పునాది వేసిందన్నారు.అంబేద్కర్ ఆశయాలను ఆచరణలో పెట్టడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, ప్రజాస్వామ్యాన్ని గౌరవిస్తూ బాధ్యతాయుత పౌరులుగా మెలగడం ద్వారా మాత్రమే ఆ మహనీయుడికి నిజమైన నివాళి అర్పించినట్లవుతుందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

# మావిగన్ రాష్ట్ర రాజకీయాల్లో ప్రకంపనలు సృష్టించింది

**నకిలీ ఆర్టిస్టుల అసలు రూపం బయటపడింది.**

**మార్కాపురం 9వ బ్లాక్ మాజీ కౌన్సిలర్ సిరాజ్ ఆగ్రహం.**

ప్రకాశం జిల్లా బ్యూరో / కుందురు శ్రీనివాసరెడ్డి, ఏప్రిల్ 14, (ప్రజా ప్రతిభ):

రాష్ట్ర రాజకీయ వేదికపై "మావిగన్" పేరిట వచ్చిన, తాజా రాజకీయ ప్రకటన తీవ్ర చర్చకు దారితీసింది. ప్రజల కోసం వచ్చిన ప్రచారం పొందిన ఈ మావిగన్ ప్రభావంతో, ఇన్నాళ్లు మౌనంగా ఉన్న కొంతమంది ఆర్టిస్టులు ఒక్కసారిగా స్పందించడం ఇప్పుడు రాజకీయంగా పెద్ద చర్చగా మారిందని, మార్కాపురం 9వ బ్లాక్ మాజీ కౌన్సిలర్ సిరాజ్ పేర్కొన్నారు. ఏళ్ల తరబడి ప్రజల సమస్యలు, కష్టాలు, ఆవేదనలపై మౌనం పాటించిన కొంతమంది ఇప్పుడు ఒక్కసారిగా గళమెత్తడం వెనుక నిజమైన ఉద్దేశ్యం ఏమిటన్నది ప్రజలు గమనిస్తున్నారని ఆయన వ్యాఖ్యానించారు. ఇది సహజ స్పందన కాదని, రాజకీయ ప్రయోజనాల కోసం జరుగుతున్న ఆవేశపూరిత చర్యలుగా స్పష్టంగా కనిపిస్తోందని ఆయన అన్నారు. రాష్ట్రంలో అప్పుల భారము, విద్యా రంగ సమస్యలు, ఆరోగ్య సేవల లోపాలు, నిరుద్యోగ సమస్యలు, రైతుల కష్టాలు వంటి అనేక కీలక అంశాలపై గతంలో సరైన స్పందన లేకపోవడం ప్రజలకు స్పష్టంగా తెలుసని ఆయన తెలిపారు. కానీ ఇప్పుడు ఒక్కసారిగా భారీ స్థాయిలో స్పందనలు రావడం వెనుక రాజకీయ ఉద్దేశ్యాలు దాగి ఉన్నాయని ఆయన విమర్శించారు. ముఖ్యంగా ప్రజలు ఇబ్బందుల్లో ఉన్నప్పుడు మౌనం పాటించి, ఇప్పుడు మాత్రం పెద్ద ఎత్తున ఆర్టిస్టులు వ్యాఖ్యలు చేయడం వెనుక అసలు కారణాలు బయటపడుతున్నాయని ఆయన అన్నారు. ఇది ప్రజల కోసం చేసే పోరాటం కాదని, కేవలం రాజకీయ లాభాల కోసం చేస్తున్న ప్రదర్శన మాత్రమేనని ఆయన తీవ్రంగా వ్యాఖ్యానించారు. మావిగన్ ప్రకటన తర్వాత రాష్ట్ర రాజకీయ వాతావరణంలో గణనీయమైన మార్పు కనిపిస్తోందని, నకిలీ ఆవేదనలు, కృత్రిమ స్పందనలు, ఆర్డర్ ప్రకారం వచ్చే



రాజకీయ వ్యాఖ్యలు ఒక్కొక్కటిగా బయటపడుతున్నాయని ఆయన తెలిపారు.ప్రజలు ఇప్పుడు ఎవరు నిజంగా తమ కోసం నిలబడుతున్నారో, ఎవరు కేవలం మాటలతో రాజకీయ లాభం పొందాలని చూస్తున్నారో స్పష్టంగా గుర్తిస్తున్నారని ఆయన అన్నారు. గురుకులాల్లో విద్యార్థుల సమస్యలు, ఆరోగ్యశ్రీ అమలులో లోపాలు, నిరుద్యోగ యువత ఎదుర్కొంటున్న కష్టాలు, రైతుల ఆందోళనలు, అంగన్వాడీ, ఆశా వర్కర్ల సమస్యలు వంటి అంశాలపై గతంలో మౌనం పాటించి ఇప్పుడు మాత్రం తీవ్ర వ్యాఖ్యలు చేయడం వెనుక ఉన్న ఉద్దేశ్యాలు ప్రజలకు అర్థమవుతున్నాయని ఆయన పేర్కొన్నారు.ఇటీవల మావిగన్ ప్రకటన తర్వాత రాజకీయ వర్గాల్లో జరుగుతున్న పరిణామాలు ఒక కొత్త చర్చకు దారితీసినట్లు ఆయన అన్నారు. ఇది ప్రజల సమస్యల కోసం నిజంగా నిలబడే వారిని, కేవలం రాజకీయ ప్రయోజనాల కోసం స్పందించే వారిని వేరుచేసే పరిస్థితిని తీసుకొచ్చిందని ఆయన అభిప్రాయపడ్డారు. మావిగన్ శబ్దం రాష్ట్ర రాజకీయాల్లో పెద్ద చర్చను రేపిందని, ప్రజల కోసం ఎవరు నిజంగా పని చేస్తున్నారు, ఎవరు కేవలం రాజకీయ లాభం పొందాలని చూస్తున్నారు అన్నది, ప్రజలే స్పష్టంగా నిర్ణయించే సమయం వచ్చిందని మార్కాపురం 9వ బ్లాక్ మాజీ కౌన్సిలర్ సిరాజ్ అభిప్రాయపడ్డారు.

## జై భీమ్ నినాదాలతో హోరెత్తిన మార్కాపురం.

**- డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా భారీ ర్యాలీ.**



మార్కాపురం జిల్లా బ్యూరో / లుంజల శేఖర్ , ఏప్రిల్ 14, (ప్రజా ప్రతిభ):

మార్కాపురం పట్టణం జై భీమ్ నినాదాలతో మార్మోగింది. భారత జాతి ముద్దుబిడ్డ, నవ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతిని పురస్కరించుకుని ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ సమాఖ్య ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. మంగళవారం ఉదయం సెవెన్ హిల్స్ సెంటర్ నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీ పట్టణంలోని ప్రధాన వీధుల మీదుగా ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహం వరకు సాగింది. ర్యాలీ అంతా యువత జై భీమ్, జై సంవిధాన్, జోహార్ అంబేద్కర్ నినాదాలతో హోరెత్తించారు. అనంతరం పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మాట్లాడిన కందుల నారాయణరెడ్డి, భారత రాజ్యాంగాన్ని దేశానికి అందించిన మహనీయుడు అంబేద్కర్ అని పేర్కొన్నారు. సమాజంలో ఉన్న వివక్షతలను నిర్మూలించేందుకు జీవితాంతం కృషి చేసిన వ్యక్తిగా కొనియాడారు.ఈ సందర్భంగా గ్రంథాలయం నిర్మాణానికి ఏర్పాటు చేసిన శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ప్రజల్లో చదువుపై అవగాహన పెంపొందించడంలో ఇలాంటి కార్యక్రమాలు కీలకమని అభిప్రాయపడ్డారు.సమాఖ్య వ్యవస్థాపక అధ్యక్షుడు నూతలపాటి దేవరాజు మాట్లాడుతూ, సమాజంలో వివక్షత అనే చీకటిని పారద్రోలడానికి చదువు ఒక్కటే మార్గమని అంబేద్కర్ చూపించారని తెలిపారు. రాజ్యాంగం ద్వారా దేశానికి దిశానిర్దేశం చేసిన గొప్ప నాయకుడిగా గుర్తుచేశారు. ప్రతి ఒక్కరూ విద్యను అభ్యసించి సమాజ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.అంబేద్కర్ ఎన్నో కష్టాలు, సామాజిక వివక్షతను ఎదుర్కొని భావి తరాల భవిష్యత్తు కోసం రాజ్యాంగాన్ని రచించారని పేర్కొన్నారు. నేడు దళిత బహుజనులు గౌరవంగా జీవిస్తున్న పరిస్థితి అంబేద్కర్ కృషి ఫలితమేనని అన్నారు. ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కట్టుబడి ఉండాలని కోరారు.ఈ కార్యక్రమంలో సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతగుంట్ల బాబు, నూతలపాటి రాజు, దార్ల రత్నకుమార్, నరసింహారావు, బహుజన సంఘాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయాల సాధనకు సమాజం ముందుకు రావాలి

**- మార్కాపురం జిల్లా కలెక్టర్ యం విజయ సునీత**



ప్రకాశం జిల్లా బ్యూరో / కుందూరు శ్రీనివాసరెడ్డి, ఏప్రిల్ 14, (ప్రజా ప్రతిభ):

మార్కాపురం పట్టణంలో, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా అంబేద్కర్ ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, జిల్లా కలెక్టర్ యం విజయ సునీత పిలుపునిచ్చారు.మంగళవారం అఖిల భారత మాల సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో గడియార స్తంభం సెంటర్ వద్ద ఏర్పాటు చేసిన జయంతి కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంబేద్కర్ సమాజంలో సమానత్వం, సామాజిక న్యాయం, విద్యా ప్రాధాన్యతపై చూపిన దారిని ప్రతి ఒక్కరూ అనుసరించాలని సూచించారు. అణగారిన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన కృషి చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిందని పేర్కొన్నారు. యువత అంబేద్కర్ ఆలోచనలను ఆచరణలో పెట్టాలని, సమాజంలో మార్పు తీసుకురావడంలో ముందుండాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జేఏసీ జిల్లా అధ్యక్షుడు నందం శేఖర్, ప్రధాన కార్యదర్శి బిల్లా ఇశ్రాయేలు, లింగాల రామయ్య, డొక్కా రవి, అంబడిపూడి చిన్నరామయ్య, కూకట్లపల్లి అప్పన్న, గొట్టముక్కల శ్రీనివాసులు, లింగాల శ్రీనివాసులు, బల్లాని రమణ, నందం దానమయ్య, ప్రసాదు, భాస్కర్, మల్లికార్జున, చిలకపాటి నాగచైతన్య తదితరులు పాల్గొన్నారు.కార్యక్రమం ప్రశాంత వాతావరణంలో జరిగింది. అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలనే సంకల్పంతో పాల్గొన్నవారు నినాదాలు చేశారు.

## రాంగ్ రూట్ లో కారు దూసుకెళ్లి బైక్ ఢీకొన్న ప్రమాదం

**- ఐ న్యూస్ రిపోర్టర్ శ్రీనివాసరావు కు తీవ్ర గాయాలు.**

ప్రకాశం జిల్లా బ్యూరో / కుందురు శ్రీనివాసరెడ్డి, ఏప్రిల్ 14, (ప్రజా ప్రతిభ):




మార్కాపురం పట్టణంలో రోడ్డు ప్రమాదం చోటుచేసుకుని కలకలం రేపింది. మార్కాపురం ఎస్ వి కే పి కాలేజీ రోడ్డులోని సౌజన్య కన్వెన్షన్ హాల్ సమీపంలో జరిగిన ఈ ప్రమాదంలో బైక్ పై వెళ్తున్న వ్యక్తికి తీవ్ర గాయాలు అయ్యాయి. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, రాంగ్ రూట్ లో వేగంగా వచ్చిన కారు ఎదురుగా వస్తున్న బైక్ ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బైక్ పై ఉన్న ఐ న్యూస్ రిపోర్టర్ శ్రీనివాసరావు తీవ్రంగా గాయపడ్డాడు. ఢీకొట్టిన ప్రభావంతో అతను రోడ్డుపై పడిపోవడంతో తలకు మరియు శరీరానికి గాయాలు అయ్యాయి.ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు స్పందించి గాయపడిన వ్యక్తిని సమీప ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం అతని పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం.ఈ ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. వాహనాలను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.రాంగ్ రూట్ లో వాహనాలు నడపడం వల్ల ఇలాంటి ప్రమాదాలు తరచుగా జరుగుతున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ట్రాఫిక్ నియమాలు కఠినంగా అమలు చేయాలని వారు కోరుతున్నారు.


## తాటిపత్రి చంద్రశేఖర్‌కు పెళ్లి పత్రిక అందజేసిన నాయకులు

ప్రకాశం జిల్లా బ్యూరో / కుందురు శ్రీనివాసరెడ్డి , ఏప్రిల్ 14, (ప్రజా ప్రతిభ):

మార్కాపురం జిల్లా,యర్రగొండపాలెం మండలానికి చెందిన ఎంపీటీసీ ఫజులు కుమారుడి వివాహం సందర్భంగా స్థానిక రాజకీయ వర్గాల్లో సత్సంబంధాల వాతావరణం కనిపించింది. వివాహ ఆహ్వాన కార్యక్రమంలో భాగంగా ముస్లీం మైనారిటీ నాయకులు, వైసీపీ నాయకులు కలిసి యర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ ను మర్యాదపూర్వకంగా కలిసి పెళ్లి పత్రికను అందజేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, కుటుంబ కార్యక్రమాలకు ప్రజాప్రతినిధులు హాజరుకావడం ద్వారా సామాజిక ఐక్యత మరింత బలపడుతుందని తెలిపారు. ప్రాంతంలో సామరస్య వాతావరణం కొనసాగడం అందరికీ అవసరమని పేర్కొన్నారు. వివాహ వేడుకను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయని వివరించారు.ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ ఆహ్వానం స్వీకరించి, వధూవరులకు ఆశీస్సులు తెలియజేశారు. కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.







# డ్రాగన్ మూవీలో ఆలియా భట్..?


జూనియర్ ఎన్టీఆర్, దర్శకుడు ప్రశాంత్ నీల్ కాంబినేషన్‌లో రాబోతున్న సినిమాపై భారీ అంచనాలు నెలకొన్న విషయం తెలిసిందే. ప్రస్తుతానికి 'డ్రాగన్' అనే వర్కింగ్ టైటిల్‌తో రాబోతున్న ఈ సినిమాలో బాలీవుడ్ స్టార్ హీరోయిన్ ఆలియా భట్ ఒక కీలక పాత్రలో నటించబోతున్నట్లు సమాచారం. గతంలో రాజమౌళి తెరకెక్కించిన 'ఆర్ఆర్ఆర్ చిత్రంలో తారక్, ఆలియా కలిసి నటించి మెప్పించగా, మరోసారి ఈ జంట వెండితెరపై కనిపించబోతుండటం అభిమానుల్లో ఉత్సాహాన్ని నింపుతోంది.

ఈ సినిమాలో ఆలియా భట్ కేవలం గ్లామర్ పాత్రకే పరిమితం కాకుండా, కథను మలుపు తిప్పే ప్రాధాన్యత ఉన్న పాత్రలో కనిపిస్తారని సమాచారం. ఇప్పటికే కన్నడ నటి రుక్మిణి వసంత్ ఈ చిత్రంలో కథానాయికగా ఎంపికైనట్లు ప్రచారం జరుగుతుండగా, ఆలియా కూడా చేరితే సినిమాలో ఇద్దరు హీరోయిన్లు ఉండే అవకాశం ఉంది. దర్శకుడు ప్రశాంత్ నీల్ ఇప్పటికే ఆలియాను సంప్రదించారని, దానికి ఆమె సానుకూలంగా స్పందించారని టాక్ నడుస్తోంది, అయితే దీనిపై చిత్ర యూనిట్ నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ సినిమా కోసం ఎన్టీఆర్ ప్రత్యేకంగా 'కలరిపయట్టు' వంటి మార్షల్ ఆర్ట్స్‌లో శిక్షణ పొందుతున్నారు. ప్రశాంత్ నీల్ మార్క్ హై-వోల్టేజ్ యాక్షన్‌కు ఆలియా వంటి టాలెంటెడ్ నటి తోడైతే, ఈ పాన్-ఇండియా చిత్రం బాక్సాఫీస్ వద్ద సరికొత్త రికార్డులు సృష్టించడం ఖాయమని విశ్లేషకులు భావిస్తున్నారు.

# తొలిసారి అలాంటి పాత్ర చేస్తున్నా

**'లీసా'పై అనన్య ఆసక్తికర వ్యాఖ్యలు**

**- 'లీసా'లో తన పాత్ర చాలా వైవిధ్యంగా అనిపించిందన్న అనన్య**



టాకీస్: టాలీవుడ్ యువ నటి అనన్య నాగళ్ల ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'లీసా'. జవహర్ లాల్ రాజు దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమా ఫస్ట్ లుక్ పోస్టర్‌ను, టైటిల్‌ను నిన్న హైదరాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో చిత్ర బృందం విడుదల చేసింది. ఈ సినిమా షూటింగ్ ప్రస్తుతం చివరి దశలో ఉంది.

ఈ సందర్భంగా అనన్య నాగళ్ల మాట్లాడుతూ, కథ విన్న వెంటనే ఈ సినిమా చేయడానికి అంగీకరించానని తెలిపారు. "ఒక నటిగా నా పాత్రకు ప్రాధాన్యత ఉందా, కొత్తగా ఏం చేయగలను అని ఆలోచిస్తాను. 'లీసా'లో నా పాత్ర చాలా వైవిధ్యంగా అనిపించింది. హీరోయిన్లకు ఇలాంటి పవర్‌ఫుల్ పాత్రలు దొరకడం చాలా అరుదు. అందుకే వెంటనే గ్రీన్ సిగ్నల్ ఇచ్చాను" అని ఆమె వివరించారు. ఈ సినిమా తన కెరీర్‌లో కచ్చితంగా గుర్తుండిపోయే చిత్రంగా నిలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

సినిమాటోగ్రాఫర్ సతీష్ రెడ్డి అందించిన విజువల్స్ గురించి ఆమె ప్రత్యేకంగా ప్రస్తావించారు. "గతంలో నేను నటించిన ఏ సినిమా విజువల్స్ చూసి కూడా ఇంతలా ఎగ్జైట్ కాలేదు. ఆయన పనితనం చూశాక నటిగా ఇంకా బాగా చేయాలనే స్ఫూర్తి కలిగింది," అని అనన్య కొనియాడారు. తెల్లవారుజాము వరకు షూటింగ్ చేస్తూ చిత్ర బృందం ఎంతో కష్టపడిందని ఆమె గుర్తుచేసుకున్నారు.



# టాక్సిస్ వాయిదా రూమర్స్‌కు చెక్

'టాక్సిక్' కొన్ని రోజులుగా వార్తల్లో నిలుస్తున్న విషయం తెలిసిందే. యశ్ హీరోగా గీతూ మోహన్‌దాస్ దర్శకత్వంలో రానున్న ఈ సినిమా మరోసారి వాయిదా పడనుందని జోరుగా ప్రచారం జరుగుతోంది. తాజాగా ఈ వార్తలను టీమ్ ఖండించింది. అనుకున్న షెడ్యూల్ ప్రకారం జూన్ 4నే సినిమా విడుదల అవుతుందని స్పష్టంచేసింది. ఈ సినిమాను అంతర్జాతీయ స్థాయిలో ప్రచారం చేయడానికి కూడా సిద్ధమైనట్లు తెలిపింది. నిర్మాత నమిత్ మల్హోత్రాతో కలిసి యశ్ ప్రచారం మొదలుపెట్టారు. అమెరికాలో జరుగుతోన్న సినిమాకాన్ కార్యక్రమానికి హాజరుకానున్నారు. 'టాక్సిక్'తో పాటు ఆయన మరో చిత్రం 'రామాయణ' గురించి కూడా ఈ కార్యక్రమంలో మాట్లాడనున్నారు. దీంతో యశ్ టాక్సిక్ వాయిదా వార్తలకు చెక్ పడింది. ఇందులో అయిదుగురు హీరోయిన్లు కీలక పాత్రలు పోషిస్తున్నారు. నదియా పాత్రలో కియారా కనిపించనుండగా హ్యూమా ఖురేషీ ఎలిజిబెత్‌గా, నయనతార గంగ పాత్రలో, రెబెకాగా తారా సుతారియా అలరించనున్నారు. మెలిసా అనే పాత్రలో రుక్మిణి వసంత్ ఆకట్టుకోనున్నారు.

# సంక్రాంతికి అనిల్ రావిపూడి సినిమా

**ముందే డిజిటల్ హక్కులు దక్కించుకున్న జీ5**

టాలీవుడ్‌లో వరుస విజయాలతో 'హిట్ మిషన్'గా పేరు తెచ్చుకున్న అనిల్ రావిపూడి మరో క్రేజీ ప్రాజెక్ట్‌తో ప్రేక్షకుల ముందుకు రానున్నారు. 2027 సంక్రాంతి బరిలోకి ఈసారి మల్టీస్టారర్ చిత్రంతో దిగేందుకు సిద్ధమవుతున్నారు. ఈ సినిమాలో వెంకటేష్, కల్యాణ్ రామ్ కలిసి నటించనుండటం విశేషం. ఈ కాంబినేషన్ పై ఇప్పటికే ఇండస్ట్రీలో భారీ అంచనాలు నెలకొన్నాయి. హీరోయిన్ల విషయానికి వస్తే, కృతిశెట్టి ఒక కథానాయికగా ఫిక్స్ కాగా, మరో కీలక పాత్ర కోసం కీర్తి సురేష్ పేరును పరిశీలిస్తున్నట్లు సమాచారం. దీంతో ఈ సినిమా కాస్టింగ్ మరింత బలంగా మారుతోంది. ఇంకా షూటింగ్ ప్రారంభం కాకముందే ఈ చిత్రం ఓటీటీ మార్కెట్‌లో హాట్ టాపిక్‌గా మారింది. ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫామ్ జీ5 ఈ సినిమా డిజిటల్ హక్కులను భారీ ధరకు దక్కించుకున్నట్లు టాక్ వినిపిస్తోంది. అనిల్ రావిపూడి గత చిత్రాలకు ఓటీటీలో వచ్చిన ఆదరణ దృష్ట్యా ఈ డీల్ రికార్డు స్థాయిలో జరిగినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఈ చిత్రానికి సంబంధించిన స్క్రిప్ట్ పనులు విశాఖపట్నంలో శరవేగంగా కొనసాగుతున్నాయి. ప్రతి సినిమా స్క్రిప్ట్‌ను వైజాగ్‌లోనే పూర్తి చేసే సెంటిమెంట్ ఉన్న అనిల్ రావిపూడి, ఇప్పటికే ఈ సినిమా ఫస్ట్ హాఫ్‌ను లాక్ చేసినట్లు సమాచారం. త్వరలోనే షూటింగ్ ప్రారంభించి, సంక్రాంతి సీజన్‌లో మరోసారి బాక్సాఫీస్ వద్ద సత్తా చాటాలని దర్శకుడు ఎలాన్ చేస్తున్నాడు.



ఫ్యామిలీ ఎంటర్టైనర్‌గా తెరకెక్కనున్న ఈ చిత్రం, అనిల్ రావిపూడి స్టైల్ కామెడీ, ఎమోషన్‌తో ప్రేక్షకులను ఆకట్టుకోనుందని సినీ వర్గాలు భావిస్తున్నాయి. స్టార్ హీరోల కలయిక, హిట్ డైరెక్టర్ కాంబో, భారీ ఓటీటీ డీల్ అన్నీ కలిసి ఈ సినిమాను ఇప్పటినుంచే మోస్ట్ అవైటెడ్ ప్రాజెక్ట్‌గా నిలబెడుతున్నాయి. కాగా, అనీల్ రావిపూడి ఇప్పటి వరకు తెరకెక్కించిన అన్ని చిత్రాలు బాక్సాఫీస్ దగ్గర భారీ విజయం సాధించిన విషయం తెలిసందే.

# 20 ఏళ్ల రికార్డు మిస్!


వైభవ్ సూర్యవంశీ.. క్రికెట్‌లో ప్రస్తుతం ఇతడో సంచలనం. 15 ఏళ్ల వయసులోనే మేటీ బౌలర్లను ఎదుర్కొంటూ పరుగులు సాధిస్తున్నాడు. తన వయసు పిల్లలు స్కూల్స్‌కు వెళ్తూ.. అండర్ 15, 16 టోర్నీలు ఆడుతుంటే మనోడు మాత్రం సీనియర్ ప్లేయర్లతో ఢీ అంటే ఢీ అంటున్నాడు. బుమ్రా, బౌల్ట్, భువనేశ్వర్ కుమార్, హేజల్ వుడ్ లాంటి బౌలర్లను ఎదుర్కొంటున్నాడు. బుమ్రా వేసిన తొలి బంతినే సిక్సర్ బాది అందరినీ ఆశ్చర్యపరిచాడు. సన్ రైజర్స్ హైదరాబాద్‌తో జరిగిన మ్యాచ్ ముందు వరకు కూడా 4 మ్యాచ్‌లలో వరుసగా 52, 31, 39, 78 పరుగులు చేశాడు. ఈ సీజన్‌లో ఆరెంజ్ క్యాప్ కోసం పోటీ పడుతున్నాడు. అద్భుతమైన ఫామ్‌లో ఉన్న అతనిపైనే అందరి దృష్టి ఉంది. కానీ, సన్ రైజర్స్ హైదరాబాద్‌తో జరిగిన పోరులో వైభవ్ సూర్యవంశీ ఒక చెత్త రికార్డును తన పేరిట లిఖించుకున్నాడు. సన్ రైజర్స్ హైదరాబాద్‌తో జరిగిన పోరులో వైభవ్ సూర్యవంశీ ఎదుర్కొన్న తొలి బంతికే అవుటయ్యాడు. గోల్డెన్ డక్‌గా వెనుదిరిగాడు. వైభవ్ సూర్యవంశీ ఐపీఎల్ కెరీర్‌లో గోల్డెన్ డక్‌గా వెనుదిరగడం ఇదేతొలిసారి. 2025 సీజన్‌లో ఒక మ్యాచ్‌లో రెండు బంతులకు డకౌట్ అయ్యాడు. కానీ, గోల్డెన్ డక్ అవ్వడం ఇదే తొలిసారి. ఇక అదే సమయంలో 20 ఏళ్ల క్రితం నెలకొల్పిన రికార్డును సమం చేయడంలో విఫలం అయ్యాడు. క్రికెట్ చరిత్రలో అత్యంత వేగంగా 1000 పరుగులు చేసిన రికార్డును సమం చేసే అవకాశం సూర్యవంశీకి లభించింది. ఈ రికార్డును బ్రాడ్ హాడ్జ్, షాన్ మార్ష్ సంయుక్తంగా కలిగి ఉన్నారు. వారిద్దరూ టీ20 క్రికెట్‌లో 23 ఇన్నింగ్స్‌లలో 1000 పరుగులు సాధించారు. 15 ఏళ్ల వైభవ్ సూర్యవంశీ ఇప్పటివరకు 22 ఇన్నింగ్స్‌లలో 901 పరుగులు చేశాడు. సన్ రైజర్స్ హైదరాబాద్‌తో జరిగిన మ్యాచ్ అతనికి 23వ మ్యాచ్. ఇందులో అతను మరో 99 పరుగులు చేస్తే, 20 ఏళ్ల నాటి రికార్డును సమం చేస్తాడు. అయితే ఎదుర్కొన్న తొలి బంతికే అవుటవ్వడంతో అరుదైన అవకాశాన్ని మిస్ చేసుకున్నాడు. ఇక మ్యాచ్ విషయానికి వస్తే.. తొలుత బ్యాటింగ్ చేసిన సన్ రైజర్స్ హైదరాబాద్ నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 216 పరుగుల భారీ స్కోరు సాధించిన సన్‌రైజర్స్, ప్రత్యర్థికి 217 పరుగుల క్లిష్టమైన లక్ష్యాన్ని నిర్దేశించింది. ఇషాన్ కిషన్ (44 బంతుల్లో 91; 8 ఫోర్లు, 6 సిక్సర్లు) టాప్ స్కోరర్‌గా నిలిచాడు. హెన్రిచ్ క్లాసెన్ (26 బంతుల్లో 40; 1 ఫోర్, 3 సిక్సర్లు) మరోసారి నిలకడ ప్రదర్శించాడు. అనంతరం రాజస్తాన్ రాయల్స్ 19 ఓవర్లలో 159 పరుగులకు ఆలౌటైంది. ప్రఫుల్ హింగే, సకీబ్ హుస్సేన్‌లు చెరో 4 వికెట్లతో రాజస్తాన్ రాయల్స్ నడ్డి విరిచారు. ఈషాన్ మలింగకు 2 వికెట్లు దక్కాయి. డెనొవాన్ ఫెరీరా (69) టాప్ స్కోరర్‌గా నిలిచాడు. రవీంద్ర జడేజా (45) రాణించాడు. వీరిద్దరు మినహా రాజస్థాన్ బ్యాటింగ్ పేకమేడలా కుప్పకూలింది.



# రాజస్థాన్‌పై వ్యూహం బాగా పనిచేసింది

**సన్‌రైజర్స్ హైదరాబాద్ సారథి ఇషాన్ కిషన్**

సన్‌రైజర్స్ హైదరాబాద్ తాత్కాలిక సారథి ఇషాన్ కిషన్ సంచలన నిర్ణయం తీసుకున్నాడు. జట్టు ప్రయోజనాల దృష్ట్యా వికెట్ కీపింగ్ బాధ్యతల నుంచి తప్పుకుని, కేవలం ఫీల్డర్‌గా మైదానంలో ఉండాలని నిశ్చయించుకున్నాడు. రాజస్థాన్ రాయల్స్‌తో జరిగిన మ్యాచ్‌లో ఈ మార్పు స్పష్టమైన ఫలితాలను ఇవ్వడమే కాకుండా, బౌలర్లతో కమ్యూనికేషన్ సమస్యను కూడా తీర్చిందని ఆయన వెల్లడించాడు. సాధారణంగా ఎంఎస్ ధోనీ వంటి దిగ్గజాలు వికెట్ల వెనుక ఉండి జట్టును అద్భుతంగా నడిపించేవాడు. అయితే తాను ధోనీని కాదని, వికెట్ కీపింగ్ చేస్తూ బౌలర్లను నియంత్రించడం తనకు సవాలుగా మారుతోందని ఇషాన్ కిషన్ నిజాయితీగా ఒప్పుకున్నాడు. కీపింగ్ గ్లౌజులు ధరించినప్పుడు బౌలర్ల వద్దకు వెళ్లి ప్రణాళికలు చర్చించడానికి సమయం సరిపోవడం లేదని, దీనివల్ల క్షేత్రస్థాయిలో కొంత గందరగోళం నెలకొంటుందని ఆయన అభిప్రాయపడ్డాడు. అందుకే సలీల్ అరోరాకు కీపింగ్ బాధ్యతలు అప్పగించి, తాను ఫీల్డింగ్‌లో ఉంటూ బౌలర్లతో నిరంతరం సంప్రదింపులు జరిపినట్లు తెలిపాడు. పాట్ కమిన్స్ గైర్హాజరీలో జట్టును నడిపిస్తున్న ఇషాన్, ఫీల్డర్‌గా ఉండటం వల్ల బౌలర్లకు ఎప్పటికప్పుడు సూచనలు ఇవ్వడం సులభమైందని తెలిపాడు. "కెప్టెన్‌గా బౌలర్లతో మాట్లాడటం చాలా ముఖ్యం. ఫీల్డింగ్‌లో ఉంటే వారు ఏ బంతి వేయాలనుకుంటున్నారో చర్చించి, దానికి అనుగుణంగా ఫీల్డింగ్ సెట్ చేయవచ్చు. రాజస్థాన్‌పై ఈ వ్యూహం బాగా పనిచేసింది" అని మ్యాచ్ అనంతరం ఇషాన్ పేర్కొన్నాడు. రాబోయే మ్యాచ్‌ల్లో కూడా ఇదే పద్ధతిని కొనసాగించే అవకాశం ఉందని



ఆయన స్పష్టం చేశాడు. రాజస్థాన్‌తో జరిగిన మ్యాచ్‌లో ఓపెనర్లు అభిషేక్ శర్మ, ట్రావిస్ హెడ్ త్వరగా అవుట్ అయినప్పటికీ, ఇషాన్ కిషన్ 91 పరుగులతో బాధ్యతాయుత ఇన్నింగ్స్ ఆడాడు. జట్టు బ్యాటింగ్ సామర్థ్యంపై ఆయన ధీమా వ్యక్తం చేశాడు. "మా జట్టులో ప్రతి మ్యాచ్‌లోనూ 200 పైగా పరుగులు చేసే సత్తా ఉంది. ముఖ్యంగా అభిషేక్ శర్మ ఒకసారి కుదురుకుంటే జట్టు స్కోరును 260 నుంచి 270 వరకు తీసుకెళ్లగలడు. అందుకే అతడిని తన సహజ సిద్ధమైన ఆటను ఆడనిస్తున్నాం.

Printed published and own by him Dr. kongarapu Ganapathi, Phone number: 9494451230, D.No 1/164 Balanki street, paalakonda-532440.
Officeaddress D-NO: 8-33-13, Near Kalabarathi opp com office, pithapuram colony, Maddilapalem visakhapatnam-530003. RNI:APTEL 2013/54721.
Editor in Chief: Danuri Srinivas - 9441500341